**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 28, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై లారీలో భారీగా గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాడు సమీపంలో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. రాజమండ్రి వైపు నుంచి తణుకు వైపు వెళు తున్న లారీని విశ్వసనీయ సమాచారంతో సిఐ జేమ్స్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. లారీలో గోనె సంచుల్లో గంజాయిని గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసు కున్నట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

# అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ రూ.5 లక్షల విరాళం



అన్న క్యాంటీన్లకు విశ్రాంత అధ్యాపకురాలు తులసమ్మ
సీఎం చంద్రబాబుకు రూ.5 లక్షల విరాళం అందిస్తున్న దృశ్యం

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్లకు గుంటూరు నగరానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ రూ.5 లక్షలు విరాళమిచ్చారు. గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలిగా సుదీర్ఘంగా సేవలందించి ఆమె ఉద్యోగ విరమణ చేశారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి చెక్కు అందజేశారు. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆమె స్ఫూర్తిని కొనియాడారు.

మరింత అన్న క్యాంటీన్ల నిర్వహణకు సహకరించాలని కోరారు.

# హోం మంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:**స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది యొక్క డ్రెస్ కోడ్‌ను మార్చుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తమ డ్రెస్ కోడ్ మార్చినందుకుగాను డాక్టర్ త్రివిక్రమ్ వర్మ డిజి ఎస్.పి.ఎఫ్, శ్రీ బివి రామిరెడ్డి ఐజి ఎస్.పి.యఫ్ ఆధ్వర్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది హోమ్ మంత్రి వంగలపూడి అనిత వారితో కృతజ్ఞతలు తెలిపారు.వారు మంత్రి అనిత కార్యాలయంలో ఆమెను కలుసుకున్నారు.పుష్పగుచ్చాన్ని అందజేసి సత్కరించారు. విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు , విజయవాడ అసిస్టెంట్ కమాంటెండ్ పి.వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు. సెక్రటేరియట్ సి.ఎస్. ఓ కె.కృష్ణమూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి

## - మీ రక్షణకు మేమున్నామంటూ మహిళా పోలీసుల భరోసా



**తిరుపతి,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ద యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో మహిళలు,యువతులు, విద్యార్థినుల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పోలీసు డిజిపి సిహెచ్ ద్వారకతిరుమలరావు ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, మహిళా పోలీసులు ప్రత్యేకంగా వాహనాల్లో నగరమంతా తిరుగుతూ పలు రకాల నేరాల పై మహిళలు, యువతులకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు,యాత్రికుల రక్షణకు మేమున్నామంటూ భరోసాకల్పి ంచేలా ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్,టిటిడి వసతి సముదాయాలు, బస్టాపులు, విద్యాకేంద్రాల పరిసరాల్లో నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్‌క్రైమ్, లోన్‌యాప్స్, మాయమాటలతో లోబరుచుకోవడం వంటి వాటిపై ,ఒంటరి మహిళలు, యువతులు రక్షణ కు చర్యలు వివరిస్తున్నారు. ఏదేని అత్యవసర సమయాల్లో బాధితులు, యువతులు 100, 112కు ఫోన్‌చేసి సమాచారం అందిస్తే సకాలంలో పోలీసుల సాయం పొందవచ్చని మహిళ పోలీసులు చైతన్యం కలిగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 17 నుండి 22/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ చిట్ టెండర్ నోటీసు తేది: 23.08.2024
అనకాపల్లి జిల్లా గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీరు వారిచే 6 పనులకు అంచనా విలువ : రూ.73.40 లక్షలు వివిధ గ్రాంట్ల క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత తేది: 03.09.2024, ఉ.11.00గం. నుండి 16.09.2024, సా.4.00గం. వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్ నెం. 9100120814.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, అనకాపల్లి
DIPR.No. 13944/CL/Advt/1/1/2022-23 తేది: 28.08.2024

29-8Pg6exHMNWJQE.qxd:29-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1



# గురుకుల పాఠశాల సంఘటనకు కారకులైన వారిపై చర్యలు!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 28, ప్రభాతవార్త:** ఏలేశ్వరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు అస్వస్థతకు గురికావడం దురదృష్టకరమని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఏలేశ్వరం ప్రభుత్వాసుప త్రిని సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థినులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో నీరు కలుషితమైందా.. విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత లోపించిందా అనే విషయమై టెస్టి౦గ్ నిమిత్తం శాంపిల్స్ ను విశాఖపట్నం పంపడం జరిగిందన్నారు. టెస్టుల్లో రిపోర్టులు ఇచ్చిన తర్వాత సంఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాఠశాల సిబ్బందిపై ఉందన్నారు. సకాలంలో స్పందించి వైద్యులు సిహెచ్‌సి అయిన అదనపు బెడ్డ్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించిన తీరు ప్రశంసనీయమన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 88 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి వైద్యులతో పాటు కాకినాడ నుండి వచ్చిన వైద్యులు మంచి సేవలు అందించారని కొనియాడారు. కోలుకున్న 52 మంది విద్యార్థులను ఇంటికి పంపడం జరిగిందన్నారు. మరో 33 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం లేదని, గురువారం వారిని కూడా పంపించేస్తామని అన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న మాట్లాడారు.

మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు వాంతులు, విరోచనాలతో 88 మంది విద్యార్థులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో చేరగా 10 సంవత్సరాల అమ్మాయికి ఎక్కువ వాంతులు కావడంతో కాకినాడ తరలించడం జరిగిందన్నారు. ఆ అమ్మాయి ఆరోగ్యం కూడా నిలకడగానే ఉందని ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, జ్యోతుల పెదబాబు, బొద్ది రెడ్డి గోపి, మూదీ నారాయణ స్వామి, పెద్దాపురం ఆర్డీఓ జే సీతారామరావు, తహసీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వర రావు, ఎంఈఓ బి అబ్బాయి ఉన్నారు.



## స్కేటింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** హర్యానాలోని గురుగాన్ లో 19వ జాతీయ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులులను విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. లడక్‌లో జరిగిన ఖేలో ఇండియా నేషనల్ గేమ్స్‌లో దేవి చంద్ర తేజస్విని భాయ్ సిల్వర్ పతకాన్ని, హరిహ హర్యానాలోని గుర్గాన్‌లో జరిగిన 19వ జాతీయ ఐస్కేటింగ్ చాంపియన్షిప్ పోటీలలో షేక్ అఫీన్ తబస్సుం రెండు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మంత్రి ఇరువురిని అభినందించి వారికి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. మరిన్ని పతకాలు సాధించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్కేటింగ్ కోచ్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై మంత్రిగారికి వినతి పత్రం అందజేశారు.

## రామాలయం గోపుర ప్రారంభోత్సవ వేడుకకు మంత్రులకు ఆహ్వానం



రామాలయం మహారాజా గోపుర ప్రారంభోత్సవ వేడుకకు మంత్రులకు ఆహ్వానం అందిస్తున్న దృశ్యం

**విజయవాడ ఆగస్టు 28 ప్రభతవార్త** ప్రతినిధి:అన్నమయ్య జిల్లా గాలివీడులో సెప్టెంబర్ నెల 4,5,6 తేదీలలో ప్రతిష్టాత్మకంగా శ్రీ రామాలయం మహారాజా గోపుర ప్రారంభోత్సవ వేడుకకు శ్రీ రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి గారిని, రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆహ్వానించారు. మంత్రులను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి సాదరంగా ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు తప్పనిసరిగా రావాలని మంత్రులుఆనం రామనారాయణ రెడ్డి రాంప్రసాద్ రెడ్డి గారు కోరారు. ప్రారంభోత్సవానికి విచ్చేసి భక్తుకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిసూచన చేశారు.

# టోకెన్ల విధానం మళ్లీ గందరగోళమే!

### ఒక్కరోజు అంగప్రదక్షణ టోకెన్లు లక్కీడిప్‌కు !

### ఉచిత టోకెన్లకు రూ.500 డిపాజిట్

**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు... అనాధరక్షకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిశనివారం వేకువ జామున స్థానికులు అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్ల విధానం మళ్ళీ గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఆఫ్‌లైన్‌లో జారీచేసే 750 అంగప్రదక్షణ టోకెన్లను మూడేళ్ళనుండి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. శనివారం రోజుమాత్రం 250 టోకెన్లు ఆఫ్‌లైన్‌లో తిరుపతి,తిరుమల, రేణిగుంటవాసులకు అందజేసేవారు. అయితే ఈ విధానాన్ని రెండువారాలుగా మార్పుచేసి ఆన్‌లైన్‌లోఉంచడంతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపధ్యంలో శనివారంరోజు 250 టోకెన్లను మాత్రం ఇప్పుడు తాజాగా లక్కీడిప్‌కు టిటిడి అధికారులు మార్పుచేశారు. అదీ భక్తులు ముందుగా 500 రూపాయలు డిపాజిట్ చేయాలి. లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు రాకుంటే డిపాజిట్ స్థానికేతరులకు తిరిగి ఇవ్వబడదని టిటిడి పేర్కొన్నారు.

ఈ నేపధ్యంలో 250 అంగప్రదక్షణ టోకెన్లకు భక్తులు ఇకనుండి ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వీరికి సాయంత్రం 5గంటలకు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు కేటాయిస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు వారి ఫోన్‌లకు మెసేజ్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచుతారు.

# బ్రాహ్మణులకిచ్చిన హామీలు అమలుకు శ్రీకారం



మీడియాతో మాట్లాడుతున్న సత్యవాడ దుర్గాప్రసాద్

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాత'వార్త' :** కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకిచ్చిన హామీల అమలును అధికారం చేపట్టిన 3నెలల్లోనే శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి యువనేత నారా లోకేష్ లకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సాధికారిత కమిటీ రాష్ట్ర అద్యక్షులు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బుచ్చి రామ్ ప్రసాద్, బ్రాహ్మణ సాధికారిత కమిటీ సంఘం నాయకులు సత్యవాడ దుర్గాప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏబి రమణ లు ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు చొరవతో జరిగిన సమీక్షలో బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారమయ్యాయని, గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలన్నీ పరిష్కారమయ్యాయన్నారు. పురోహితులకు ధూప, దీప నైవేద్యాలకు నిధులు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు కలకాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# అన్నం పెట్టే రైతుకు అండగా ప్రభుత్వం నిలుస్తుంది - మంత్రి నాదెండ్ల మనోహార్



**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రతి అడుగులో రైతుని ఆదుకునేందుకు అంకిత భావంతో పని చేస్తుంది. రైతుకి భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెళ్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహార్ గారు స్పష్టం చేశారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల తయారీదార్లు, డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యూరియా, డిఏపి ఎరువులు ,పురుగు మందుల అమ్మకాల విషయంలో రైతులకు ఇబ్బందులకు కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కొలతలు , ధరల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. రైతు మోసపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు . బరువు, ఎమ్మార్పీల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జనవరి నుంచి అమల్లోకి వచ్చిన యూనిట్ సేల్ ప్రైస్ నిబంధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూనికలు, కొలతల శాఖ జాయింట్ కంట్రోలర్ శ్రీ. బి రామ్ కుమార్ తూనికలు, కొలతల శాఖలో కొత్తగా వచ్చిన చట్టాలు, నిబంధనలపై శ్రీ నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుకి ఎక్కడా ఇబ్బంది కలుగకుండా అన్నదాతకు భరోసా కల్పించే విధంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నాం. ధాన్యం సేకరణ దగ్గర నుంచి కనీస మద్దతు ధర పకడ్బందీగా ప్రతి రైతుకీ అందించే విధంగా ఈ ఖరీఫ్ సమయానికి సిద్దం అవుతున్నాం. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా తూనికలు, కొలతల శాఖ నిర్వహించిన తనిఖీల్లో యూరియా డిఏపీ ధరలు, రొలతల్లో తేడాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు ఇబ్బంది కలుగుతున్న విషయం దృష్టికి వచ్చింది. కొన్ని చోట్ల దుకాణాల వద్ద ఎంఆర్పీని రౌండ్ ఫిగర్ చేసి అమ్ముతున్నారు. రైతులు ఎంత కష్టపడి పంట పండిస్తున్నారో అందరికీ తెలుసు. ఎంఆర్పి కంటే ఎక్కువ ధర తీసుకోవడం అంటే మోసం చేస్తున్నారన్న భావన రైతుల్లో కలుగుతుంది.

# తెలంగాణలో తెగతాగేస్తున్నారు!

> **మద్యంసేవిస్తున్న రాష్ట్రాల్లో రెండోస్థానం**
>
> **మొదట ఆరుణాచల్, మూడవ స్థానంలో సిక్కిం**

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** దేశంలో అత్యధికంగా మద్యం సేవిస్తున్న రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్ మొదటి స్థానంలో నిలవగా మూడో స్థానంలో సిక్కిం, అండమాన్ ఉన్నాయి. దేశంలో జాతీయ కుటుంబ సంక్షేమంపై కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సర్వే చేయించింది. ఈ సర్వేలో మద్యం వినియోగానికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మద్యం వినియోగంలో నగరాలు, పట్టణాలకు మధ్య, పురుషులకు స్త్రీలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ఈ సర్వే వెల్లడించింది. దేశంలో నగరాల్లో కంటే గ్రామాల్లోనే ఎక్కువగా మద్యం సేవిస్తున్నారని సర్వే స్పష్టం చేసింది. ప్రస్తుతం బీహార్, గుజరాత్, మిజోరం, నాగాలాండ్ రాష్ట్రాల్లో మద్యపాన నిషేధం అమలులో ఉంది. మరికొన్ని రాష్ట్రాల్లో కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ మద్య నిషేధం విధించాలన్న డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో జాతీయ కుటుంబ సంక్షేమంపై కేంద్రం చేయించిన సర్వే పలు విషయాలను వెల్లడించింది. మద్యం సేవించే వారిని పురుషులు, మహిళలు అనే రెండు గ్రూపులుగా విభజించింది. ఈ సర్వేలో తేలిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే దేశంలో 15 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషులు 18.7 శాతం, 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న స్త్రీలలో 1.3 శాతం మంది మద్యపానం చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలుగా విభజించినట్లయితే గ్రామీణ ప్రాంతాల్లోని స్త్రీలలో 1.6 శాతం మంది, పట్టణ ప్రాంత స్త్రీలలో 0.6 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. ఇక పురుషుల విషయానికి వస్తే పట్టణ ప్రాంతాలలో 16.5 శాతం మంది, గ్రామీణ ప్రాంతాలలో 19.9 శాతం మంది మద్యం సేవిస్తున్నారు. ఇతర రాష్ట్రాల వారీగా విభజించినప్పుడు దేశంలో అత్యధిక సంఖ్యలో పురుషులు తాగుబోతులుగా ఉన్న రాష్ట్రాలలో అరుణాచల్ ప్రదేశ్‌లో 52.6 శాతం మంది పురుషులు మద్యం ప్రియులు ఉన్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రంలో 43.4 శాతం మంది పురుషులు మద్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇక మహిళల పరంగా చూస్తే అత్యధికంగా అరుణాచల్ ప్రదేశ్‌లో 24.2 శాతం మంది మహిళలు మద్యం సేవిస్తుండగా, ఆ తరువాతి స్థానాల్లో సిక్కిం 16.2, అస్సాం 7.3, తెలంగాణ 6.7 శాతంతో వరుస స్థానాల్లో ఉన్నాయి.



# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ భక్తుల సౌకర్యార్థం దుర్గాఘాట్లో నూతనంగా నిర్మించతలపెట్టిన కేశఖండన శాలను, సబ్‌వేను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ బుధవారంపరిశీలించారు. ఈసందర్భంగా మాస్టర్ ప్లాన్‌లో పలు సూచనలను కమీషనర్ చేశారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఛీఫ్ ఇంజనీర్ శేఖర్, ఆర్‌జెసి అజాద్, ఆలయ డిప్యూటి ఇఓ లీలాకుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఇఇలు గంగయ్య, విఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఇ రవీంద్ర, ఏఇఇ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో ఏపి హైకోర్ట్ న్యాయమూర్తి :** దుర్గమ్మ ను బుధవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు. వారు దుర్గమ్మ వారి పంచహారతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అధికారులు దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యానదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎస్ ప్రసాద్‌రెడ్డి రు.1,01,121ల విరాళాన్ని బుధవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**- అఖిలాండబ్రహ్మండ రక్షకి దుర్గమ్మ:** సృష్టిలోని అఖిలాండకోటి బ్రహ్మాండాలను దుర్గమ్మ తన కంటిచూపుతో రక్షించి కాపాడుతుందని తెనాలికి చెందిన ప్రముఖ ప్రవచనకర్త ఎం విశ్వనాధ శర్మ ప్రవచించారు. బుదవారం కళావేదికపై ఆయన కనకదుర్గావైభవం పై ప్రవచనామృతాన్ని అందించారు. దుష్టశిక్షణ ధర్మరక్షణ ధ్యేయంగా దుర్గమ్మ ధర్మరక్షణకోసం సాగించిన అవతార పర్వాన్ని ఆయన భక్తజనులకు వీనులవిందుగా అందించారు.

# సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేక నిపుణుల కమిటీ : వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా, రోగాలను పటిష్ట నియంత్రించేందుకు సంబంధిత శాఖలు చేపట్టాల్సిన చర్యల్ని సూచించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హారికిరణ్ చైర్మన్ గా వ్యవహరించే ఈ కమిటీలో పంచాయతీరాజ్ కమీషనర్ మునిసిపల్ శాఖ కమిషనర్ ఐటిడిఎ పాడేరు పీఓ, మైక్రోబయాలజిస్ట్ గ్యాస్ట్రోఎంటిరాలజిస్ట్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ఎక్స్పర్ట్, మరో ఇద్దరు వైద్య నిపుణులు సభ్యులుగా ఉంటారు. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి మెంబర్ కన్వీనర్ వ్యవహరిస్తారు. వెలగపూడిలోని ఎపీ సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నాడు సీజనల్ వ్యాధులపై మంత్రి సత్యకుమార్ యాదవ్ లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా తో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదన్నారు. జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మునిసిపల్ పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా కలెక్టర్లు వారానికోసారి జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మునిసిపల్ పంచాయతీరాజ్ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. కేసుల్ని గుర్తించడం, రిఫర్ చెయ్యడం, చికిత్స అందించడం, తరచూ విజిట్ చేయడం ఆన్‌లైన్ రిపోర్టింగ్ చేయడం వంటి పనుల్ని నిపుణుల కమిటీ చేపడుతుందన్నారు. విష జ్వరాలు సీజనల్ వ్యాధులపై సమర్థవంతమైన సర్వేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధుల ప్రబలిన వెంటనే అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతమైన పర్యవేక్షన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు ప్రారంభమైన వాటి నుండి సీజనల్ వ్యాదుల ప్రబలే రెండుమూడు నెలల పాటు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల తాను పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించినప్పుడు వార్డుల్లో జ్వర పీడితులుండడం గమనించాన్నారు. విజ జ్వరాల్ని కట్టడి చేయాలన్నారు. కేసులు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ధికారులు తీసుకెళ్లాలన్నారు. గుర్తించలేని జ్వరాలొస్తున్నట్లు మీడియా ద్వారా తెలుస్తోందని, ఏం చేయగలిగితే వీటిని నియంత్రించగలమన్న దానిపై దృష్టి సారించాలన్నారు. అన్ని సబ్ సంటర్లు పీహెచ్సీలు, యూపిహెచ్సీల పరిధిలో ప్రబలిన జ్వరాల్ని ప్రతిరోజూ రిపోర్టు చెయ్యాలన్నారు. కింది స్థాయి సిబ్బంది కేసుల్నిల గుర్తించిన వెంటనే పరీక్ష చేసిల్యాబ్ లకు పంపించాలన్నారు. పారిశుద్ద్యం సహాయాన్ని తీసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రస్తుత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాదికి మెరుగుపడేలాచర్యలు తీసుకోవాలన్నారు. పలు మార్లు సమీక్షించినా పెద్దగా పురోగతి కనిపించలేదని మంత్రి ఈ సందర్భంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి కృష్ణబాబు, సెక్రటరీ డాక్టర్ మంజుల, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హారికిరణ్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుబ్రహ్మణ్యేశ్వరి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# పోలవరం పూర్తికి కేంద్రమంత్రిమండలి సుముఖత, ప్రతిపాదిత నిధుల మంజూరుకు అంగీకారం !



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి కేంద్రం పూర్తి సుముఖతను వ్యక్తం చేసింది.నేడు జరిగిన కేంద్రమంత్రిమండలి సమావేశం ఆ మేరకు నిర్ణయించినట్లు కీలక సమాచారం. ప్రాజెక్టు పూర్తికి అవసరమైన నిధుల మొత్తాన్ని కేటాయింపుకు ఆమోదం తెలిపినట్లు సమాచారం.,పెండింగ్ సహా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం.పోలవరం అంశంపై ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్,జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు పలు దపాలుగా చర్చలు జరిపారు.ఢిల్లీ వెళ్ళివారిని కలిసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.30436.95 కోట్లతో డీపీఆర్‌సిద్ధమైంది.ఏపీ ప్రభుత్వం పోలవం ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే క్రమంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటుంది. కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు వద్ద డిజైన్ మార్చి నూతన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. ఇటీవల ఢిల్లీ వెళ్లిన సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై ప్రత్యేకంగా కేంద్రమంత్రులు అధికారులతో చర్చించారు. పోలవరం తొలి దశకు అవసరమయ్యే పూర్తి నిధులను అంచనా వేసి ఈ డీపీఆర్‌ను రూపొందించారు.

పోలవరం ప్రాజెక్టు అథారిటీ కేంద్ర జలసంఘం సాంకేతిక సలహామండలి రివైజ్డ్ కాస్ట్ కమిటీ, పెట్టుబడుల అనుమతి మండలి ఈ మొత్తానికి ఆమోదముద్ర వేశాయి. కేంద్ర మంత్రిమండలి ఆమోదిస్తే నిధుల విడుదలకు అవకాశం మార్గం ఏర్పడుతుంది.

ఇప్పుడు కేంద్రమంత్రి వర్గం ఏపీ పోలవరం విషయంలో చేసిన ప్రతిపాదనలను ఆమోదించినట్లు సమాచారం!

# రాష్ట్రంలో విజృంభిస్తున్న విషజ్వరాలు

### రోజురోజుకు పెరుగుతున్న జ్వర బాధితులు

**విజయవాడ ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని విష జ్వరాలు వణికిస్తున్నాయి.పసిపిల్లల నుంచి వృద్దులు వరకు ఈ జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ప్రతి జిల్లాలో తరుణవ్యాధులతో పాటు జ్వరాలు విజృంభిస్తున్నాయి .దగ్గు జలుబు, గొంతు నొప్పితో ప్రారంభమై అత్యధికులు జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరం తగ్గాక ఒళ్ల నొప్పులతో బాధపడేవారూ ఎక్కువగా ఉంటున్నారు. రోజురోజుకూ రాష్ట్రంలో వైరల్ జ్వరాల కేసుల తీవ్రత పెరుగుతూనే ఉంది. విజయవాడ గుంటూరు, ఏలూరు, విశాఖపట్నం తిరుపతి సహా పెద్ద నగరాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు జ్వర పీడితులతో కిక్కిరిశాయి. ముఖ్యంగా ప్రయాణాలు చేసినవారిలో జ్వరపీడితలు ఎక్కువగా ఉంటున్నారు. మలేరియా, డెంగీ కేసులు అనధికారికంగా మరింత ఎక్కువగా ఉంటూన్నాయి. 104 డిగ్రీల జ్వరంతో బాధపడేవారు సైతం గతేడాది కనిపించారు.ఈ సారి శరీర ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పటికీ విపరీతమైన నీరసం బాధితులను ఇబ్బంది పెడుతోంది. పిల్లల్లో ఎడినో, ఇన్‌ఫ్లూయెంజా వైరస్ జ్వరాలను ఎక్కువగా గుర్తిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలూ కనిపిస్తున్నాయి. జ్వరపీడితులు ఇంట్లో ఇద్దరుంటే చికిత్స కోసం కనీసం రూ.10వేల వరకు ఖర్చవుతోంది. వర్షాకాలానికి తోడు పారిశుద్ధ్య లోపం వల్ల నగరాలు, పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా దోమల బెడద ఎక్కువడా ఉంటోంది. నీరు, గాలి కాలుష్యం తోడై జ్వరాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈ జ్వరాల ప్రభావం ప్రధానంగా జులై నుంచి నవంబరు వరకూ ఉంటుంది. కృష్ణాజిల్లా ఉయ్యూరుకు చెందినరవి చలి జ్వరంతో నీరసించి ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజులపాటు చికిత్స పొందారు. విజయవాడకు చెందిన లక్ష్మికి జ్వరంతో పాటు కాళ్ల నొప్పులు విపరీతంగా బాధించాయి. రాజమహేంద్రవరం కాకినాడ, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, కుక్కునూరు మండలాల్లోను, పార్వతీపురం జ్వర పీడితులు ఎక్కువగా ఉన్నారు. విజయవాడ, ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాల్లో జ్వరాలు ఎక్కువగా ఉంటున్నాయి,కృష్ణా ప్రకాశం జిల్లా ల్లో దాదాపు అన్ని స్ధాయిల ఆస్పత్రుల్లో విషజ్వరాలతో చికిత్సలు ఎక్కువ స్ధాయిలో పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోకంటే ప్రైవేటు ఆసుపత్రుల్లో చిన్నారులు ఎక్కువగా కనిపిస్తున్నారు. చిన్నారుల ఆసుపత్రుల్లోనూ రద్దీ ఎక్కువగా ఉంటోంది.

# పాస్‌పోర్టు సేవా పోర్టల్‌సేవలకు 3రోజులు బ్రేక్

**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** పాస్‌పోర్టు సేవా పోర్టల్‌సేవలను మూడురోజులపాటు అంతరాయం కలుగుతోంది. ఈనెల 29వ తేదీ అంటే గురువారం రాత్రి ఎనిమిది గంటలనుంచి సెప్టెంబరు రెండో తేదీ అంటే సోమవారం ఉదయం ఆరుగంటలవరకూ ఈ పోర్టల్ సేవలు నిలిపివేస్తున్నట్లు పాస్‌పోర్టుసేవాకేంద్రం పిఎస్‌పి డివిజన్‌ప్రకటించింది.

అన్ని సేవలకు సంబంధించి కూడా లావాదేవీలు నిలిచిపోతాయని, ఇప్పటికే 30వ తేదీకోసం చేసుకున్న బుకింగ్స్ అన్నింటినీ రీషెడ్యూలుచేసి తదుపరి తేదీలను దరఖాస్తుదారులకు కూడా తెలియజేసినట్లు పాస్‌పోర్టు సేవాకేంద్రం అధికారులు తెలిపారు. గతంలో మేనెలలో కూడా ఇదేవిధంగా పాస్‌పోర్టుసేవ పోర్టల్ సేవలు మూడురోజులపాటు నిలిపివేసారు.



# నారా లోకేష్‌కు ఘన స్వాగతం















**విశాఖపట్నం ఆగస్టు 28, ప్రభాతవార్త**

రాష్ట్ర మానవ వనరుల శాఖ ఐటి ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బుధవారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వీరితోపాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండిబాబ్జి శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, బండారుసత్య నారాయణమూర్తి ,గంటా శ్రీనివాసరావు తోపాటు శాసనమండలి సభ్యులువేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు టిన్‌ఎస్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ప్రణవ్‌గోపాల్ జీవిఎంసీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజవర్గ ఇన్చార్జ సీతం రాజు సుధాకర్ ఉత్తర నియోజవర్గం నాయకులు వెల్లంకి భరత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, దాడి రత్నాకర్, చింతకాయల విజయ్, బుద్దానాగజగదీశ్వరరావు, పట్టాభి బైరెడ్డి పోతన్న రెడ్డి ,కిడాడి శ్రావణ్‌కుమార్, ప్రగడ నాగేశ్వరరావు,బత్తుల తాతబ్బాయి లోడగల కృష్ణ ,ఈతలపాక సుజాత, సర్వసిద్ది అనంతలక్ష్మి, కార్పొరేటర్లు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులతోపాటు జిల్లా కలెక్టర్, పాల్గొన్నారు.

## మమతాజీ...

## తక్షణమే చర్యలు తీసుకోండి

### బిజెపి ఎంపి హేమమాలిని

**కోల్‌కత్తా, ఆగస్టు 28:** కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయంచేయాలని బాలివుడ్‌నటి బిజెపి ఎంపి హేమమాలిని సిఎం మమతా బెనర్జీకి విజ్ఞప్తిచేసారు. బెంగాల్‌లో చాలా పెద్ద తప్పు జరిగిందని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ బిజెపి నేతలు నిరసనకు దిగారు. వారికితాను మద్దతిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఈ ఘటనపై ఆలశ్యం మంచిది కాదని మమతాజీ వీలైనంత త్వరగా న్యాయంచేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. జూనియర్ వైద్యురాలి మృతికి బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడాల్సిందే. ఆ రోజుకోసం యావత్ దేశం ఎదురుచూస్తోందని హేమమాలిని డిమాండ్‌చేసారు. కాగా కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలి ఘటన దేశాన్నే కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. ఈఘటనను నిరసిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన సచివాలయ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామాచేయాలని డిమాండ్ చేస్తూ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడంతో పాటు భాష్పవాయువు ప్రయోగించారు. ఈచర్యపై మండిపడ్డ బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు నిచ్చింది.




## తమిళనాడు ఎంపికి

## రూ. 908 కోట్లు జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** తమిళనాడులోని అధికార డిఎంకె ఎంపి ఎస్ జగత్రక్షకన్‌కు భారీ షాక్ తగిలింది. విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టం ఫెమా నిబంధనల ఉల్లంగన కేసులో ఎంపితోపాటు ఆయన కుటుంబానికి 908 కోట్లరూపాయలు పెనాల్టీ విదించినట్లు ఈడీ వెల్లడించింది. ఫెమా చట్టంలోని 37ఎ సక్షన్ ప్రకారం 2020 సెప్టెంబరులో స్వాధీనంచేసిన 89.19 కోట్ల మొత్తాన్ని జప్తుచేసినట్లు తెలిపింది. ఈనెల 26న వచ్చిన తీర్పుమేరకు ఈచర్యలు తీసుకున్నామని వివరించారు. వ్యాపార వేత్త అయిన 76 ఏళ్ల జగత్రక్షకన్ ప్రస్తుతం అరక్కోణం లోక్‌సభనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# పాకిస్థాన్ సరిహద్దులో సయ్యద్ గిలానీ పోస్టర్!

## వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసిన బిఎస్‌ఎఫ్



**ఛండీఘర్,ఆగస్టు 28:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా వద్ద ఉన్న సమీకృత చెక్‌పోస్టులో పాకిస్తాన్ రేంజర్స్ కాశ్మీరీ వేర్పాటు వాద నేత భారీ పోస్టర్‌ను ప్రదర్శించడంపై సరిహద్దు భద్రతాదళం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌వైపు ఈ సరిహద్దు వద్ద ప్రత్యేకించి సయ్యద్ ఆలీషా గిలానీ ఫోటోతో ఉన్న భారీ పోస్టర్‌ను వేలాడదీసింది. వాఘా పాకిస్థాన్‌వైపు ఉంటే అట్టారి భారత్‌వైపు ఉంటుంది. జాతీయ పతాకాలను అవనతంచేసే ప్రాంతంలో ఈ భారీ ఫోటోను వేలాడదీసారని బిఎస్‌ఎఫ్ వాదిస్తోంది. పాకిస్థాన్ అధికారులే ఇటీవల కావాలని ఈ ఫోటోను అక్కడ ఉంచారని పాకిస్తానీ రేంజర్స్ వైఖరికి తీవ్ర నిరసన తెలిపింది. ఈప్రాంతంలో తరచూ ఇరువైపులా సాంప్రదాయకబద్ధమైన కార్యక్రమాలకు వేదికగా చేసుకుంటామని అటువంటిది రాజకీయ ప్రయోజనాలకు వినియోగించకూడదని దీనివల్ల ఇరుదేశాల సంబంధాలు మరింత దెబ్బతింటాయని వెంటనే ఈఫోటోను తొలగించాలని సీనియర్ బిఎస్‌ఎఫ్ అధికారి తెలిపారు.

బీట్‌ది రిట్రీట్ వేడుకల్లోవచ్చే అతిథులను ప్రభావితంచేసేదిగా ఈ ఫోటోప్రదర్శన ఉందని, అంతర్జాతీయంగా కూడా ప్రభావితంచేస్తుందని బిఎస్‌ఎఫ్ వెల్లడించింది. అలాగే రెండుదేశాల సరిహద్దుల్లో మరింతగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఉందని బిఎస్‌ఎఫ్ పాక్ రేంజర్లకు స్పష్టంచేసింది. సయ్యద్ గిలానీ ప్రముఖ నాయకుడే అయినా వివాదాస్పద నేత అని కాశ్మీరీ వేర్పాటు వాద ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అని బోర్డర్ చెక్‌పోస్టు ప్రాంతంలో ఈ ఉద్యమం బలపరిచేందుకే ఈ ఫోటోను వాడుతున్నారని ఆరోపించారు. ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతలకు తోడు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేదిగా ఈ పోస్టర్ ఉందని వెంటనే తొలగించాలని డిమాండ్‌ఛేసారు. పంజాబ్ సెక్టార్‌నుంచే డ్రోన్ల ద్వారా నిషేధిత డ్రగ్స్ రవాణా అవుతున్నాయి. బిఎస్‌ఎఫ్ ఇటీవలికాలంలో 120 డ్రోన్లను రికవరీచేసింది. 107 సార్లు డ్రగ్స్‌ను పట్టుకుంది. మొత్తం 48 కల్వర్టులను రావి, సట్లెజ్ నదులపై నిర్మించింది. వీటిలో 25 ఇప్పటికే పూర్తిచేసినట్లు కూడా పంజాబ్‌ప్రకటించింది. అలాగే బిఎస్‌ఎఫ్ గస్తీకూడి మరింత పటిష్టంచేయడంతో పాక్ కవ్వింపుచర్యలన్నీ బైటపడుతున్నాయి.

# ఎస్‌బిఐ ఛైర్మన్‌గా చల్లాశ్రీనివాసులు శెట్టి



**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఛైర్మన్‌గా ఉన్న దినేశ్‌ఖారా పదవీకాలం పూర్తికావడంతో అంతకుముందే ఎంపికచేసిన శ్రీనివాసులు శెట్టి ఛైర్మన్‌గా నియమితులయిన సంగతి తెలిసిందే. ఈ పదవికి ముందు శెట్టి బ్యాంకులో అత్యంత సీనియర్ అయిన మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. బ్యాంకులో ఉన్న ఇతర మేనేజింగ్ డైరెక్టర్ల జాబితానుంచి శెట్టిని ఎంపికచేసారు. వాస్తవానికి బ్యాంకులో సీనియర్ ఎండియే బ్యాంకు ఛైర్మన్ అవుతారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక టాస్క్‌ఫోర్‌నస కమిటీలకు శెట్టి చీఫ్‌గా కూడా పనిచేసారు. ఎస్‌బిఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ విభాగాన్ని ఆయన పర్యవేక్షించారు. వ్యవసాయ రంగంలో బిఎస్‌సి పట్టభద్రుడయిన శెట్టి భారతీయ బ్యాంకర్ల సంస్థనుంచి సర్టిఫైడ్ అసోసియేట్‌గా గుర్తింపు పొందారు. 1988లో ఎస్‌బిఐలో ప్రొబేషనరీ అధికారిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. మూడుదశాబ్దాలపాటు ఉన్న సర్వీసు అనుభవం కార్పొరేట్, క్రెడిట్ రిటైల్, డిజిటల్, అంతర్జాతీయ బ్యాంకింగ్, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాల్లో మంచి పట్టున్న అధికారిగా గుర్తింపుపొందారు. బ్యాంకులో కూడా సమస్యాత్మ ఆస్తుల పరిష్కార విభాగానికి డిప్యూటి ఎండిగా పనిచేసారు. కార్పొరేట్ ఖాతాల గ్రూప్‌లో సీజీఎం జనరల్ మేనేజర్‌గా పనిచేసారు. వాణిజ్య విభాగం ఇండోర్ బ్రాంచ్‌కు డిజిఎంగాను, న్యూయార్క్ బ్రాంచ్‌కు ఉపాధ్యక్షుడు అధిపతిగా కూడా పనిచేసారు.

# వచ్చేనెలనుంచి మారుతున్న రూల్స్

## క్రెడిట్‌కార్డులు, ఆధార్ అప్‌డేషన్‌లకు అలర్ట్




**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఏడాదిలో ప్రతినెల ముగుస్తుందనేసరికి కొత్తకొత్త నిబంధనలు అమలులోకి వస్తుంటాయి. ఈసారి కూడా సెప్టెంబరు మొదటి వారంనుంచి కొన్ని నిబంధనలు మారుతున్నాయి. ఎల్పీజీ సిలిండర్‌ధరల సవరణలనుంచి కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు, ఆధార్ అప్‌డేషన్ వంటివి నిబంధనలు మారుస్తున్నారు. కస్టమర్లుమారుతున్న నిబంధనలకు అనుగుణంగాముందు వెళ్లాల్సి ఉంటుంది. సెప్టెంబరు నెలలో మొత్తం ఐదు మార్పులు వస్తున్నాయి. ఆధార్ కార్డు ఉచిత అప్‌డేషన్‌ను సెప్టెంబరు 14వరకూ పొడిగించింది. ఇకపై అప్‌డేషన్ ఉచిత గడువు ఉండదని, వెంటనే చేసుకోవాలని యుఐడిఎఐ ప్రకటించింది. చిరునామా మార్పుకు సంబంధిత పత్రాలను జోడించి మార్చుకోవచ్చు. అలాగే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో కూడా సవరణలు జరుగుతున్నాయి. దేశీయంగా గృహావసరాల కస్టమర్లకు ఈ మార్పులు ఉంటాయి.

అలాగే వాణిజ్య సిలిండర్లకు కూడా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులుంటాయి. ఇక సెప్టెంబరు ఒకటవ తేదీనుంచి ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్, సిఎన్‌జి, పిఎన్‌జి రేట్లు మారు తున్నాయి. దీనివల్ల రవాణా ఖర్చులపై ఈ పెంపు ప్రభావం ఉంటుంది. వివిధ ఉత్పత్తుల దరలపైనా ప్రభావం పడుతుంది. అలాగే ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను అమలులోకి తెస్తోంది. టెలిమార్కెటింగ్ విభాగం మొత్తం ఒక బ్లాక్‌చెయిన్ ఆధారిత వ్యవస్థలోకి వెళుతుంది. వచ్చేనెల 30వ తేదీనుంచి ఈ వ్యవస్థను అమలుకు తీసుకురావడం వల్ల మరింతగా భద్రత, స్పామ్ కాల్స్ తగ్గించేందుకు దోహదం చేస్తుందనిటెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది. అలాగే సెప్టెంబరునెల నుంచే కొత్త క్రెడిట్‌కార్డు నిబంధనలు వస్తున్నాయి.

రివార్డు పాయింట్లపై పరిమితులు వస్తున్నాయి. ప్రత్యేకించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వినియోగలావాదేవీల్లోనే అమలుకు వస్తున్నాయి. అలాగే ఐడిఎఫ్‌సి బ్యాంకు చెల్లింపుల షెడ్యూలులో కూడా మార్పులు ప్రవేశపెడుతోంది. కార్డు హోల్డర్లకు ఈ నిబంధనలు వచ్చేనెలనుంచే అమలులోకి వస్తున్నాయి.

# సిబిఐ చేపట్టి 16 రోజులయింది..న్యాయం ఎక్కడ?

## ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసు దర్యాప్తుపై సిఎం మమతా ధ్వజం



**కోల్‌కత్తా,ఆగస్టు 28:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అటు బెంగాల్ రాజకీయాల్లోను ప్రకంపనలు సృష్టించింది. మమతా బెనర్జీ రాజీనామాచేయాలని నబన్నా అభియాన్ ర్యాలీతో విద్యార్థులు పోలీసులమధ్య ఘర్షణలు కూడా పెరిగాయి. ఈసందర్భంగా టిఎంసి ఛాత్రపరిషద్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బహిరంగ కార్యక్రమంలో మమత మాట్లాడుతూ సిబిఐ, బిజెపిలపై ధ్వజమెత్తారు. విచారణకోసంతాను ఐదురోజుల సమయం అడిగాను. కానీ కేసును సిబిఐకి అప్పగించారని, వారు న్యాయంతొందరగా అందించాలని కోరుకోవడం లేదని, సిబిఐకి కేసు అప్పగించి 16 రోజులు అవుతోందని న్యాయం ఎక్కడ జరిగిందని మమత ప్రశ్నించారు.

తాము త్వరలో అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చి రేపిస్టులకు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేస్తూ బిల్లునుప్రవేశపెడతామన్నారు. అత్యాచార వ్యతిరేక చట్టాలకు సంబంధించి బిల్లుల్ని ఆమోదిస్తామని వాటిద్వారా నేరం జరిగిన వారం రోజుల్లోనే రేపిస్టుకు మరణశిక్ష పడేలా చూస్తామన్నారు. ఆ బిల్లును గవర్నర్ ఆమోదంకోసం పంపిస్తామని దానికి ఆమోదం లభించకపోతే రాజ్‌భవన్ బయట నిరసన తెలుపుతామని అన్నారు. ఆ బిల్లుకు తప్పక ఆమోదం లభించాలని మమత అన్నారు. హత్యాచార ఘటనపై బిజెపి కుట్రపూరిత రాజకీయాలుచేస్తోందని, రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేయాలనిచూస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉంటే బంద్‌కారణంగా పలుచోట్ల దుకాణాలను మైసివేయిస్తూ బిజెపి ఆందోళన చేపట్టింది. బెంగాల్‌లో పలుచోట్ల రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది.

పట్టాలపై ఆందోళనకారులు నిరసనకు దిగడంతోరైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని బంద్‌కారణంగా విమానయాన సంస్థలు కూడాప్రయాణీకులకు అలర్ట్‌లు జారీచేసినట్లు అధికారులు తెలిపారు. ఆందోళనలనేపథ్యంలో బస్సుడ్రైవర్లు హెల్మెట్లు ధరించి వాహనాలు నడుపుతున్నారు. ఇదిలా ఉంటే మూడునాలుగున ఎలల్లో మహిళలపై నేరాలకు సంబంధించి కాలపరిమితితోకూడిన చట్టాలు తీసుకురావాలని, లేకపోతే టిఎంసి ఢిల్లీవీధుల్లో నిరసనలుచేస్తుందని ఎంపి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించారని, బెంగాల్ బిజెపి నేతలకు దమ్ముంటే మణిపూర్ సీఎం రాజీనామా చేయాలనిడిమాండ్‌చేయాలని, మహిళల భద్రతపై బిజెపి నీతులుమాకవసరం లేదని అన్నారు.

# సందీప్ ఘోష్ ఐఎంఎ సభ్యత్వం సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసుకు సంబంధించి భారతీయ వైద్యులమండలి ఆర్జీకర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ సభ్యత్వం సస్పెండ్‌చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ డాక్టర్‌ఘోష్‌ను సుదీర్ఘంగా విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులక్రితం నిజనిర్ధారణ పరీక్ష కూడా చేసింది. హత్యాచారం కేసులో నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించారన్నఆరోపణలున్నాయి. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులు ఈకేసును సజావుగా కొనసాగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని ఫిర్యాదులుచేసారని, అత్యంత సున్నితమైన కేసులో సాక్ష్యాలు తారుమారయ్యే కుట్రలు జరిగినా నిర్లక్ష్యం వహించారన్న తల్లితండ్రుల ఫిర్యాదుపైనా స్పందించలేదని ఐఎంఎ ప్రకటించింది. అంతేకాకుండా ప్రిన్సిపాల్‌గా ఆయన పనితీరు వైద్యవృత్తికి అప్రతిష్ట తెచ్చేదిగా నిలిచిందని వైద్యులు పలువురు ఆరోపించినట్లు ఐఎంఎ వెల్లడించింది. అందువల్లనేఐఎంఎ డిసిప్లినరీ కమిటీ నిర్ణయం మేరకు మీ సభ్యత్వాన్ని సస్పెండ్‌చేయడం జరిగిందని ప్రకటన విడుదలచేసింది.

# బీజేపీ న్యూకాలనీలో సభ్యత్వం అవగాహన సదస్సు



## కన్వీనర్ ఉప్పులే అప్పలకొండ యాదవ్

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం న్యూకాలనీ మండలంలో బీజేపీ సభ్యత్వం అవగాహన సదస్సు నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గం సభ్యత్వం కన్వీనర్ ఉప్పులే అప్పలకొండ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన సదుస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పొట్ట గంగయ్య, అత్తిలి శంకర్రావు, గురుగోవింద్ సింగ్, సంజీవరావు త్రివేణి అరుణరాణి శాలివాహన తదితర సభ్యులు పాల్గొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పధకాలు వివరించారు. బిజెపీ సభ్యులందరూ చేరాలని మిమ్మల్ని అందరిని కోరుకుంటున్నాము అని అన్నారు.

# రాష్ట్ర మరపడవల సంఘం ఎన్నికల్లో కూటమి విజయం

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త



రాష్ట్ర మరపడవల సంఘంకు బుధవారం జరిగిన ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలపల్లి లక్ష్మణ రావు ఘనవిజయం సాధించారు. రెవెన్యూ, మత్స్య శాఖ పోలీసుల పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో లక్ష్మణ రావును నూతన అద్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పేర్ల విజయచందర్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్య క్షులు పిసి అప్పారావు, సురపతి నర్సింగరావు, ఫిషింగ్‌హార్బర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నం బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బుధవారం మరపడవల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ రెండేళ్లకు గాను మరపడవల సంఘంకు కొత్త కార్యవర్గం ఏర్పాటు కానుందిని ముందుగా అధ్యక్షుడిని ఎన్నుకున్నారని తెలిపారు. సంఘం మాజీ అధ్యక్షులు పీసీ అప్పారావు, మున్నం బాలాజీ, సత్తిరాజు, గరికిన పరశురాం, సీఎం రమణ పాల్గొన్నారు.



# చింతూరులో రూ.14లక్షల విలువైన 265 కేజిల గంజాయి పట్టివేత

## ఒక కారుతో పాటు ద్విచక్రవాహనం సీజ్ -9మందిని అరెస్టు చేసిన పోలీసులు

చింతూరు ఆగస్టు 28 ప్రభాతవార్త

చింతూరు పోలీసు సర్కిల్ పరిధిలో పోలీసులు మూడు వేర్వేరు కేసుల్లో రూ.14లక్షల విలువైన గంజాయిని సీజ్ చేసి 9మంది నిందితులను అరెస్టు చేశారు. బుధవారం చింతూరు ఎఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు కఠినమైన చర్యలు తీసుకుంటుందని, 100రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వాహనాల తనిఖిని ముమ్మరం చేశామని తెలిపారు. పోలీసుల తనిఖిల్లో మోతుగూడెం పోలీసులకు ఒరిస్సా నుంచి తెలంగాణాలోని గోదావరిఖనికి 20కేజిల గంజాయిని తరలిస్తుండగా నిమ్మల మనికంఠ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు తెలిపారు. మరో కేసులో ఒరిస్సా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు టియస్ 07, యుబి 8576 నెంబరుగల కారులో తరలిస్తున్న 215 కేజిల గంజాయిని,కారును సీజ్‌చేసి ధీరవత్ గణేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశామని తెలిపారు. ఒరిస్సా నుంచి తెలంగాణాలోని పాల్వంచకు తరలించటానికి సిద్దంగా ఉన్న 30కేజిల గంజాయి చింతూరు పోలీసులకు పట్టుబడిందని, ఈ కేసులో చింతూరు మండలానికి చెందిన సోయం సందీప్, షేక్ హర్బజ్, కొర్సా నవీన్,నారకొండ ప్రకాష్, మినప హరిప్రసాద్, సవలం ప్రకాష్ సానబోయిన శ్రావణ్‌కుమార్ అనే ఏడుగురిని అరెస్టు చేశామని, వీరి వద్ద నుంచి ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్‌చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో చింతూరు ఎయస్‌పితో పాటు సిఐ గజేంద్రా, చింతూరు ఎస్.ఐ.శ్రీనివాస్, మోతుగూడెం ఎస్.ఐ.గోపాల్‌రావు పాల్గొన్నారు.

# చింతూరు సిఐగా దుర్గాప్రసాద్

చింతూరు ఆగష్టు 28 ప్రభాతవార



చింతూరు సిఐగా తెల్లం దుర్గాప్రసాద్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. చింతూరు సిఐగా పనిచేసిన గజేంద్రా కుమార్ బదిలికావటంతో ఆయన స్దానంలో తెల్లం దుర్గాప్రసాద్‌ను నియమించారు. గతంలో దుర్గాప్రసాద్ రంపచోడవరం ఎస్.ఐ.గా పనిచేశారు.

# ఇమ్మానియేల్ బాలిక వసతి గృహంలో కమిటి తనిఖ్రీలు.. అరకొరగా సౌకర్యాలు



మాకవరపాలెం అగష్టు 28 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం తామరంలో ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతిగృహం పనితీరును మండల కమిటి సభ్యులు పరిశీలించారు. ఈమేరకు బుదవారం మండలంలోని తామరంలో నిర్వహిస్తున్న బాలికల వసతిగృహానికి పరిశీ లనకు వెళ్లిన మండల కమిటికి అశ్చర్యకరమైన దృశ్యా లు కనిపిం చాయి. మండల కమిటిలో మండల తహశీల్ధార్ ఎస్సై ఐసిడిఎస్ సాంఘిక సంక్షేమశాఖ మండల విద్యాశాఖతో కమిటి ఏర్పడింది. గత వారంలో తహశీల్థార్ ప్రసాద్‌రావు ఇదే వసతి గృహంలో తనిఖీలు నిర్వహించడం జరి గింది. కాగా ఈరోజు వసతిగృహాలు నిర్వహణపై కమిటి ప్రభుత్వానికి నివేధిక ఇవ్వాలని ఉన్నతాధికారుల అదేశాలు రావడం జరిగింది. దీనిలో భాగంగా బుదవారం సభ్యులు రావడం గమనించిన నిర్వహుకులు బాలికలు ఉపయోగించే మరుగుదోడ్లు శుభ్రం చేయడం కనిపించింది. సభ్యులు విధ్యార్ధులు భోజనం చేసే డైనింగ్ గది పరిశీలించగా 200మంది విధ్యార్ధులు కనీసం 10టేబుల్లు కూడా కనిపించడక పోవడంతో అధికారులు ప్రశ్నించగా టేబులుపై కొందరు బయట కొందరు బోజనం చేస్తారని నిర్వహకులు బదులిచ్చారు. విధ్యార్ధులు రాత్రి పడుకునేందుకు గదుల్లో కనీసం చిన్నపాటి పరుపులు లేకుండా బోడిమంచాలు కనిపించాయి. అదే బాలికలు నిదురించే రెండు గదుల్లో ఒక్కఫేన్ కూడా లేదు సరికదా గదిలో తీవ్ర దర్గంధం వ్యదజల్లడం కమిటి సభ్యులు గుర్తించారు. ఏది ఏమైనా 200మంది భాలికలు ఉండే వసతిగృహంలో 100మందికి సరిపడే వసతులు కూడా లేకపోడం విడ్దూరం. పరిస్ధితిని నేరుగా గమనించిన అధికారులు బృందం నిర్వహుకులు గదిలో నివేధికలు తయారు చేయడం కొసమెరుపు. తనిఖీ బృందంతో డిప్యూటి తహశీల్థార్ శంకర్‌రావు స్ధానిక ఎస్సై పి.రామ కృష్ణారావు మండల విద్యాశాఖఅధికారి-2 మూర్తి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సాంఘిక సంక్షేమశాఖ అధికారి గ్రామ రెవిన్యూ అధికారులు నూకరాజు సూర్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# మాకవరపాలెం ఎంపిపిగా భాధ్యలు స్వీకరించిన రుత్తల లక్ష్మి

మాకవరపాలెం అగష్టు 28 ప్రభాతవార్త



మాకవరపాలెం ఎంపిపిగా రుత్తల లక్ష్మి పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈమేరకు బుదవారం స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చాంబరులో అమెచేత ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి పదవీ భాధ్యతలు స్వీకరింపచేసారు. కాగా మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ తన పదవికి రాజీనామ చేయగా వైస్,ఎంపిపిగా ఇంతవరకూ భాధ్యతలు స్వీకరిస్తున్న రుత్తల లక్ష్మిని ఎంపిపిగా భాధ్యతలు స్వీకరించవలసినదిగా ఉన్నతాధికారుల నుంచి వచ్చిన అదేశాలతో లక్ష్మి ఎంపిపి భాధ్యతలు సీకరించారు. కాగా తామరం ఎంపిటిసిగా వైఎస్సార్ పార్టీ నుంచి గెలుపొందిన రుత్తల లక్ష్మి వైస్.ఎంపిపిగా చురుకైన పాత్ర పోషించారు. ఎంపిపి రాజీనామా చేయడంతో వైస్.ఎంపిపి లక్ష్మికి ఈఅవకాసం వరించింది. ఎంపిపిగా భాధ్యలు స్వీరించిన లక్ష్మిని మాజీ ఎంపిపి సత్యన్నారాయణ ఎంపిడిఓ సీతా మహలక్ష్మి అభినందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) గొంతిన హరి బాబు మూకల బాలకృష్ణ పెట్ల బద్రాచలం తదితరులు అభినందించారు.

# పాడేరు పట్టణం మధ్యలో నుంచే ఎన్‌హెచ్-516

## జాతీయ రహదారి నిర్మాణం -59 మందికి నోటీసులు జారీ చేసిన హైవే అధికారులు

పాడేరు,ఆగస్ట్28,ప్రభాతవార్త



గ్రీన్ నేషనల్ హైవే ఎన్‌హెచ్-516ఈ పేరిట నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణపనులు వచ్చే (2025) ఏడాది మార్చి నెలలో పూర్తి చేసి ప్రారంభోత్సంకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో జాతీయ రహదారి నిర్మాణపనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ఎన్‌హెచ్-516 జాతీయరహదారి పనులు శరవేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం కాకరపాడు నుంచి పాడేరు వరకూ చేపడుతున్న జాతీయ రహదారి పనులు పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేసారు. జి.మాడుగుల నుంచి పాడేరు వరకూ జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. పాడేరు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పొలాలు మధ్య నుంచి బైపాస్ రోడ్డు వేయాలని హైవే అధికారులు నిర్ణయించినా ఈ నిర్మాణపనులు జాప్యం కారణంగా పాడేరు పట్టణం దొందూరు, కాన్వెంట్, పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయం రహదిరి గుండా హైవే రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ రహదారికి ఇరువైపులా ఉన్న భవనాలు, షాపులు, ఇళ్లు, దుకాణాల యజమానులకు హైవే అధికారులు నోటీసులు జారీ చేసారు. హైవే రోడ్డు నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో గృహాలకు, షాపులకు, భవనాలకు నష్టవాటిల్లనుందని కావునా సహకరించాలని కోరుతూ నష్టపోయిన ప్రతీ ఒక్కరూ అఫడవిట్ ఇవ్వాలని హైవే అధికారులు సూచించారు. అంతేకాకుండా సుమారు 59 మంది ఈ రహదారి నిర్మాణంలో బాధితులుగా మారనున్నారు. ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన గురౌతున్నారు. జాతీయరహదారి పుణ్యమా అంటూ కొంత మంది నిరాశ్రయులుగా మారనున్నారు. ఎన్‌హెచ్-516 గతంలో పాడేరు పట్టణం మద్యలో నుంచి కాకుండా పొలాలు మధ్యలో నుంచిరహదారిని నిర్మించాలని నిర్ణయించినా అటువైపుగా జాప్యం జరుగుతున్న నేపధ్యంలో అనుకున్న గడువులోగా గ్రీన్ హైవే రోడ్డు నిర్మిణపనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉన్న దృష్ట్యా ఈ రహదారిని పాడేరు పట్టణం మద్యలో నుంచి వేయడానికి సిద్ధం అవుతున్నారు. రోడ్డు విస్తరణ కారణంగా నష్టపోయిన బాదితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి వీలైనంత తొందరిలో గొందూరు నుంచి పాడేరు అంబేద్కర్ జంక్షన్ వరకూ ఇరువైపులా వెడల్పు కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు. పాడేరు పట్టణంలో ప్రస్తుతం ఉన్న రహదారికి ఇరువైపులా 35 అడుగులు రోడ్డు ఎన్‌హెచ్-516 జాతీయ రహదారి పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం జి.మాడుగుల నుంచి బొక్కెళ్లు గ్రామ పరిసరాలు వరకూ ఈ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాడేరు పట్టణంలో కూడా ఈ పనులు వేగవంతంగా చేపట్టేందుకు హైవే అధికారులు సమాయత్తం అవుతున్నారు. కాకరపాడు, చింతపల్లి, పాడేరు ఎన్‌హెచ్-516 జాతీయ రహదారి పనులను మూడు విభాగాలుగా విభజించి ఈ పనులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా పాడేరు కు భవిష్యత్‌లో బైపాస్ రోడ్డు నిర్మాణం జరగనుందని తెలుస్తోంది. అయితే ఎన్‌హెచ్ రోడ్డు పాడేరు పట్టణం మద్యలో నుంచి నిర్మించడానికి అధికారులు నిర్ణయం తీసుకోవడంతో పట్టణ ప్రజలు, వ్యాపారులు, ఇళ్లు, భవనాలను కోల్పోతున్న బాధితులు ఈ నిర్ణయానికి గగ్గోలు పెడుతున్నారు.

# బ్లడ్ స్టెమ్ సెల్ డోనార్‌గా ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

జిఐఎంఎస్‌ఆర్ హాస్పిటల్ ధాత్రి సంస్థ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఢీల్లీకి చెందిన 19ఏళ్ల విద్యార్థి అర్పిత్‌జైన్, వైజాగ్‌కు చెందిన గణపతి రావు స్టెమ్ సెల్ డొనేషన్ తర్వాత మొదటిసారిగా కలుసుకున్న ఈ ఆత్మీయ సమావేశానికి వేదిక కావడం గర్వంగా ఉందని అన్నారు. అర్పిత్‌కి బ్లడ్ స్టెమ్ సెల్స్ దానం చేసిన గణపతి రావు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంలో ధాత్రి సంస్థ చేసిన కృషిని ప్రశంసిస్తూ భారతదేశంలో స్టెమ్ సెల్ దానం పై అవగాహన పెంపొందిచడం ఎంతో ముఖ్ యమని శ్రీభరత్ వ్యాఖ్యానించారు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాబా కలిగిన దేశంగా ఉన్నప్పటికి కేవలం 2శాతంమాత్రమే బ్లడ్ స్టెమ్ సెల్ దానం గురించి మరింత అవగాహన పెంచడం అత్యవసరం అని అయన అన్నారు. స్టెమ్ సెల్ దానం పునరుత్పత్తి సామర్థ్యం కలిగిన కణాల ద్వారా రక్తకా న్సర్‌లకు చికిత్స అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది దాతగా నమోదు ప్రక్రియ సులభం, బుక్కల్ శ్వాబ్ తీసుకోవడమే ఉంటుంది. ఇది రక్తదానం వంటి సురక్షిత ప్రక్రియ నేడు నేనూ స్టెమ్ సెల్ దాతగా నమోదు అయ్యాను. అందరూ ముందుకు వచ్చి ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈసందర్భంగా ధాత్రి సంస్థను అలాగే ప్రముఖ అంతర్జాతీయ క్రికెటర్ కె ఎస్ భరత్ ని ఈకార్య క్రమంలో పాల్గొనడం పట్ల అభినందించారు.

# ఆగని ఇసుక అక్రమ రవాణా-జరిమానా విధించిన తహశీల్దర్

నక్కపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఎన్ని హెచ్చరికలు చేసిన ఎంత నిఘా పెట్టిన ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టు పడడం లేదు మండలం లోని డిఎల్ పురం సముద్ర తీరంలో ఏపీఐఐసీ భూములు నుంచి అక్రమ ఇసుక రవాణా పెద్ద ఎత్తున జరుగుతున ్నట్లు నాలుగు రోజుల క్రితం రెండు ట్రిప్పర్లు పట్టుకొని జరిమానా విధించి రెండు రోజులు కాకముందే మంగళవారం తెల్లవా రుజామున అక్రమ ఇసుక రవాణా దారులు నిబంధనలును పక్కనపెట్టి మరోసారి దోపిడికి పాల్పడ్డారు ఈ అక్రమ సముద్రపు ఇసుక రవాణాపై పత్రికల్లో గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున కథనాలు ప్రచురణ అవుతున్న విషయం కూడా తెలిసినదే..! అయినప్పటికీ ఇసుక తిన్నెల్లో అక్రమంగా తవ్వకాలు జరిపి పెద్ద పెద్ద ట్రిప్పర్లలో సుమారు 100 టన్నులు ఇసుకను తరలించకుపోతున్నట్లు సీఐ కే కుమార్ స్వామికి అందిన సమాచారం మేరకు ఎస్ఐ సన్నీబాబు డిఎల్‌పురంలో నిఘా పట్టుకున్నారు. ఈ మేరకు సీఐ కుమార్‌స్వామి స్థానిక విలేకరులకు వివరాలు తెలిపారు. ఏపీ 39టిఎన్ 0830, ఏపీ39యుజీ 644 నెంబర్లు కలిగిన రెండు ట్రిప్పర్ లారీలకు ఏపీ 05సి 6162 నెంబర్ గల జెసిబితో ఆన్లోడ్ చేసి వెళ్తుండగా ట్రిప్పర్లు జెసిబి లను పట్టుకున్నామని సీఐ కుమారస్వామి ఆద్వర్యంలో ఎస్ఐ సన్నీ బాబు స్ధానిక విలేకరులకు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ టిప్పర్ లారీలుపై కేసు నమోదు చేసామని అందుకు సంబంధించి జరిమానా నక్కపల్లి తహాశీల్దార్ అంబేద్కర్ విధించినట్లు సిఐ కుమారస్వామి తెలిపారు.

# ఏయూ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్‌గా ఆచార్య టివి కృష్ణ నియామకం

విశాఖపట్నం, ఆగస్టు 28,ప్రభాతవార్త

ప్రతిష్టత్మకమైన ఆంధ్రాయూనివర్సిటీ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్‌గా ఆచార్య టివి కృష్ణ నియమితులు అయిన సందర్భంగా వారికి అభినందనలు, శుభాకాంక్షలను విశాఖ మాదిగ సంఘం నాయకులు కొప్పుల వెంకటరావు, గోటువాడ నరసింగరావు, పెద్దాడ చలపతి, డాక్టర్ ఆశా కిరణ్, మాది ఉద్యోగులు సంఘం నాయకులు అత్తోట రవికుమార్ గంట్యాడ చలం పంపూర్ణం దానమయ్య తదితరులు తెలిపారు.



# పరువునష్టం కేసులో లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్

## 29న విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు -ప్రముఖ దినపత్రికలో అసత్య కథనంపై లోకేష్ న్యాయపోరాటం

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఒకప్రముఖ దినపత్రికపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 29న జరగనున్న క్రాస్ ఎగ్జామి నేషన్‌కి మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. 2019అక్టోబర్ 22న దినపత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ స్టోరీ ప్రచురించారు. అవాస్తవాలతో ఉద్దేశ పూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈస్టోరీ వేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని ఆ పత్రికకు పంపించారు. ఎటువంటి వివరణ వేయకపోడం నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తానువిశాఖలో ఉన్నానని ప్రచరించిన తేదీల్లో తాను అసలు విశాఖలోనే లేనని ఖండించారు. ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిధులకు చేసిన అతిధి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అ ంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్టులో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు తాను స్వీకరించలేదని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో చాలా రోజులుగా వాయిదాలు పడిన ఈ కేసు మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జాబినేషన్‌తో మళ్లీ మొదలు అవుతోంది.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

## జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, సూపరింటెండెంట్ డాక్టర్ వీ.మీనాక్షి



విశాఖపట్నం ఆగస్టు 28, ప్రభాతవార

39వ జాతీయ నేత్ర దాన పక్షోత్స వాలలో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ తోపాటు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ,సూపరిటెండెంట్ డాక్టర్ వీ.మీనాక్షి ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానం ఆవశ్యకత అవగాహన కార్యక్రమాన్ని ఆల్‌ఇండియా రేడియోలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల కార్నియా కన్సల్టెంట్ డాక్టర్ మోహన ప్రీతి మాట్లాడుతూ నేత్ర దానం అంటే ఏమిటీ ఎవరికి నేత్ర దానం చెయొచ్చు ఎవరెవరు నేత్ర దానం చేయొచ్చు ఎలా చెయ్యాలి, ఎప్పుడు చెయ్యాలి అనే విషయాలమీద మాట్లాడుతూ దీంతో ఆల్ ఇండియా రేడియో ప్రతినిధి దిలీప్ సామాన్య ప్రజలకు వచ్చే అనేక సందేహాలను డాక్టర్ అడిగి శ్రోతలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమం రేడియోలో శుక్రవారం ఉదయం 7.15 గంటలకు ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో భాగంగా ప్రసారం చేయబడుతుంది ఈ కార్యక్రమానికి శ్రోత లందరూ విని నేత్రదానం పైన అవగాహన పెంచుకుంటారని కోరారు. అనంతరం జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వీ.మీనాక్షి ఆధ్వర్యంలో బుధవారం ద్వారక బస్‌స్టాండ్‌లో ప్రయాణికులకు నేత్ర దానం ఆవశ్యకత పెంచేలా వారికి కర పత్రాలు పంచి నేత్ర దానం ఎప్పుడు చేయ్యాలి ఎలా చెయ్యాలో తెలిపారు. ఐడొనేషన్ కౌన్సిలర్ పూర్ణిమ సుజాత, ఇతర టీచర్స్ పాల్గోన్నారు.

# మాజీ ఎంపీ ఎంవివికి ఛాలెంజ్ విసిరిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

7వ పేజీ తరువాయి

రాజకీయాలు చేయమని పిలుస్తున్న అని సవాల్ విసిరారు. ప్రజల కష్ట సుఖాలలో ఉన్నవారే నిజమైన నాయకులుగా కీర్తించబడతారు. ఒకసారి ఓటమికే నిరుత్సాహపడటం ఎంతవరకు సబబు అని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై పోరాటం చేయాలని హితవు పలికారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడే పార్టీ జెండా మోయాలి అని పార్టీ అధికారం ఉన్నప్పుడు చాలా వరకు దోచుకున్నావు అని విమర్శించారు. యూనివర్సిటీలో అనేక అక్రమాలు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు అనేక ఇబ్బందులు గురి చేశారు అని అన్నారు. చట్టం నుంచి మాజీ వీసీకి శిక్ష తప్పదు అని ఎక్కడ నిరంకుశంగా వ్యవహరించాడో అక్కడ అరెస్టుతోనే చర్యలు ప్రారంభం అవుతాయిని హెచ్చరించారు.



# అగ్ని ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ఆరిలోవ, ఆగస్టు 28, ప్రభాతవార్త

స్ధానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి వృద్ధురాలు మృతిచెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా బుధవారం రాత్రి కరెం టు పోవడంతో సియ్యాద్రి చెల్లయమ్మ అనే వృద్ధురాలు కొవ్వొత్తు వెలిగిస్తూ ఇం ట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఇంట్లో ఒక్కసారిగా మంటలు వ్యా పించడంతో ఆమె అక్కడికక్కడే సజీవదహణం అయింది. మంటలు ఆర్పేం దుకు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశా రు. మృతురాలు తన షాపులో పెట్రోలు విక్రయిస్తూ ఉండేదని, ఇంట్లో పెట్రోలు నిల్వ ఉండడంతో ప్రమాదం చోటుచేసుకుందని చుట్టు ప్రక్కల వాసులు నుండి సమాచారం. విషయం తెలుసుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్ధలానికి చేరుకొని మృతదేహాన్ని పొస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసుసిఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి నారా లోకేష్ దృష్టి సారిస్తే ఏయూకి పూర్వవైభవం



విశాఖపట్నం ఆగస్టు 28, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో పరిపాలనా రాజధాని అవుతుందనే ఉద్దేశ్యంతో ఇన్సైడ్ ట్రేడింగ్ పేరుతో ఇష్టానుసారంగా భూములను కొట్టేసారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఇదే విషయమై ఆయన భీమిలోని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా భీమిలీ ప్రాంతంలో వైసిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా పనిచేసిన వి.విజయసాయిరెడ్డి దారుణంగా భూములను కొట్టేసారంటే పది రూపాయలు విలువచేసే భూములను కేవలం మూడు రూపాయలకే లాక్కున్నారని విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందనే ఉద్దేశ్యంతో ఇన్సైడ్ ట్రేడింగ్ కుపాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితులలో మంత్రి నారా లోకేష్ స్పందించి భీమిలీ ప్రాంతంలో ఒక సభ ఏర్పాటుచేసి వైసీపీ అరాచకాలకు గురైన అనేక మంది బాధితులు ముందుకు వస్తారన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాడ్ చేసారు. ఏయూలో మాజీ విసి ప్రసాద్ రెడ్డి హయంలో తీసుకున్న అన్ని నిర్ణయాలపై సమీక్ష జరపాలని తగిన అర్హతులు లేకుండా బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్లను సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ప్రసాద్ రెడ్డి హయంలో ప్రధానం చేసిన పీహెచ్డీలు పైన కూడా విచారణకు మంత్రి లోకేష్ ఆదేశించి ప్రసాద్‌రెడ్డిని అరెస్ట్ చేయించాలని కోరారు.

# నేడు తెలుగు భాషా దినోత్సవం



## -జాతికి భాషే ఒక తూనిక రాయి -ప్రముఖ కవి కత్తి పద్మారావు

మధురవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త

భాష ఒక సామాజిక జీవన ప్రతిఫలం మనిషి గుంపుగా గణంగా గమనంగా మారుతూ వెళ్ళినంత కాలం భాష ఒక సజీవ ప్రవాహంగా మనిషిని పునరుజ్జీవింప చేస్తూనే వుంటుంది. జాతికి భాషే ఒక తూనిక రాయి ప్రముఖ కవి కత్తి పద్మారావు మాటలు భాష ఔనత్యాన్ని మన కర్తవ్యాన్ని యిట్టే చాటుతాయి. తెలుగు భాష గొప్పతనాన్ని కవులు రచ యితలు తెలుగు మాతృభాషకాని తెలుగును వర్ణించిన తీరు గమనార్హం. తెలుగు వాడిగా పుట్టడం తెలుగును మాట్లాడే అదృష్టం కలగడం ఒక వరం దీనికి మనమందరం సమాయత్తమైతే సగం సాధించనట్లే జై తెలుగు తల్లి అంటూచేయెత్తి జై కొట్టగలం అని ఎంఎ, ఎంఈడీఏపీ ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఆంగ్ల అధ్యాపకులు పొలమరశెట్టి నిర్మలరాజు తెలిపారు.

# ఆన్లైన్ గేమ్ పై ఐఐఎమ్ బెంగళూరు ఎస్సీ జైన్ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్ నివేదిక

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్‌ల పరిధశోధకులు ఇటీవల ఒకసంయుక్త నివేదికను ప్రచురించారు. ఇది ఫాంటసీక్రీడా పోటీలో విజయాన్ని నిర్ణయంచడంలో వినియోగదారు నైపుణ్యం మొక్క ప్రభావం అదృష్టం కంటే గణనీయంగా ఎక్కువడా ఉంటుందని నిష్పాక్షికంగా నిర్ధారించింది విధాన రూపకల్పన కోసం నిర్ణయాత్మక సహకార వ్యవస్థ రోజువారీ ఫాంటసీ క్రీడలలో నైపుణ్యం అదృష్టాన్ని లెక్కిండయం అనే శీర్షికతో రూపొందించబడిన అధ్యయనం ఏదైనా గేమ్ నైపుణ్యం లేదా అదృష్టంతో కూడిన ఆట కాదా అని అనుభావిక సాక్ష్యం ద్వారా గుర్తించడానికి డేటా ఆధారిత విధానాన్ని ప్రతిపాధిస్తుంది ప్రొ.యూ.దినేషకుమార్ రచించిన ఈ రెండువ పేపర్ ఆన్‌లైన్ గేమ్‌లు గణాంక అంశాలను అధ్యయనం చేయడంపై దృష్టా సారించింది. పోటీదారు గమనించిన, గమనించిన లక్షణాలను అధ్యయనం చేస్తుంది. నైపుణ్యం ఇతర లక్షణాల కోసం పరీక్ష చేస్తుంది. దీనిని డేటా లభ్యతకులోబడి ఇతర గేమ్‌లకు వర్తింప చేయవచ్చు అధ్యయనంలో ప్రతిపాదించబడిన ఫ్రేమ్‌వర్క్ నైపుణ్యం అదృష్టంపై కొనసాగు తున్న చర్చను పరిష్కరించడానికి విధాన రూపకర్తలు, సైన్స్ ఆధారిత, పరిమాణాత్మక విధానాన్ని అనుసరించడంలో సహాయపడుతుంది.

# సూపర్‌డాట్ మనీ ఎన్‌పిసిఐ, యూఎస్‌ఎఫ్బీ యుపిఐ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్

ఆరిలోవ, ఆగస్టు 28, ప్రభాతవార్త

క్రెడిట్ ఫస్ట్ యూపీఐ ఫ్లాట్‌ఫారమ్ సూపర్‌డాట్ మనీ ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ భాగస్వామ్యంతో తన సహ బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ సూపర్ కార్డ్‌ను ఆవిష్కరించింది. క్రెడిట్ కార్డ్ సూపర్ మనీ యొక్క స్కాన్ అండ్ పే ఫీచర్‌ని ఉపయోగించి సాధారణ వ్యాపారి చెల్లింపులు అలాగే యూపీఐ లావాదేవీలకు మద్దతు ఇస్తుంది. యూపీఐ ఇంటిగ్రేషన్ భారతదేశంలో క్రెడిట్ కార్ట్‌ల స్వీకరణను గణనీయంగా పెంచిన సమయంలో ఈ ప్రకటన వచ్చి ంది. ఇటీవల నివేదికల ప్రకారం, దాదాపు 30శాతం కొత్త క్రెడిట్ కార్డ్‌లు ఇప్పుడు రూపే నెట్‌వర్క్‌లో జారీ చేయబడుతున్నాయి. పరిశ్రమలో మొదటగా, సూపర్ డాట్ మనీ వినియోగదారులు రూ 100 నుంచి రూ. 10 లక్షల. ఈ విస్తృత శ్రేణి అన్ని విభాగాలలోని కస్టమర్‌లను క్రెడిట్ అన్ యూపీఐ ఎకోసిస్టమ్‌లో పాల్గొనడానికి అనుమతిస్తుంది. డిపాజిట్ మరింత ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది, వినియోగదారులు వారి క్రెడిట్ ప్రొఫైల్‌ను రూపొందించడానికి అనుమతించే ద్వంద్వ ప్రయోజనాన్ని అందజేస్తుంది, వారి నిధులు కూడా ఆకరషణీయమైన రాబడిని పొందుతాయి, కార్డ్ హోల్డర్లు సూపర్ కార్డ్‌ల రివార్డ్ ప్రోగ్రామ్ సజావుగా నమోదు చేయబడతారు. కార్డ్ హోల్డర్లు సూపర్ యూపీఐకి జీవితకాల యాక్సెస్‌ను పొందుతారు, మింత్రా, క్లియర్ ట్రిప్, ఫ్లిప్కార్ట్ లావాదేవీలపై తగ్గింపుతో పాటూ అర్హత ఉన్న అన్ని లావాదేవీలపై వినియోగదారులు 0.5శాతం క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందవచ్చు.

# ఆస్తులు 3లక్షల కోట్లు దాటినట్లు వెల్లడించిన ఐసిఐసిఐప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ తమ న్విహణలో ఆస్తులు ఆసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ పరంగా రూ.3లక్షల కోట్లను దాటె ఒక ముఖ్యమైన మైలు రాయిని సాధించింది. జూలై 31నాటికి కంపెనీ ఏయూఎం రూ.314లక్షల కోట్లుగా ఉందని ఎండిసీఈఓ అనుప్‌బాగ్చి మాట్లాడుతూ నిర్వహణలో ఉన్న ఆస్తుల పరంగా లక్షల కోట్ల మైలురాయిని దాటినందకు సంతోషిస్తున్నాము కస్టమర్‌లు ఇచ్చే ప్రాధాన్యతను, దీర్ఘకాలిక ఆర్ధిక లక్ష్యాలను సాదించడానికి తోడ్పాటు అందిస్తామనే మాపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తుంది. వినియెగదారులుతమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడానికి మాపై ఆధారపడుతున్నారు. మాకస్టమర్ల పొదుపు ట్రస్టీలు సంరక్షకులుగా వ్యవహరిస్తాము కఠినమైన పెట్టుబడి తత్వశాస్త్రం రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌ను అందుబాటులో ఉంచాము. ఈ విధానం కంపెనీని ప్రారంబించినప్పటి నుంచి, మార్కెట్ చక్రాల అంతటా ఎటువంటి నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తులను కలిగి లేవని నిర్ధారిస్తుంది అని అన్నారు.

# బెస్పోక్ ఏఐ వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసిన సామ్‌సింగ్

ఆరిలోవ, ఆగస్టు 28, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ కొత్త శ్రేణి 10 పెద్ద-పరిమాణ, ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసింది. ఏఐ-ఆధారిత లైనప్ భారతీయ వినియోగదారులకు లాండ్రీ సంరక్షణలో కొత్త శకానికి వాగ్దానం చేస్తుంది. సహజమైన ఏఐ లక్షణాల ద్వారా లాండ్రీని సరళమైన పనిగా మారుస్తుంది. కొత్త, పెద్ద వాషింగ్ మెషీన్లు 12 కేజీల ఆదర్శ పరిమాణంలో వస్తాయి, భారతీయ వినియోగదారులను ఒకేసారి పెద్ద లోడ్‌లను ఉతకటానికి వీలు కల్పిస్తుంది. దుప్పట్లు, కర్టెన్లు, చీరలు వంటి పెద్ద వస్తువులకు వాటిని ఆదర్శంగా మారుస్తుంది. సామ్‌సంగ్ ఇండియా యొక్క కొత్త 12 కేజీల ఏఐ వాషింగ్ మెషీన్‌ల శ్రేణి రూ. 52990 వద్ద ప్రారంభమవుతుంది. కొత్త ఆధునిక వాషింగ్ మెషీన్‌లు ఫ్లాట్ గ్లాస్ డోర్ వంటి బెస్పోక్ డిజైన్, ఏఐ వాష్, ఏఐ ఎనర్జీమోడ్, ఏఐ కంట్రోల్ ఏఐ ఎరోబబుల్ వంటి ఆధునాతన ఏఐ ఫీచర్‌లతో వస్తాయి. ఈ సందర్భంగా సామ్‌సంగ్ ఇండియా డిజిటల్ ఉపకరణాల డైరెక్టర్ సౌరభ్ బైశాఖియా మాట్లాడుతూ విద్యుత్ సమయాన్ని ఆదా చేస్తూ, కనీస ప్రయత్నంతో అత్యుత్తమ శ్రేణి వాష్ పనితీరును అందించే కొత్త-యుగం డిజిటల్ ఉపకరణాల కోసం భారతీయ వినియోగదారులు చూస్తున్నారని, మా కొత్త 12 కేజీల ఏఐ శక్తితో పనిచేసే వాషింగ్ మెషీన్లు వినియోగదారులను ఒకేసారి పెద్ద లాండ్రీ లోడ్‌లను ఉతకడానికి వీలు కల్పిస్తాయన్నారు. సామర్థ్యం గల వాషింగ్ మెషీన్ విభాగంలో ముందంజలో ఉన్నామని తెలిపారు.

# ఘనంగా తెలుగుషాదీ.కామ్ పదేళ్ల వేడుక

విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి కోసం అతిపెద్ద మ్యాచ్‌మేకింగ్ ఫ్లాట్‌ఫారమ్‌లలో ఒకటి తెలుగుషాదీ కామ్. షాదీ కామ్ గ్రూప్ కు చెందిన ఈసంస్థ తమ 10వ వర్షికోత్స వాన్ని జరుపుకుంటుంది ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తమ గ్రాండ్ షాదీ ఉత్సవం పోటిని ప్రకటించింద. 14అక్టోబరు ముగియనున్న రెండు నెలల వేడుక ఒక అదృష్టవంతులైన విజేతకు అత్యుత్తమ వివాహ బహుమతిని గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది. స్టార్ పవర్‌ను జోడిస్తూ షాదీ.కామ్ ఒక టివిసిని , డిజిటల్ యాడ్ ఫిల్మ్‌ను ఆవిష్కరించింది. నటి సిరి హనుమంతు నటించిన ఈ చిత్రాలు పోటీ సారాంశాన్ని అద్భుతంగా ఒడిసి పడతాయి ఈ పోటీలో పాల్గొనడానికి నియమాలు చాలా సరళంగా ఉంటాయి. డైరెక్టర్ మనీష్ ఎం మాట్లాడుతూ తెలుగుషాదీ.కామ్ బ్రాండ్‌కు దేశంలోనే ఒక సమగ్ర మార్కెట్ ఈకార్యక్రమం ఉద్దేశించబడింది. యూజర్లు కలల భాగస్వామికి కనుగొనడాన్ని సులభతరం చేయడాన్ని మేము అధిగమించాలను కోవడంతో పాటుగా తమ కలల వివాహాన్ని చేసుకునేలా చేస్తున్నాము అని అన్నారు.


ఇండియన్ బ్యాంక్ / इंडियन बैंक — మాధవధార బ్రాంచ్
హెచ్‌ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

(Appendix IV) స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): మెస్సర్స్ బి.వి.ఆర్. ఇంజినీరింగ్ & కో, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: శ్రీ బి. విజయ కుమార్ రెడ్డి & శ్రీమతి బి. రాజేశ్వరి**, డి.నెం.3-55/2, పురుషోత్తపురం, సుజాత నగర్ పోస్ట్, పెందుర్తి, విశాఖపట్నం. **2. శ్రీ బోరా విజయ కుమార్ రెడ్డి**, తండ్రి : బోరా రుషికేశవ రెడ్డి, డి.నెం.3-55/2, పురుషోత్తపురం, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531173. **3. శ్రీమతి బోరా రాజేశ్వరి**, భర్త: బోరా విజయకుమార్ రెడ్డి, డి.నెం.3-55/2, పురుషోత్తపురం, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531173. **4. శ్రీమతి దల్లి సోమేశ్వరి (హామీదారు)** భర్త : దాలి కామేశ్వరరావు, డి.నెం.3-55/2, పురుషోత్తపురం, మహతి పబ్లిక్ స్కూల్ దగ్గర, విశాఖపట్నం, పెందుర్తి, సుజాత నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530051. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.31,62,949/-** (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.23-08-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.22.08.2024** నాటికి **రూ.28,24,951/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.23-08-2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, జీవిఎమ్‌సి పరిధి, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, కృష్ణరాయపురం గ్రామం యొక్క సర్వే నెం.29/5, పురుషోత్తపట్నం, శ్రీ సాయి వసంత్ నగర్ వద్ద పట్టా నెం.65లోని ప్లాట్ నెం.1 విస్తీర్ణం 386.66 చ॥గు॥ల మొత్తంలో 196.66 చ॥గు॥లు లేదా 164.33 చ॥మీ॥ల తూర్పు భాగం స్థలం విస్తీర్ణం అందు డి.నెం.3-55/2తో, క్రింది మరియు మొదటి అంతస్తులతో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** పిల్లల అప్పలనాయుడు గారి ఆస్తి, **పడమర :** భల్లమూడి వెంకట శ్రీనివాస మూర్తి గారికి అమ్మిన ఈ ప్లాట్ నెం.1లోని మిగిలిన స్థల భాగం, **ఉత్తరం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** పిల్లల అప్పలనాయుడు గారి ఆస్తి.

తేది : 23-08-2024
ప్రదేశం : మాధవధార

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



ignou THE PEOPLE'S UNIVERSITY
**Indira Gandhi National Open University (IGNOU)**
Regional Centre, Visakhapatnam
II Floor, VMRDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam.
Ph: 0891-2511200. email: rcvisakhapatnam@ignou.ac.in
website: www.ignou.ac.in / www.rcvishakhapatnam.ignou.ac.in

**TENDER NOTICE FOR HIRING OFFICE SPACE ON LEASE**

Regional Centre Visakhapatnam of **Indira Gandhi National Open University (IGNOU- A Central University) requires 3000 square feet** of covered area, preferably at ground floor or ground and first floor or spread over a maximum of two consecutive floors within a single premises or independent building, with ample reserved parking for office space. The building should be within a radius of 5 KMs from Visakhapatnam RTC Complex/Railway station/Collector Office and shall be complete in all respect and ready to move in. The tenderer should possess all the legal documents of building offered. The initial lease period shall be 5 years which may be renewed for such other periods on mutual consent.

For detailed instructions, terms and conditions etc, please read the tender documents which are available at **www.ignou.ac.in** or **http://rcvishakhapatnam.ignou.ac.in/** or obtain the same from above address. Interested parties who fulfil the terms and conditions and requirement, may submit the quotation with necessary documents as per tender requirement so as to reach the Regional Director at above address on or before **03.00. PM on 11.09.2024.**

**Regional Director**



నగరానికి చేరుకున్న సందర్భంగా మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు - విశాఖపట్నం, ప్రభాతవార్త

## బ్లడ్ స్టెమ్ సెల్ దోనర్‌గా ఎంపి శ్రీభరత్

- గీతం వైద్యకళాశాలలో కార్యక్రమం
- విశేష పాత్ర పోషిస్తున్న ధాత్రి సంస్థ
- పాల్గొన్న అంతర్జాతీయ క్రికెటర్ కెఎస్ భరత్



6లో



## రోడ్ల విస్తరణకు ..
# సహకరించండి

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

- విమానాశ్రయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న కూటమి శ్రేణులు
- నేడు 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు
- ప్రముఖ దినపత్రికలో అసత్య కథనంపై న్యాయపోరాటం





5లో

# వీర మహిళలతో వంశీకృష్ణ సమావేశం



విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

నగర జనసేన పార్టీ కార్యాలయంలో జివిఎంసీ పరిధిలో గల అన్ని వార్డులలో వీర మహిళలతో జనసేన పార్టీ నగర అధ్యక్షులు , దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ బలోపేతానికి కావాల్సిన సూచనలు సలహాలు వీర మహిళలను అడిగి తెలుసుకున్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు వుంటుందన్నారు. త్వరలో అన్ని కమిటీలతో పాటు సిటీ మహిళా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నో త్యాగాలు చేసిన వీర మహిళలను అభినందించారు. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిలు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ మహిళా నాయకులు వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏయు కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్‌గా ఆచార్య టివి కృష్ణ



6లో






## మాజీ ఎంపీ ఎంవివికి
# ఛాలెంజ్

- విసిరిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ
- ఒక్కసారి ఓటమికే పారిపోవడం కాదు... వచ్చి నిలబడి పోరాడు
- రాజకీయాలు అంటే గెలుపే కాదు ... ఓటమీ వుంటుంది



విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

వైసిపి నేత, మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణకు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ బుధవారం ఛాలెంజ్ విసిరారు. ఈ సవాల్‌లో ఎమ్మెల్యే ఎంవివిను తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారి ఓటమికే పారిపోవడం కాదు ... వచ్చి నిలబడి - మిగతా 6లో

# ఆగని ఇసుక అక్రమ రవాణా

- జరిమానా విధించిన తహసీల్దార్



6లో




## సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 28, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి వ్యాధులు అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అరుకు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం వైద్య సిబ్బందిని సూచించారు. మండలంలోని కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సందర్శించి గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారితో అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 28, ప్రభాతవార్త



అల్లూ రిసీతారా మరాజు జిల్లా దుంబ్రిగుడ మండలం రంగిలిసింగి పంచాయతీ కింజేరు గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరం లో .కుజ్జ భంగి. బెడ్డ గుడ.కేంజేరు.కూడా బీరు. రంగిలిసింగి. గ్రామ లకు చెందిన సుమారు150మంది ని డాక్టర్. ి.రాంబాబు.గారు రక్తపరిక్ష. దగ్గు.జ్వరాలు .చర్మవ్యాధులతో బాధ పడుతున్న రోగులకు ఇంజక్షన్.సి లన్ బాటిల్.మందులు పంపిణీ చేసి వైద్యసేవలు అందించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది.గిరిజన సంఘం నాయకులు. పి.మోహన్ దాస్ పి.డొంబు. కె.దాసు.వి.కేశవరావు. తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలి

### విద్యుత్ అమర వీరుల కు నివాళి అర్పించిన సిపిఎం

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.పాడేరు సి.పి.ఎం పార్టీ కార్యాలయం లో విద్యుత్ అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందర రావు, జిల్లా నాయకులు పి.బాల్ దేవ్,ఎస్.ధర్మాన పడల్, చిన్నారావు, సింహాద్రి తదితరుల పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, ఆగస్టు, 28, ప్రభాతవార్త



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆన్ లైన్ లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా మన జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒక కళాశాల నుండి ఎంతమంది విద్యార్థులైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏ కళాశాల నుండైనా విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ముందుగా కళాశాల పేరు https://www.rbi90quiz.in/ నందు రిజిస్టర్ కాబడినది, లేనిది చూసుకోవాలని, లేని యెడల రిజిస్టర్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఒక టీమ్ గా ఏర్పడి క్విజ్ పోటీలలో రిజిస్టర్ చేసుకోవాలని, టీమ్ నందు కనీసం ఇద్దరు విద్యార్థులు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. స్టేట్ రౌండ్‌లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష 50 వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలని తెలిపారు. జోనల్ రౌండ్ లో ప్రథమ బహుమతి ఐదు లక్షలు, ద్వితీయ బహుమతి నాలుగు లక్షలు, తృతీయ బహుమతి మూడు లక్షలని తెలిపారు. అలాగే నేషనల్ ఫైనల్ రౌండ్ లో ప్రథమ బహుమతి పది లక్షలు, ద్వితీయ బహుమతి ఎనిమిది లక్షలు, తృతీయ బహుమతి ఆరు లక్షలని తెలిపారు. అనకాపల్లి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ లను సెప్టెంబర్ 17వ తేదీ లోపు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుమును చెల్లించిన అవసరం లేదని పూర్తి ఉచితమని తెలుపుతూ, ఈ అవకాశాన్ని డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

## ఉక్కు కర్మాగారాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది

### త్వరలో రూ.1500 కోట్లు మంజూరు : గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్

గాజువాక, ఆగస్టు, 28, ప్రభాతవార్త



కుర్మన్నపాలెం కూడలిలో ఉక్కు కర్మాగార పోరాట కమిటీ టిఎన్.టియుసి నాయకులు విల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో 1294వ రోజు బుధవారం నిరసన కార్యక్రమం జరిగింది. కూటమి నాయకులు బిజెపి తరపున కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జనసేన తరపున గంధం వెంకట్రావు పాల్గొన్నారు. నరసింగరావు మాట్లాడుతూ గతంలో అప్పటి ప్రధాని వాజపయి ఎన్.డి.ఏ ప్రభుత్వం 1333 కోట్లు ఆర్థిక సాయం చేసి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకుందని గుర్తు చేసారు. అదే విధంగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఇటీవలె ఓఎమ్.డిసి ఒడిస్సా నుంచి,ఆంధ్ర రాష్ట్రం ప్రభుత్వం నుంచి గనులు కేటాయించారని గుర్తుచేసారు. ఐవోసియల్ ఆర్.ఐఎన్.ఎల్ మధ్య గ్రీజు,ఆయిల్ సరఫరాకి మరో ఐదు సంవత్సరాల ఒప్పందం ఎం.ఓ.యు జరిగిందని అన్నారు. కేంద్రం తరపున మరో రెండు వారాల్లో పదిహేను వందల కోట్లు సమకూరనున్నట్లు తెలిపారు. గంధం వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాని మోదీకి,రాష్ట్ర సి. యం. చంద్రబాబుకి,స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. విల్లా రామ్మోహన్ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని లాభాల బాటలోకి తీసుకుని వస్తామని ,పూర్వ వైభవం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు.శంకరరావు,ఈగలపాటి యువశ్రీ,ఉగ్ర , బొత్స దిలీప్ పాల్గొన్నారు

## కిశోర బాలికలకు శిక్షణ

రాజవొమ్మంగి ఆగస్టు 28 ప్రభాతవార్త



కిశోర బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుణలత ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పౌష్టికాహారం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత, గ్రుహహింసలు వరకూ ఆమె విద్య, భారతీయ న్యాయ సంహిత చట్టాలు, మహిళా కేంద్రీకృత శాసనాలు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, పాఠశాల లోపల, బయట ఎలా ఉండాలో అంశాలను సూపర్ వైజర్ వివరించారు. సమస్య వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, చదువు లేకపోతే వచ్చే నష్టాలను అంగన్వాడీ వర్కర్స్ నాటక రూపంలో ప్రదర్శించి వివరించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ అరుణలత, మహిళా పోలీస్ విజయలక్ష్మి, అంగన్వాడీ వర్కర్లు కె.వెంకటలక్ష్మి, సి.హెచ్. కుమారి, ఎన్ లక్ష్మి, పి.లక్ష్మి, కె.సూరకత్నం, సి.హెచ్.వీరలక్ష్మి, ఎర్రయ్యమ్మ, భవాని, రమణి, సత్యవతి, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కుసులు వాడలో మైనింగ్ క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు రద్దు

ఆనందపురం, ఆగస్టు, 28, ప్రభాతవార్త




మండలంలోని కుసులవాడ సర్వే నంబరు 104లో గల చిన్న మెట్ట వద్ద ప్రతిపాదిత క్వారీ నిర్వహణపై ప్రజాభిప్రాయం కోసం బుధవారం నిర్వహించిన సదస్సు రద్దయింది. ఇక్కడ 20 ఎకరాలలో క్వార్ట్జ్, గ్రావెల్, రఫ్ స్టోన్ వెలికి తీయడానికి ఓ ప్రయివేటు సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణానికి సమీపంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సభలో క్వారీ వివరాలను వెల్లడించారు. అందులో కొండ బ్లాస్టింగ్ చేయడంతో పాటు భూగర్భంలోకి తవ్వకాలు జరపడానికి నిర్ణయించారని అందుకు మేము సమ్మతించమని స్థానిక ప్రజలు నిరాకరించారు. కాగా సదస్సును అధికారులు కొనసాగించడానికి ప్రయత్నించగా ప్రజలు అడ్డు తగిలారు. దీంతో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ప్రజలు సదస్సులో పాల్గొన్నారు.

## గింజర్తిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి ఆగస్టు, 28 ప్రభాతవార్త



తంటికొండ సచివాలయపరిధిలో గల గింజర్తి గ్రామంలో బుధవారం రాజవొమ్మంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.సుష్మ పర్యవేక్షణలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎం.ఎల్.హెచ్.పి.లక్ష్మణ్ బి.పి, షుగర్వ్యాధులు సాధారణ వ్యాధులతో ఉన్న 96 మందికి రక్త పరీక్షలను చేసి వ్యాధి నిర్ధారణ అనంతరం మందులిచ్చారు. బాలింతలు, గర్భవతులు, అంగన్వాడీ పిల్లలు, విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. .8 మందికి మలేరియా రాపిడ్ కిట్ టెస్ట్ చేయగా నెగెటివ్ రిపోర్ట్ వచ్చినట్లు తెలిపారు, కార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, రమాబాయి, లక్ష్మయ్య, సన్యాసమ్మ, ఆశ వర్కర్లు కుమారి, అమ్మిరాజు, చెల్లయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోమలు వృద్ధి చెందకుండా అవగాహనా కార్యక్రమాలు చేపట్టండి

### జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, ఆగస్టు, 28, ప్రభాతవార్త



వర్షాకాలం దృష్ట్యా నగరం లో దోమలు వృద్ధి చెందకుండా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 6వ జోన్ గాజువాక పరిధిలోని 79వ వార్డు గల్లవానిపాలెం లోని నీటిగుంటల్లో దోమలు వృద్ధి చెందకుండా డ్రోన్ల సహకారంతో ఎంఎల్ ఆయిల్ పిచికారి చేయు విధానాన్ని పరిశీలించారు. వార్డులో వ్యర్థాలు అధికంగా ఉన్నందున వ్యర్థాలను తడి, పొడి వ్యర్థాలుగా విభజించి క్లాప్ వాహనాలకు అందించే విధంగా కాలనీ వాసులకు అవగాహనను కల్పించే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడును ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా, అందంగా తీర్చుదిద్దుకునే బాధ్యత నగర ప్రజలపై ఉందని ప్రజలకు అవగాహన పరచాలన్నారు.ఈ పర్యటనలో మలేరియా ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్ స్పెక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గంగవరంలో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం

రంపచోడవరం ఆగస్టు, 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా గంగవరం మండల కేంద్రంలో పాస్టర్స్ అసోసియేషన్ తరపున రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి, విజయభాస్కర్ దంపతులను సన్మానించారు. పూల మాలలు వేసి సాలు వాలను కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, గంగవరం మండల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఆగస్టు, 28, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు చెప్పారు. 33/11 కేవీ పరదేశీపాలెం సబ్ స్టేషన్, 11 కేవీ బోయపాలెం ఇండస్ట్రియల్, 11 కేవి కే.కే.పాలెం, 11 కేవి పరదేశిపాలెం సబ్ స్టేషన్‌లో లైన్లలో మరమ్మతు పనులు చేయు నిమిత్తం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చెప్పారు. ఆ కారణంగా బోయపాలెం,గంబీరం, కొత్త కల్లివానిపాలెం, తదితర ప్రాంతాలకు గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ అంతరాయము కలుగుతుందని పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా చెప్పారు.

## పల్లి నల్లనయ్యను అభినందించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు, 28, ప్రభాతవార్త



పల్లి నల్లనయ్య రచించిన గేయాలు, రచనలు విశాఖ నగర ప్రజల అవగాహనకు, జీవీఎంసీ శ్రేయస్సుకు ఎంతో దోహదపడ్డాయని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు . ఇటీవల విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బదిలీ జరిగిన పల్లి నల్లనయ్యను మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సెక్రటరీ విధుల నుండి విడుదల చేస్తూ జీవీఎంసీ కమిషనర్ మంగళవారం ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా పల్లి నల్లనయ్య జీవీఎంసీ ఇతివృత్తంపై రచించిన పది గేయాలను నగరానికి చెందిన శ్రీ మాత స్టూడియోస్ అధినేతలు, భిన్నాల నరసింహా మూర్తి, పల్లి నాగభూషణరావు నిర్మించి తయారుచేసిన సిడి ను జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ పాటలు జీవీఎంసీ శ్రేయస్సుకు, ప్రజా అవగాహనకు ఎంతో ఉపయోగపడతాయని, నల్లనయ్య రచించిన గేయాలు అందర్నీ ఆకట్టు కుంటున్నాయని, సమాజ హితంగా ఉన్నాయని, వీటిని తయారుచేసిన నల్లనయ్య బృందాన్ని కమిషనర్ అభినందించి ప్రశంసించారు

## ఘనంగా జనసేన నేత బోడపాటి శివ దత్తు జన్మదిన వేడుక...

నక్కపల్లి, ఆగస్టు, 28, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివ దత్తు జన్మదిన వేడుకలు అభిమానులు కార్యకర్తలు నాయకులు నడుమ మంగళవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తల మధ్య శివ దత్తు కేక్ కట్ చేసిన అనంతరం పలువురు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కోన తాతారావు, కుమార్ రాజు, తోట నగేష్ లతోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,కొప్పిశెట్టి బుజ్జి ,ఆకేటి గోవిందరావు, కురుందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు ,విలియం కేరి, చింతకాయల రాంబాబు, పిక్కి స్వామి, సేనాపతి బాబురావు, నక్కపల్లి రాజు లతోపాటు పెద్ద ఎత్తున పాయకరావుపేట నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు ఉన్నారు.

## బేస్‌లైన్ పరీక్షల ద్వారా విద్యార్థుల లోపాలు సరిదిద్దండి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

### కోట్లగరువు పాఠశాల భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే:

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల్లో వారిలో ఉన్న లోపాలను గుర్తుంచి సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాడేరు మండలం కోట్ల గరువు గ్రామంలో రూ.5 లక్షలతో పునర్నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజుతో కలిసి కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగో పాఠశాలలకు భవనాలు లేని పరిస్థితులు ఉన్నాయని, వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ గ్రామంలో పాడైపోయిన పాఠశాల భవనాన్ని పునర్ నిర్మించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాలలో పాఠశాలలకు ఒక వాలంటీర్ కు అప్పగించి ఉపాధ్యాయులు గైర్హాజరు అవుతున్నారని అయన ఆరోపించారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెప్తూ కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీపీ, సర్పంచులు సంతకాలు చేసిన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీపీ ఎస్ .రత్నకుమారి, ఎంపీడీవో సాయి నవీన్, ఎం ఈ ఓ సరస్వతి, సర్పంచ్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణా టీకాలు

నక్కపల్లి, ఆగస్టు, 28, ప్రభాతవార్త



జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామంలో పశువులకు వ్యాధి నివారణా టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి,ఇతర వ్యాధులు సోకకుండా పశువైద్యాధికారి డాక్టర్ ఆర్. కృపావతి ఆధ్వర్యంలో అనేక పశువులకు టీకాలు వేశారు. బ్రూ సెల్లోసిస్ వ్యాధి వల్ల పశువుల్లో జ్వరం, బలహీనత, చూడి చివరి దశలో గర్భస్రావం, మేత మేయలేకపోవడం, కీళ్లవాపులు సోకుతాయని చెప్పారు. గాలికుంటువ్యాధి వల్ల పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుందని,పాలు తాగే దూడల మరణాలు సంభవిస్తాయని చెప్పారు. ఈ వ్యాధులు నివారణకు ఎటు వంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్ కృపావతి వివరించారు.

## కొండరెడ్లు గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పి.యం. జన్‌మన్ గ్రామసభలు

రాజవొమ్మంగి ఆగస్టు, 28 ప్రభాతవార్త



గిరిజన కొండరెడ్లు నివసించే గ్రామాల్లో వారికి కావాల్సిన మౌలిక సౌకర్యాలను పి.యం. జన్ మన్ పథకంలో కల్పించాడని ముందుగా గ్రామసభలను నిర్వహించారు. బోయపాడు, తాళ్లపాలెం, కిర్రాబు కాలనీ, కొత్త కింద్ర, మొల్లిమెట్ల గ్రామాల్లో సర్పంచులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి సమస్యలను అధికారులు గుర్తించి నట్లు ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచులు బూసరి సత్యనారాయణ, బొర్రా బొజ్జమ్మ, మిరియాల సత్యవతి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సింగరాజు రామకృష్ణ, గుల్లిపల్లి సింహాద్రప్పడు ఘన నివాళి

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ సింగరాజు రామక్రిష్ణ, గుల్లిపల్లి సింహాద్రప్పడు వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ వర్గానికి చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆంబిడి శ్యాంసుందరం,జిల్లా కార్యదర్శులు బట్టి. చిన్నారావు, శెట్టి. శాంతకుమారి, పాడేరు మండల అధ్యక్షులు కీల్లు. పోతురాజు అలానే జి. మాడుగుల మండల అధ్యక్షులు కోరాబు. రంజాన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సొంబాబు,డీ.. బాబూరావు, పి.బాబూరావు, జె .మనోజ్ కుమార్,ఎస్. రాముర్తి బాకూరు. సుశీల తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బంగ్లామెట్ట ప్రైమరీ స్కూల్‌కి వాటర్ ప్యూరిట్ అందజేత

భీమునిపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త



జీవీఎంసి 1 వ వార్డ్ బంగ్లామెట్ట ప్రైమరీ స్కూల్లో వాటర్ ప్యూరిట్ పనిచేయడంలేదు అనిహెచ్ ఎం రెడ్డిపల్లి అప్పలరాజు 1వ వార్డ్ ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి కి తమ్మిన అశోక్ కు తెలుపగా బంగ్లామెట్ట ప్రైమరీ స్కూల్ కోఆప్టెడ్ మెంబర్ తమ్మిన అశోక్ చొరవతో (నా స్నేహితుడు %ష్ట్ర ఎ% గా వున్న) వేరే స్కూల్లో ఎక్స్ట్రాగా వున్న వాటర్ ప్యూరిట్ ను %ఎ వ శీ% మేడం దివిస్ సురేష్ పర్మిషన్ పరిమి భువనేశ్వరి తీసుకుని బంగ్లామెట్ట ప్రైమరీ స్కూల్ హెచ్ ఎమ్ రెడ్డిపల్లి అప్పలరాజు కు పరిమి భువనేశ్వరి ,తమ్మిన అశోక్, గరే చంద్రమౌళి చేతులు మీదుగా ..అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ షేక్ షర్మిల, పరిమి ప్రీతం ,శేఖర్ ,ప్రభ ,నర్సింగ్ ,ఉపాధ్యాయులు రమేష్ ,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో మెనూ సక్రమంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకంలో మెనూ అమలు సక్రమంగా ఉండాలని, మెనూ ప్రకారమే భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం పాడేరు మండలం అల్లివరం మండల ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొంత సమయం గడిపి వారిలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. మధ్యాహ్నం భోజనం లో అమలు చేసిన మెనూని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆ పాఠశాలలో స్థానికంగా కుయి భాష మాట్లాడే వారు ఉన్నందున ఒక విద్యా వాలంటీర్ని ఏర్పాటు చేసినట్లు తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన బేస్ లైన్ ఎగ్జామ్ ఫలితాలను పరిశీలించిన కలెక్టర్ సిగ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక బోధన అందించాలని, వారిని కూడా మిగిలిన వారితో సమానంగా తీసుకురావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పిల్లలు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలన్నారు. అవసరమైతే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీడీవో సాయి నవీన్, ఎం ఈ ఓ సరస్వతి, పాటశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తుంపాడదిగువ గ్రామాలకు తాగునీరు సరఫరాకు చర్యలు

### ట్యాంక్ ఎత్తు పెంచడానికి ప్రతిపాదనలు: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



పాడేరు మండలం తుంపాడ గ్రామంలో అమృత్ సరోవర్ పథకం కింద నిర్మించిన నీలగెడ్డ చెరువును, ట్యాంకును జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. తుంపాడ దిగువ గ్రామాలకు తాగు నీరు సరఫరాకు గల అవకాశాలను పరిశీలించాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఆచెరువులో పూడిక తీతలు, బండ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కింద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ డ్యాం ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ అడపా సూర్యకాంతం కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ... ప్రతిపాదనలు పంపిస్తే చిన్న, సూక్ష్మ ఇరిగేషన్ కింద మూడు లక్షలు రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాయి నవీన్, సర్పంచ్ ఎ.సూర్యకాంతం, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు సహకరించండి

### స్థానికులతో సమావేశమైన భీమిలి ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త



భీమిలిలో ప్రధాన రోడ్ల విస్తరణకు ప్రజలందరూ సహకరించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. భీమిలిలోని వర్తకులు, ఇళ్ల యజమానులతో టి.డి.పి. కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమయ్యారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, రోడ్ల విస్తరణ వల్ల భీమిలి త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. విస్తరణ వల్ల తాత్కాలికంగా ఇబ్బంది పడినా భవిష్యత్‌లో విస్తృత ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. గంట స్థంభం ప్రధాన రోడ్, లక్ష్మి నరసింహ ఆలయం రోడ్, బీచ్ రోడ్‌ల విస్తరణ అత్యావశ్యకమని ఉద్ఘాటించారు. ఈ మూడు రోడ్ల ప్రస్తుత వెడల్పు, ఎన్ని నిర్మాణాలు ఎంత మేరకు కొట్టేయాల్సి వస్తుంది తదితర వివరాలను వారం రోజుల్లో సిద్ధం చేయాలని జి.వి.ఎం.సి. అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయాల గురించి చర్చించారు. బాధితులకు అందాల్సిన నష్ట పరిహారంపై పూర్తి భరోసా వచ్చాకే విస్తరణ పనులు మొదలు పెడతామని తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, చిక్కాల విజయ్ బాబు, కె. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖ క్రైమ్, ఆగస్టు, 28, ప్రభాతవార్త

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com, మండల న్యాయ సేవా సంఘాలు(భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనాటి ఈ బంధం.. ఆనాటిదే..!

### కొయ్యూరు గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొయ్యూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త



ఈనాటి ఈ బంధం, ఆనాటి దేనంటూ.. ఆ రోజుల్లోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించి, వారితో గల తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ కొయ్యూరు గురుకుల పాఠశాల 1994-95, 1997-98 విద్యా సంవత్సరాల పూర్వ విద్యార్థులు ఉద్వేగానికి గురయ్యారు. బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన వారు, అప్పటి ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్స్ ను ప్రత్యేకంగా రప్పించి, అప్పట్లో వారిచ్చిన విద్యాబుద్ధుల వల్ల జీవితంలో అధిరోహించిన పదవులను ఉద్యోగాలను ఒకరికి ఒకరు వివరించుకుంటూ మధుర క్షణాలను గడిపారు. ఆనాటి ఆ ఉపాధ్యాయులు తమకు అందించిన విద్య, క్రమశిక్షణల వల్లే తమలో చాలామంది ఉన్నత ఉద్యోగాలను కూడా పొందారని అభిప్రాయపడుతూ, ఉపాధ్యాయులైన పలువురుని దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అటు పై పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ విందు స్వీకరించారు.

## కేటుగాడు అరెస్ట్

### ఒంటరి మహిళలే టార్గెట్ గా దాడులు చేసిన నిందితుడు

విశాఖ క్రైమ్, ఆగస్టు, 28, ప్రభాతవార్త



ఒంటరి మహిళల్ని టార్గెట్ చేస్తూ మత్తు ఇచ్చి విలువైన ఆభరణాలు దోచుకుంటున్న పాత నేరస్తుడ్ని బుధవారం దువ్వాడ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో పలు నేరాలకు పాల్పడిన కొట్టిస లక్ష్మణ్ నాయుడు ఇటీవల కొద్ది కాలం నుంచి ఎయిర్పోర్ట్, గాజువాక పరిధిలో ఒంటరి మహిళలని టార్గెట్ చేస్తూ వారి నుంచి బంగారం దోచుకుంటున్నాడు. అనంతరం ఆ ప్రదేశం నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 23వ తారీకు రాత్రి వడ్లపూడి ప్రధాన రహదారి వద్ద కూరగాయల వ్యాపారం చేస్తున్న ఒక (ఫిర్యాది) మహిళను మాటల్లో పెట్టి అనంతరం మత్తు మందు ఇచ్చి ఆమె నుంచి మూడు తులాల బంగారం దోచుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. ఆమె మరుసటి రోజు మత్తులో నుండి తేరుకొని తన నగలు లేవని తెలుసుకుంది. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసీ, సీసీ కెమెరాలు వంటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, జరిగిన తీరును పరిశీలించి దర్యాప్తు చేసి నిందితున్ని బుధవారం పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. బుధవారం రిమాండ్ కి పంపడం జరిగిందని తెలిపారు. నిందితుని వద్ద నుంచి మూడు తులాల బంగారం ఏటీఎం కార్డుతో పాటు రెండున్నర తులాల బంగారం గొలుసు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరగా పరిష్కరించి నిందితుడ్ని అరెస్ట్ చేసిన సీఐని, టీంను, నగర క్రైం డీసీపీ అభినందించారు...

## నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా సురేంద్ర బాధ్యతలు

నర్సీపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ గా జంపా సురేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జీవిఎంసీ కార్యాలయ సూపరిండెంటెంట్ గా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టిసారిస్తానని వెల్లడించారు.

## అక్రమ నిర్మాణాలకు తావిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు..

### సర్వసభ్య సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 28, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల బినామీ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బి.ఈశ్వరి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యావ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని, విద్యాబోధన తో పాటు భోజన మెను కూడా సక్రమంగా అమలు కావడం లేదని, విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన చెప్పారు.ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వాయంతో పనిచేసినప్పుడే ప్రజాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆగ్రహాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేస్తూ జారీ చేయాలని ఎంపీడీవోకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనంద్ ,లలిత, తహాసిల్దార్ నాగమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## జమ్మాదులపాలెంలో జలానికి ఇక్కట్లు



కసింకోట ఆగస్టు, 28, ప్రభాతవార్త

మండలంలోని జమ్మాధుల పాలెం గ్రామంలో సంపౌస్ గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి మంత్రి కొణతాల రామకృష్ణ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అనకాపల్లి మండలం సంపత్ పురం వద్ద ఉన్న కుంచాల చెరువు నుండి అనకాపల్లి మండలం, కశింకోట మండలాలకు తాగు నీరు అందించేందుకు అక్కడ డ్యాం నిర్మించి గ్రామాలకు తాగునీటిని అందించారు. కానీ జమాదుల పాలెం ఎగువ ప్రాంతం కావడంతో అప్పటికి నీటి సమస్యతో గ్రామస్తులు బాధలు పడ్డారు. ఈ సమస్య పరిష్కరించేందుకు టిడిపి ప్రభుత్వం హయాంలో 60000 వేల లీటర్ల సంపౌస్ ను ఇక్కడ నిర్మించారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాములో దీని నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేసారు. సంబంధిత అధికారులు కానీ పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో చేసేది ఏమీ లేక స్థానిక కూటమి నేతలకు సమస్య వివరించారు. గ్రామస్తులు. దీనిపై క్షేత్రస్థాయిలో నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. కుంచాల చెరువు నుంచి గ్రామంలోకి వచ్చే పైపులు మరామత్తు కావడంతో గతంలో బాగుచేసామని అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో పైపులైన్ బాగు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు నీటి పారుదల శాఖ డీఈ అన్నపూర్ణ తెలిపారు. అంతేగాకుండా మధ్యలో ఇళ్ల నిర్మాణా నిమిత్తం తవ్వకాలు జరిపే క్రమంలో పైపులైన్లు దెబ్బ తినడంతో తాగునీరు సంపు ఎగువ ప్రాంతానికి వెళ్ళలేక సంపౌస్ లోకి నీరు ఒత్తిడితో వేగంగా రావటం లేదు అన్నారు. గ్రామస్తులు మాత్రం మంచినీళ్లు అసౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే పైప్ లైన్లకు మరామ్మత్తులు చేపట్టి త్రాగునీరు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆమె తెలిపారు. కాగా గ్రామంలో మంచినీటి ట్యాంకులు రెండు ఉన్నప్పటికీ ఏ రోజు కూడా వాటిని శుభ్రం చేసే దాఖలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విషయంలో పంచాయతీ అధికారులు గానీ నీటిపారుదల శాఖ అధికారులు గానీ ఎవ్వరు పట్టించుకున్న దాఖలు లేవన్నారు. ఈ సమస్య పరిష్కరించకపోతే ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ సభలోను మా ఆవేదన వ్యక్తపరిచామన్నారు.

## తొమ్మిదేళ్లుగా ఒకే ఇంజనీరింగ్ అధికారి...!

### తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు ధ్వజం



కొయ్యూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

మండలంలో తొమ్మిదేళ్లుగా ఒకే వ్యక్తి ఇంజనీరింగ్ అధికారిగా కొనసాగుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి, ఐ టీడీపీ మండల ఇన్చార్జ్ కురుజు శ్రీనుబాబు కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాతృ సంస్థ నీటిపారుదల శాఖలో ఏఈ గా పనిచేస్తున్నటువంటి రామకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు కూడా వైసీపీ అధికారంలో ఉంటుండగా చోడవరం నుంచి డిప్యూటేషన్ పై వచ్చి,మాతృ సంస్థలో మంజూరు అయినటువంటి పనులను ఒక్క పనీ మొదలు పెట్టలేదని ఆరోపించారు.ఉదాహరణకు చీడిపాలెం పంచాయితీ, ఐటిడిఏ కాలనీలో లో ఉపాధి పథకంలో చెక్ డ్యామ్ , మొదలు పెట్టకుండా ఉండడం వల్ల రైతు లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇలాంటి ఏఈ ట్రైబుల్ వెల్ఫేర్, పిఆర్ లో రూ.కొట్లాది ఉపాధిహామీ పనులను మండలేతర బినామీ కాంట్రాక్టులను, భాగస్వాములను ప్రోత్సహించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మూడు శాఖలుకు సంబంధించి ముగ్గురు ఏఈలు ఉండవలసి ఉండగా ఒక్కరే పనిచెయ్యడం పైగా తొమ్మిది సంవత్సరాలు గా ఒకే చోట పనిచేయడం ఏమిటని శ్రీనుబాబు ప్రశ్నించారు. ఈ సమస్యని స్పీకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి దృష్టి కి, ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. కాగా ఈ విషయమై ఏఈ రామకృష్ణను వివరణ కోరగా, తాను తనతోపాటు ఆర్డబ్ల్యూఎస్ జెయి విశ్వతేజ కూడా ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, తాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే, నిబంధనలకు అనుగుణంగానే పనిచేస్తున్నానని, తనకు రాజకీయ వివక్ష గాని, బంధు ప్రీతి గాని లేదని స్పష్టం చేశారు.

## మారుమూల గ్రామాల్లో పిఎం జన్ మాన్...!



కొయ్యూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని బి. కొత్త వీధి, బి. సింగవరం గ్రామాల్లో బుధవారం సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, ఇతర సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పి ఎం జన్ మాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ - ఈ కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని, ముఖ్య ఉద్దేశ్యాన్ని గిరిజనులకు వివరించారు. ఈ గ్రామాలకు కావలసిన రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, వీధి రోడ్లు, పారిశుద్ధ్యం అవసరతలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూడా భాగస్వాములై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు.

## తాగునీటి ట్రీట్ మెంట్ ప్లాంట్ను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, ఆగస్టు, 28, ప్రభాతవార్త

ప్రజలకు అందించాల్సిన తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కణితి, మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్, నరవ వద్ద గోదావరి వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లను సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ నిత్యం ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంలో ముందుగా కమిషనర్ కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెనాల్ ను సందర్శించారు. ఏలేరు జలాశయం నుండి కణితి రిజర్వాయర్ ద్వారా రోజూ 115 ఎంజిడిల నీరు విడుదలకాగా, అందులో స్టీల్ ప్లాంటుకు 48 ఎంజిడి, జీవీఎంసీ కు 50, ఎన్.టి.పి.సి కు 07, ఏపీఐఐసీ కు 08, ఆర్.డబ్ల్యు.ఎస్ %o% గంగవరం పోర్టుకు 02 ఎంజిడి ల నీరిని రోజూ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏలేరు కాలువ నుండి వచ్చే నీరు పంట పొలాలకు నీటి చౌర్యం జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, పంట పొలాలలో రైతులతో సామరస్యంగా ... చర్యలు జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కణితి కెనాల్ లో ఎప్పటికప్పుడు కలుపు మొక్కలను తొలగిస్తూ నిరంతరం నిఘాను పటిష్టం చేయాలన్నారు.అనంతరం నరవ వద్ద 33 ఎంజిడి గోదావరి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించి ఫిల్టర్ బెడ్ లు, హెలమ్ మిక్సింగ్, నీటి శుద్ధి పరిశీలను పరిశీలించారు. అక్కడ నీటి శుద్ధి తనిఖీ ల్యాబ్ లో మడి నీరు (రా వాటర్) ను తనిఖీ చేయగా 45 ఎన్ టి యు (నెఫ్లో టర్బిడిటీ యూనిట్) నమోదును, శుద్ధి నీటిని తనిఖీ చేయగా 114 టీడీఎస్ (టోటల్ డిసాల్వ్డ్ సాలిడ్) మోతాదు కాగా 7.25 పీహెచ్ (ఆసిడిటీ మరియు ఆల్కలినిటీ) నమోదును గమనించిన కమిషనర్ నీటి శుద్ధి తనిఖీలు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు అందించవలసిన త్రాగు నీరును నిత్యం నీటి శుద్ధి తనిఖీలు నిర్వహించి పంపింగ్ స్టేషన్ల ద్వారా సంతృప్తికరమైన నీటిని సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీర్ కె.వి.ఎన్ రవి ని ఆదేశించారు. తదుపరి మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ ను పరిశీలించి, కలుపు మొక్కలు వలన ప్రజలు అనారోగ్యానికి, సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీర్ కెవిఎన్ రవి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, ఏడుకొండలు, ఏఈఇ సహాయకుడు జగన్ మోహనరావు, సహాయక ఇంజినీరు అప్పారావు, స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హాస్టల్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించాలి




నర్సీపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త

నర్సీపట్నం లో ఎస్సీ 1 హాస్టల్ వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణమే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ జే. గీతాకృష్ణ మాట్లాడుతూ ఈ చెత్త ఇక్కడ పేరుకుపోవడం వల్ల విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారని అధికారులు చూస్తూ వీక్షించడం చాలా దారుణమన్నారు. హాస్టల్ కి దగ్గర అంత ఎక్కువగా చెత్త ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సుమారు 250 మంది విద్యార్థులు ఉండే ఈ హాస్టల్లో వద్ద ఈ విధంగా చెత్త పేరుకుపోవడం బాధాకరమన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు గౌతమ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## శునకాల స్వైర విహారం.. ప్రజల భయం..భయం..!

### అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పై ప్రజల ఆగ్రహం



కొయ్యూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శునకాల స్వైర విహారం రోజుకు రోజుకూ ఎక్కువైంది. దీనితో మండల కేంద్రంలో పాటు, నిత్యం మండల కేంద్రానికి వచ్చి పోయే చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో చిన్నపిల్లలు బయటకు రావడానికి భయపడి పోతున్నారు. ముందే కోతులు ఎక్కువ అవడంతో వాటితోనే పడలేకపోతున్న ప్రజలకు, ఈ కుక్కల బెడద మరికొంత ఎక్కువయింది. కుక్కలను, కోతులను నియంత్రించాలంటూ స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే కనపడలేదు. ఈ కుక్కలు, కోతులు దాడి చేయడంతో ఇప్పటికే పలువురు చిన్న పిల్లలు గాయాలతో ఆస్పత్రుల పాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కుక్కలను, కోతులను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు




అరకులోయ, ఆగస్టు, 28, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, క్విజ్ , పద్య గేయాలు పోటీలను ఘనంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థినీ లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు కవులు గురించి , తెలుగు భాషా ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియపరిచారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల రైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను గేయం రూపంలో వివరించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రెండు రోజులు పాటు విశాఖలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన



గాజువాక, ఆగస్టు, 28, ప్రభాతవార్త

రెండు రోజులు పాటు విశాఖలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యటిస్తారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పాత గాజువాక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. మంత్రి హెూదాలో తొలిసారిగా విశాఖకు లోకేశ్ వస్తారని చెప్పారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు కార్య కర్తలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ కార్పొరేటర్లు మొల్లి ముత్యాల నాయుడు,గంధం శ్రీను,బొడ్డు నరసింహ పాత్రుడు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నూతన కార్యవర్గం ఎన్నిక



నర్సీపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త

నర్సీపట్నం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ మేరకు చర్చి నిబంధనల ప్రకారం చర్చి ప్రెసిడెంట్, సెక్రటరీ మృతి చెందిన కారణంగా వైస్ ప్రెసిడెంట్ టి.గిరిజల్గా అధ్యక్షతన ప్రెసిడెంట్గా నెల్లూరు రాజా నవీన్ కుమార్, సెక్రటరీగా పిల్లి దేవానంద్, ట్రెజరర్గా శ్రీనికోడమస్, సాల్మన్రాజ్, వైస్ ప్రెసిడెంట్ నెల్లూరు వయోలాలిలియన్, సెక్రటరీగా దానం జేసుదాసు, స్త్రీ సమాజం ప్రెసిడెంట్గా తమలపాకుల జయమణ్, యూత్ కన్వీనర్గా నెల్లూరు క్లారా దయానా, సండే స్కూల్ సూపరిండెంటెంట్ గిరిజల్దా, 12 మంది డీకను బోర్డు మెంబర్లు ఎన్నికయ్యారు.ఈ మేరకు నూతన కార్యవర్గ పరిచయ సభలో సంఘ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిధిగా సిబిసిఎన్సి సెక్రటరీ ఏడికే. జాన్ హాజరై సిబిసిఎన్సి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి నూతనంగా ఎన్నికైన కార్యవంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్న నర్సీపట్నం క్రీడాకారులు




నర్సీపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్న నర్సీపట్నం క్రీడాకారులు. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో బాక్సింగ్లో జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన వారు ఉన్నారు. వీరిలో బొగ్గు మౌనిక ఇంటర్నేషనల్ యూరోప్ లో మెడల్ సాధించి బీఎస్ఎఫ్ ఉద్యోగం సాధించారు. ఆల్ ఇండియా ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కేరళ, ఇలా 10రాష్ట్రాలకు పైగా 12 నేషనల్ లో పాల్గన్నారు. అలాగే నాగ మౌనిక సీనియర్ జూనియర్, సబ్ జూనియర్ అల్ ఇండియా ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కేరళ, ఇలా 6 రాష్ట్రాలకు పైగా 7 నేషనల్లో పాల్గని పాటియాలాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఎన్ఐఎస్ కోచ్ కోర్సు కూడా చేసింది. కోలుకుల కృష్ణవేణి ఆల్ ఇండియా ఆల్ ఇండియా ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కేరళ, మధ్య ప్రదేశ్, అస్సాం ఇలా 8 రాష్ట్రాలకు పైగా 10 నేషనల్ లో పాల్గొని మెడల్స్ సాధించింది. భంతు మౌనిక ఆల్ ఇండియా ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కేరళ, మణిపూర్ ఇలా 7 రాష్ట్రాలకు పైగా ఆల్ ఇండియా నేషనల్ 8 టోర్నమెంట్ లో పాల్గంది. బాలేపల్లి కృష్ణారావు ఆల్ ఇండియా ఢిల్లీ, చండీఘడ్, తమిళనాడు ఇలా 4 రాష్ట్రాలకు పైగాసీనియర్ జూనియర్ 5 నేషనల్ లో పాల్గన్నాడు స్పోర్ట్స్ అథారిటీ ఇండియా వారి ఎన్ఐఎస్ కోచ్ కోర్సు ఢిల్లీ,పాటియాలా లో చేసారు. వేపాడ ప్రియాంక ఆల్ ఇండియా నేషనల్ 6 ఆల్ ఇండియా పంజాబ్, హర్యానా, తమిళనాడు, కర్ణాటక,హిమాచల్ ప్రదేశ్, కన్యాకుమారి ఇలా ఆరు రాష్ట్రాలకు పైగా టోర్నమెంట్ లో పాల్గంది.అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఇండియా వారి ఎన్ఐఎస్ కోచ్ కోర్సు ఢిల్లీ, పాటియాలాలో కూడా చేసింది. మునికోటి లోవ లక్ష్మి లాశిని హర్యానా, ఢిల్లీలలో 3 నేషనల్ టోర్నమెంట్లో పాల్గొంది. బొమ్మల రాజ రాజేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ కర్ణాటక చెన్నై లలో 3 నేషనల్ లో పాల్గొన్నారు. గండి జ్యోతి ప్రభుత్వ మెయిన్ స్కూల్లో 10వ తరగతి చదువుతూ హర్యానా కేరళ కన్యాకుమారి హిమాచల్ ప్రదేశ్ తమిళనాడు 5 నేషనల్ లో పాల్గొనగా, రవి కుమార్ %o% ట్రైబల్ బాక్సర్ సీనియర్ 2 నేషనల్ లో కర్ణాటక చెన్నైలో పాల్గొన్నారు. యర్రా తేజస్విని 6 నేషనల్ లో ఢిల్లీ, హర్యానా చెన్నై, కర్ణాటక పంజాబ్లో లో 6 నేషనల్ లో ఖేలో ఇండియాలో పాల్గంది. ఎ.లక్ష్మి తేజస్విని సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ చదువుతూ నేషనల్ స్కూల్ గేమ్స్ ఢిల్లీలో పాల్గొంది. అలాగే ఇంకా రంగా రామ్ 4 నేషనల్, నవ్య 3 నేషనల్, బి.గంగోత్రి 3 నేషనల్, పి.ప్రవల్లిక 2 నేషనల్, ఎల్. సమంత 2 నేషనల్, కె. హర్షిత 1 నేషనల్ కె.శ్రీను నేషనల్, సిహెచ్.. సంతోష్, పి. వెన్నెల ఇలా ఇంకా 26 మంది కి పైగా నేషనల్ లో మన నర్సీపట్నం నుండి వారి ప్రతిభ చూపారు. శాప్ కోచ్ అబ్బు స్పోర్ట్స్ అథారిటీ నుండి సెంటర్ రావడం వలన బాక్సింగ్ ను చాలా బాగా అభివృద్ధి చేసారు. కానీ సరైన 1 క్రీడా ప్రాంగణం లేక క్రీడా పరికరాలు లేక స్టేడియం గ్రౌండ్లో పిక్కలు రాళ్ళు గోతులలో పడి దెబ్బలు తగులుతూ రక్తము చిందిస్తూ ఇబ్బంది పడుతూ కూడా బాక్సర్లు వారి సత్తా చూపుతున్నారు. ఇక్కడ బాక్సింగ్ చేయడానికి రింగ్ లేక చాలా మంది రాష్ట్ర జాతీయ స్థాయి వరకు వెళ్లి ఆగిపోతునారు రింగ్ పై ట్రైనింగ్ చేస్తే కాంపిటీషన్ లో రింగ్ పై భయం పోయి ఫ్రీగా చేయగలుగుతారు. నర్సీపట్నంలోనే రింగ్ ఉంటే ఇక్కడ ఏజెన్సీకి ముఖ ద్వారం అయిన నర్సీపట్నంలో ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి ఒలింపిక్ కు కూడా వెళ్ళ గలిగే నైపుణ్యం ఉన్న వాళ్ళు ఉన్నారు. వీరందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకంక్షలు తెలియజేశారు.

## ఏపీలో వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి..

విశాఖ క్రైమ్, ఆగస్టు, 28, ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు జ్వర బాధితులతో నిండిపోయాయి ఏపీలో వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, ఏలూరు, తిరుపతి సహా చిన్న, పెద్ద నగరాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు జ్వర బాధితులతో నిండిపోయాయి. వర్షాకాలానికి తోడు పారిశుద్ధ్య లోపం వల్ల నగరాలు, పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. నీరు, గాలి కాలుష్యం తోడై జ్వరాలు స్వైరవిహారం చేస్తున్నాయి. దగ్గు, జలుబు, గొంతు నొప్పితో ప్రారంభమై అత్యధికులు జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరం తగ్గాక ఒళ్ల నొప్పులతో బాధపడేవారూ ఎక్కువగా ఉంటున్నారు. ముఖ్యంగా ప్రయాణాలు చేసిన వారిలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటున్నారు. మలేరియా, డెంగీ కేసులు అనధికారికంగా మరింత ఎక్కువగా ఉంటున్నాయి. పిల్లల్లో ఎడినో, ఇన్ఫ్లూయెంజా వైరస్ జ్వరాలను ఎక్కువగా గుర్తిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలూ కనిపిస్తున్నాయి. జ్వరపీడితులు ఇంట్లో ఇద్దరుంటే చికిత్స కోసం కనీసం రూ.10 వేల వరకు ఖర్చవుతోంది. రాజమహేంద్రవరం, కాకినాడ, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, కుక్కునూరు మండలాల్లో, కృష్ణా జిల్లా ఉయ్యూరు, ప్రకాశం జిల్లా కనిగిరి, దర్శి నియోజకవర్గాల పరిధిలోనూ విషజ్వరాల బెడద ఎక్కువగా ఉంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో రోజూ 550 వరకు ఓపీ నమోదవుతోంది.

### గిరిజన ప్రాంతాల్లోనే... మలేరియా కేసులు

రెండేళ్లతో పోల్చితే మలేరియా, గన్యా కేసులు పెరగ్గా డెంగీ కేసులు తగ్గాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు 25వ తేదీ వరకు 4,610 మలేరియా కేసులు నమోదయినట్టు ప్రభుత్వం చెబుతోంది. గిరిజన ఆవాస ప్రాంతాలున్న జిల్లాల్లో ఈ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. మన్యం జిల్లాలో జ్వరాల బెడద మరీ ఎక్కువగా ఉంది. జియ్యమ్మవలస మండలం చిత్రపాడు పంచాయతీ పరిధిలో తీవ్ర జ్వరంతో ఉదయం తల్లి, సాయంత్రం కుమార్తె ఇటీవల మరణించారు.

### తగ్గుముఖం పట్టిన డెంగీ

రెండేళ్లతో పోల్చితే గన్యా కేసులు రాష్ట్రంలో పెరిగాయి. గడిచిన రెండేళ్లతో పోల్చితే ఈ ఏడాది డెంగీ కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 2,955 కేసులు రికార్డయ్యాయి. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన తలనొప్పి, కండరాలు కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం వంటి లక్షణాలు డెంగీ, మలేరియా జ్వరాల బారినపడిన వారిలో కనిపిస్తున్నాయి. వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి. అనర్హుల వద్ద వైద్యం ప్రాణాంతకం. వారు ఎక్కువగా యాంటీబయాటిక్స్ ఇస్తూ రోగులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తారు. అర్హులైన వైద్యులు రోగి శరీర బరువు, ఇతర లక్షణాలనుబట్టి చికిత్సనందిస్తారని వైద్యులు తెలుపుతున్నారు.

### గిరిజన ప్రాంతాల్లోనే... మలేరియా కేసులు

రెండేళ్లతో పోల్చితే మలేరియా, గన్యా కేసులు పెరగ్గా డెంగీ కేసులు తగ్గాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు 25వ తేదీ వరకు 4,610 మలేరియా కేసులు నమోదయినట్టు ప్రభుత్వం చెబుతోంది. గిరిజన ఆవాస ప్రాంతాలున్న జిల్లాల్లో ఈ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. మన్యం జిల్లాలో జ్వరాల బెడద మరీ ఎక్కువగా ఉంది. జియ్యమ్మవలస మండలం చిత్రపాడు పంచాయతీ పరిధిలో తీవ్ర జ్వరంతో ఉదయం తల్లి, సాయంత్రం కుమార్తె ఇటీవల మరణించారు.

## బిజెపి సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం

### మండల పార్టీ అధ్యక్షులు వంతాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం..



ముంచంగిపుట్టు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం మండల అధ్యక్షులు వంతల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు సభ్యత నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రెయ్యల మత్స్యరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తారీకు నుండి సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని కనుక బూత్ స్థాయి నాయకులు నుండి ఉన్నత స్థాయి నాయకుల వరకు నాయకులందరూ ప్రతి ఒక్కరు బాధ్యత వహించి అన్ని బూతులలో సభ్యత నమోదు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు (మాజీ ఎంపిటిసి) రెయ్యల నారాయణ, ఉపాధ్యక్షులు కొర్ర సుబ్బారావు, యువమోర్చా అధ్యక్షులు తాంగుల బాలన్న, గిరిజన మోర్చా అధ్యక్షులు వనుగు కర్రిబాబు, నాయకులు సిబ్బో,సీతారాం, అర్జున్ ,బంగారయ్య ,లౌకణ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం భాయ్ భాయ్



చింతూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం ఎర్రం పేట గ్రామానికి చెందిన యువకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ తో పండుగ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని దానికిగాను సహాయం అందిం చాలని కోరగా వారికి 30 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలందరూ సోదర భావంతో మెలగాలని మనందరి దైవం ఒకటేనని కులాలు వేరైనా మతాలు వేరైనా మన అందరి లక్ష్యం ఒకటేనని అదే ముక్తి మార్గమని తెలిపారు. దేవుడు ఎక్కడో లేడు మనం చేసే మంచి పనుల్లోనే ఉన్నాడని పాప భీతి దైవభక్తి సహన శక్తి అందరూ కలిగే ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు వహీదుల్లా ఖాన్ సద్దాం,అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 30 న విద్యుత్ అంతరాయం

పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

ఈ నెల 30 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్స్టేషన్ పరిధిలో ఫీడర్స్ మరమత్తులు నిమిత్తం పలు మండలాల్లో విద్యుత్ సరఫరాకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఏం అప్పారావు పేర్కొన్నారు ముంచింగిపుట్టు సబ్ స్టేషన్ 11కేవీ పెదగూడ ఫీడర్ పరిధి గ్రామాలు అయిన బాకులపుట్టు,చుట్టమూరుపుట్టు,కొండపాడు,పెదగూథ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉండును. చింతపల్లి సబ్ స్టేషన్ 11 కేవీ లోతుగెడ్డ ఫీడర్ పరిధి గ్రామాలు అయిన లోత్తుగెడ్డ జంక్షన్ ,చినగెడ్డ,వంగసార గ్రామాలుకు విద్యుత్ అంతరాయం ఉండును. కొయ్యూరు మండలం కాకరపాడు సబ్ స్టేషన్ 11కేవీ కొయ్యూరు టౌన్ ఫీడర్ పరిధి గ్రామాలు అయిన కాకర్పాడు, సింగవరం, రాజేంద్రపాలెం,కొయ్యూరు గ్రామాలుకు విద్యుత్ అంతరాయం ఉండును. అనంతగిరి మండలం భీమవరం సబ్ స్టేషన్ 33కేవీ ఫీడర్ మరమత్తులు నిమిత్తం సబ్ స్టేషన్ పరిధి గ్రామాలు అయిన భీమవరం, గుమ్మకోట, భీంపోల్,ఊటగెడ్డ, గరుగుపల్లి గ్రామలుకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఏం అప్పారావు తెలిపారు.

## వెంకన్న సన్నిధిలో ఘనంగా కృష్ణామి వేడుకలు

నక్కపల్లి, ఆగస్టు, 28, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకన్న సన్నిధిలో కృష్ణాష్టమి వేడుకలు ఆలయ ఆచార, వ్యవహా రాలను అనుసరించి బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా ఆలయంలో గోదాదేవి అమ్మవారిని యశోద గా అలంకరించారు. యశోదమ్మ ఒడిలో చిన్ని కృష్ణుడికి పాలు పెడుతున్నట్టు అలంకరించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ఆలయ సంప్రదా యాల మేరకు ఉట్ల సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉట్ల సంబరంలో అనేక మంది 'భక్తులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చింతూరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కామర్స్, జువాలజి, హిస్టరీ అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సంబంధిత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 55 శాతం మార్కులు పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. పీహెచ్.డి, నేషనల్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్,స్టేట్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునన్నారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 5 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, సెప్టెంబర్ 6 వ తేదీన ఇంటర్వ్యూ, డెమో క్లాస్ నిర్వహిస్తారన్నారు . వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు నందు సంప్రదించాలన్నారు.

## క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత



పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా విద్యార్థి దశ నుంచి వ్యాధుల ,ఇతర రోగాల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి Dr. సి జామాంల్ బాషా అన్నారు. బుధవారం జిల్లా స్థాయిలో చదువుతున్న 8,9 తరగతుల విద్యార్థులకు యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో విజేతలైన GTWA స్కూల్ విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి Dr. జమాళ్ బాషా చేతులు మీదుగా బహుమతులు అందించారు వీరిలో ప్రథమ బహుమతి పోదెల గౌతమ్ నాయుడు, ద్వితీయ బహుమతి అమిదేల సింహాద్రి, తృతీయ బహుమతి పల్టసింగి చరంరాజ్, వారికి దక్కాయి. దీంతో వీరికి ప్రశంస పత్రాలు మరియు నగదు బౌమతులు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి Dr. జమల్ బాషా, మరియు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, CPM, రామచందర్ DMDO చిరంజీవి, మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్ మరియు ఇతర ఉపాద్యులు పాల్గొన్నారు.

## మరిడమ్మ పండగకు ఏర్పాట్లు పూర్తి



గొలుగొండ ఆగస్టు, 28, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో శ్రీ మరిడమ్మ అమ్మవారి పండగ జాతర మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ మేరకు గ్రామంలో పండగకు నిర్వహించే విద్యుత్ అలంకరణ, అమ్మవారి గుడి అలంకరణ తోపాటు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామం నుండి ఇతర గ్రామాలలో ఉన్న ఇతర గ్రామాల్లో ఉపాధి కోసం వెళ్లిన వారు పండగ మహెూత్సవానికి అధిక సంఖ్యలో తరలి వస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యార్థిని చితకబాధిన ఉపాధ్యాయుడు



పాడేరు, ఆగస్టు, 28, ప్రభాతవార్త

హుకుంపేట మండలం పాతకోట చింతలవీధి ఎంఎంపీపీ పాఠశాల లో ఈ నెల 23 వ తేదీన బేస్ లైన్ టెస్ట్ నిర్వహించారు.దుంప సాయి బాబు అనే ఉపాద్యాయుడు త కుమారుడిని కర్రతో తీవ్రంగా కొట్టారని తక్షణమే ఆ ఉపాద్యాయుడిపై చర్యలు తీసుకోవాలని తండ్రి సింహాచలం జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారికి, ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

## అధిక సభ్యత్వ నమోదు చేయాలి



నర్సీపట్నం ఆగస్టు, 28, ప్రభాతవార్త

అధిక సభ్యత్వ నమోదు ద్వారా బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు సహ ప్రముఖ్ పాకలపాటి అరవింద్ కోరారు. సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీలోని శివపురంలో ముఖ్య కార్యకర్తలతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ 10 ఏళ్ల పాలన చూసిన ప్రజలు దేశ అభివృద్ధి బీజేపీకే సాధ్యమని నమ్ముతున్నారన్నారు. కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కార్యకర్తలంతా కష్టపడి బీజేపీ పార్టీకి అత్యధిక సభ్యత్వాలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం అసెంబ్లీ కో కన్వీనర్ వెలగా జగన్నాద్, మండల అధ్యక్షుడు పారిపిల్లి శ్రీనువాసు, పి. వంశీరాజు, డి.ప్రభాకర్, ముమ్మిడి సత్య, వీరబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా ఉంటాం : ఏపీ డీజీపీ తిరుమలరావు




విశాఖ క్రైమ్, ఆగస్టు, 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫార్సు చేశామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు..బుధవారం విశాఖలో పర్యటించిన ఆయన ఆంధ్రప్రదేశ్లో సైబర్ నేరాలు, ఎన్డిపిఎస్ కేసులతో పాటు ఇటీవల జరిగిన పారిశ్రామిక ప్రమాదాలకు సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీస్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సాగు దశలోనే గంజాయి నివారణకు చర్యలు చేపట్టామని డీజీపీ తెలిపారు. సైబర్ నేరాలు ఇటీవల కాలంలో పెరిగాయన్నారు. గోల్డెన్ అవర్లో బాధితులు పోలీసులకు సమాచారం ఇస్తే బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసి నష్టపోకుండా చూడటం సాధ్యమవుతుందన్నారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక సైబర్ క్రైమ్ టీమ్లు ఏర్పాటుచేస్తామని చెప్పారు. రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఆన్లైన్లో అనుమతులు మంజూరు చేస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. అనంతరం తాడిపత్రి ఘటనపై డీజీపీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు.గంజాయి కింగ్పిన్స్ను కట్టడి చేయడమే నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ప్రధాన లక్ష్యంగా ఉంటుదన్నారు. విశాఖపట్టణం మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ కేసుకు సంబంధించిన పునర్విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నామన్నారు. ముంబై నటి కుటుంబంపై వేధింపులు ఘటనలో కొందరు అధికారుల ప్రమేయం ఉందన్న అంశంపై విచారణ జరుగుతోందని డీజీపీ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఘటన తరవాత హాస్పిటల్స్ లో భద్రత మీద దృష్టి పెట్టామన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజాదర్బార్



కురుపాం, ఆగస్టు 27 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిచేందు ప్రజా దర్బార్ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం మండలం, నీలకంఠపురం పంచాయతీలో కురుపాం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారం చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంజిత్‌కుమార్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కొండయ, రమణమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై దృష్టిసారిస్తున్నాం : సిఐ



శృంగవరపుకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ఎస్.కోట పట్టణంలో దేవి కూడలి వద్ద శ్రీ దుర్గా దేవి లైటింగ్ సన్ సప్లయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోలీసుబీట్‌కు మైక్ సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా పోలీస్ బీట్‌ను నూతన హంగులతో వినాయక దేవస్థాన కమిటీ ఏర్పాటు చేయగా పోలీస్ బిట్‌ను ఎస్.కోట సిఐ నారాయణమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపోగపడే ఇటువంటి పలీస్ బీటు ఏర్పాఉ చేసినటువంటి దేవస్థానం కమిటీ మైక్ సెట్ కమిటీ అలాగే దుర్గాదేవి లైటింగ్ సన్ సప్లయర్స్ యూనియన్‌కు అభినందనలు తెలిపారు. పోలీస్ బీట్ ద్వారా పట్టణంలో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసే అవకాశం ఉంటుందని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సి.హెచ్ గంగరాజు, పోలీస్ కానిస్టేబుల్ పాపారావు, సప్లయర్స్ యూనియన్ అధ్యక్షుడు హనుమాలి శెట్టి, నానాజీ, ఉపాధ్యక్షుడు శ్రీను, సెక్రటరీ మహేష్ సంపత్, వినాయక ఆలయ కమిటీ సభ్యుడు ఉప సర్పంచ్ మోపాడ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఎస్ఐగా నరసింహమూర్తి బాధ్యతలు స్వీకరణ



సాలూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సాలూరు రూరల్ ఎస్.ఐగా పి.నరసింహమూర్తి బుధవారం ఉదయం రూరల్ పోలీస్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతక ముందు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన వెంకటరమణ మక్కువ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా అక్కడ ఎస్.ఐగా ఉన్న నరసింహ మూర్తి గ్రామీణ ఎస్ఐగా జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న సిబ్బంది కొత్త ఎస్ఐగా జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న సిబ్బంది కొత్త ఎస్ఐ అభినందలు తెలిపారు. నిషేధిత గంజాయి, నాటుసారా వంటి త్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అలాగే లా అండ్ ఆర్డర్ కాపాడుతానని కొత్త ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు.

## ఎస్ఐగా తారకేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



బాడంగి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

బాడంగి ఎస్ఐగా జి.తారకేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం వన్‌టౌన్ ఎస్ఐగా పని చేస్తూ బాడంగి స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్.ఐగా విధులు నిర్వహించిన ఆర్.జయంతి పెదమానాపురం స్టేషన్‌కు బదలీపై వెళ్ళారు. శాంతి భద్రతలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని నూతన ఎస్ఐ తెలిపారు.

## జనసేన కార్యాలయం ప్రారంభం



బలిజిపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం ఉదయం 9 గంటలకు ప్రారంభించారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం నిత్యం అందు బాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, మర్రి కుమారస్వామి, పాలూరి వెంకట నాయుడు, పైల ప్రసాద్, పరుచూరి వెంకటరమణ, కోట్ల పకీర్‌నాయుడు, జనార్ధన్‌నాయుడు, గంట్యాడ సోమేశ్వరరావు, బలిజిపేట మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు రాంబాబు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరవధిక దీక్షకు సిద్ధం




పార్వతీపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనులు చేస్తున్న శానిటేషన్, ఫెస్ట్ 2ంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లు బతుకులు కాంట్రాక్టర్లు చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ జీతాలతో ఆడుకుంటున్నారని ఎఐటి యుసి జిల్లా ప్రధాన క్యాదర్శి ఆర్.వి.ఎస్.కుమార్ తీవ్రంగా మండి పడ్డారు. బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రి దగ్గర ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.వి.ఎస్.కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా దశల వారీగా వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఉద్యమాలు చేస్తూ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత పద్ధతిలో నిరసన దర్నాలు చేస్తున్నప్పటికీ దీనిపై సంబందిత జిల్లా అధికారులు దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు. జివో ఉన్నప్పటికీ శ్రమకి తగిన జీతం ఇవ్వక, ప్రతి నెల జీతాలు సకాలంలో ఇవ్వక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు కష్టార్జితంలో దాచుకున్న పిఎఫ్ కూడా దోచుకున్నారన్నారు. హెల్త్‌కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇఎస్ఐ డబ్బులు కూడా దోచుకున్నారని మండిపడ్డారు. పార్వతీపురంలో సెప్టెంబర్ 5వతేదీ తరువాత నిరవధిక నిరహర దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు సింహాద్రి, దుర్గారావు, కుమారమ్మ, చంద్ర మౌళి, సంచాన శంకర్, ఆసుపత్రుల్లో వర్కర్స్ పాల్గొన్నారు.

## తవిటిరాజుకు మధర్ థెరిస్సా అవార్డు ప్రదానం



బొబ్బిలి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

గతంలో బొబ్బిలిలో గృహనిర్మాశాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న కె.తవిటిరాజుకు మధర్ థెరిస్సా ఆవార్డు అందుకున్నారు. కె.తవిటి రాజు తెర్లాం మండలం నందబలగ గ్రామంలో ఆదర్శ గృహ చైర్మన్‌గా వ్యవహరించి సమాజానికి చేసిన సేవకు గుర్తింపుగా విజయ వాడకు చెందిన మదర్‌సర్వీస్ సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో ఆయనకు మధర్ థెరిస్సా అవార్డుతో పాటు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. రాజుకు ఈ ఆవార్డు రావడం పట్ల పలువురు అభినందించారు.

## పుట్టిన రోజు సందర్భంగా కొబ్బరి మొక్కులు అందజేత



లక్కవరపుకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థికి కె.వినోద్ కృష్ణ మిలిటరీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ విద్యార్థి పుట్టినరోజు బుధవారం సందర్భంగా తాను చదివిన పాఠశాలలోని పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించామని రెండు వేల ఒక కొబ్బరి మొక్కను తన స్నేహితుల ద్వారా అందజేసినట్లు హెచ్.ఎం పద్మావతి తెలిపారు. పూర్వ విద్యార్థులు అనేక మంది ఈ పాఠశాలను మరిచిపోకుండా తమవంతు సహాయం స్కూల్ అభివృద్ధి కోసం అందిస్తున్నారని అలాంటి మంచి విద్యార్థులు ఈ స్కూల్లో విద్యను అభ్యసించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా వినోద్ కృష్ణకు ఉపాధ్యాయులు విద్యార్థులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## బస్సు షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బేబి నాయన



రామభద్రపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

పర్యావరణ పరిక్షణ ప్రతి ఒక్కరూ బాగస్వామ్యం కావాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాజీ జిల్లా బోర్డు మెంబరు స్వర్గీయ చొక్కాపు అప్పలనాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన బస్సు షెల్టర్ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం ఎక్కువ కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాభావ పరిస్థితిలో నెలకొంటున్నాయని ఇటువంటి తరుణంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడమే అందరి బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మొక్కలను నాటే పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, టీడీపీ పార్టీ అద్యక్షుడు కరణం విజయబాస్కరరావు, తహాశీల్దార్ ఆకుల సులోచన రాణి, తెలుగుదేశం నాయకులు చొక్కాపు రామారావు, ఎంపిటిసి వసంతల తిరుపతిరావు, ఎంపిటిసి డైరెడ్డి చంద్ర, గొర్లె రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 56 ఏళ్ల తర్వాత కలుసుకుని.. ఆనందం పంచుకుని..

### సంబరాలు చేసుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు - జరాజాపుపేటలో అరుదైన కలయిక



నెల్లిమర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సరిగ్గా 56 సంవత్సరాల క్రితం... అంటే 1967-69 బ్యాచ్‌లో వారంతా ఉపాధ్యాయ శిక్షణ పొందేందుకు చేరిన అప్పటి విద్యార్థులు. శ్రీకాకుళం జిల్లా పలాసలోని ప్రభుత్వ బేసిక్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రంలో చేరి సుమారు రెండేళ్ల పాటు ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత 1970-80 దశకంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరి మూడు నుంచి నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయులుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేసి సుమారు పది సంవత్సరాలకు పైగా విశ్రాంతి జీవితం గడుపుతున్నారు. ఈ క్రమంలో నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన అదే బ్యాచ్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కడలి ప్రకాశరావు మాస్టారి ఆహ్వానంతో వారిలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన సుమారు 30 మంది బుధవారం జరజాపుపేట చేరుకుని ఒకే వేదికపై కలుసుకున్నారు. సహజంగా విద్యార్థుల అపూర్వ కలయిక జరగడం మనం చూస్తున్నాం... వింటున్నాం. కాని ఒకే శిక్షణా సంస్థలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారు రిటైరైన తర్వత ఒకే వేదిక మీద 5 దశాబ్దాల తర్వాత కలుసుకోవడం అరుదైన సంఘటన గానే భావించాలి. అలాంటి అనుభూతి కలిగించిన వేదిక ఏర్పాటుకు కడలి ప్రకాశరావు మాస్టారు కీలకంగా పనిచేశారు. ఏదిఏమయినప్పటికి 56 సంవత్సరాల తర్వాత వారంతా కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అప్పటి తీపి గుర్తులు నెమరు వేసుకుంటూ రోజంతా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారందర్ని ప్రకాశరావు మాస్టారు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగానే జరజాపుపేటలో ప్రకాశరావు మాస్టారు ఏర్పాటుచేసిన తన తల్లిదండ్రులు స్వర్గీయ రామబ్రహ్మం,స్వర్గీయ సత్యవతమ్మ విగ్రహాలతో పాటు ఇటీవల కాలం చేసిన ప్రకాశరావు మాస్టారి సతీమణి అనసూయ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో వారంతా భాగస్వాములు కావడం వారికి ఆనందాన్ని మిగిల్చింది. ఈ కార్యక్రమాలకు ప్రకాశరావు మాస్టారి కుమారుడు, గరివిడి మండలం తోండ్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడలి రమేష్‌కుమార్‌తో పాటు కుటుంబీకులు గణేష్, వెంకటేష్, నగేష్, వాణి, రమ,జరజాపుపేట గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణ మూర్తి, ఎం.ఎం.నాయుడు, మద్దిల అప్పన్న, అవనాపు సత్యనారాయణ,నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు, ఎపిటిఎఫ్ నాయకులు వై.సత్యం, ఎన్.వి.పైడిరాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బస్సును ఏర్పాటు చేసి భవిష్యత్‌ను కాపాడండి



చీపురుపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సమయానికి బస్సులు రాక సకాలంలో కళా శాలకు చేరుకోలేక తమ భవిష్యత్ నాశనం అవుతుం దంటూ మెరకముడిదాం మండలానికి చెందిన పలు వురు విద్యార్థులు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు తనయుడు కిమిడి మల్లికనాయుడు వద్ద బుధవారం వాపోయారు. ఈ సందర్భంగా రామమల్లిక్ నాయుడు సానుకూలంగా స్పందించి సంబందిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి విద్యార్థుల కోసం మెరకముడిదాం -చీపురుపల్లి మద్య ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సు నడపాలని పరీక్ష సమంలో విద్యార్థులకు ప్రత్యేక బసుసలు కూడా ఏర్పాటు చేసి సమయానికే వెళ్ళే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక బస్సు లేనందున మండలం చుట్టు పక్కల ఉన్న విద్యార్థులకి నెలకి రూ.వెయ్యి నుంచి రెండు వేల వరకు ఖర్చు అవుతుందని విద్యార్థులు రామమల్లిక్‌నాయుడుకి తెలియజేశారు. అంతకుముందు పెదబంటుపల్లి జంక్షన్ వద్ద కళాశాల విద్యార్థులు బసుసను ఆపిబస్సు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ రూట్‌లో బస్సులు లేక విద్యార్థులు తెగ అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు వీలైనన్ని సర్వీసులను పునరుద్దరించాని వారు అదికారులను కోరారు.



## మక్కువ నూతన ఎస్ఐగా వెంకటరమణ

మక్కువ, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మక్కువ నూతన ఎస్.ఐగా వెంకటరమణ బుధవారం పోలీసుస్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. నూతనంగా నియమితులైన ఎం.వెంకటరమణ మునపు సాలూరు రూరల్ ఎస్.ఐగా పని చేశారు. ఇంతవరకు ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న పి.నరసింహమూర్తి సాలూరు రూరల్ ఎస్.ఐగా బదిలీపై వెళ్ళారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల కోసం పొలంబడి



బొబ్బిలి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మేలైన యాజమాన్య పద్దతుల కోసం పొలంబడి నిర్వహిస్తున్నామని వ్యవసాయశాఖ ఎడి మజ్జి శ్యామ్ సుందర్ అన్నారు. బుధవారం కారాడ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరువులు, కలుపు, నీటి యాజమాన్యం విధానాన్ని పొలంలో రైతులకు పూర్తిగా వివరించారు. అనంతరం వేపగింజ కషాయం తయారు విదానాన్ని రైతులకు తెయజేశారు. వేపనూనెతో మాత్రం పిచికారి చేయించిన చీర పేరు పురుగులు సంరక్షించడమే కాకుండా మిత్రపురుగులను సంరక్షించుకునేందుకు వీలుంటుందని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు హాజరయ్యారు.

## నారన్నాయుడువలస, గంగాడ పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు పూర్తి



బలిజిపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

బలిజిపేట మండలంలో బుధవారం నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికల్లో జడ్పీహెచ్ఎస్, నారనానయుడువలస, గంగాడ డీపిఈపీ పాఠశాలల ఎన్నికలు ప్రశాంతంగా పూర్త య్యాయని బలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామల సింహాచలం తెలిపారు. పి.చాకరాపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి ఎన్నికలకు నిబంధనల ప్రకారం తగిన కోరం లేనందున అక్కడ మళ్ళీ ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందన్నారు. వివరాలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఏంఈఓ పేర్కొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బుగత అశోక్



నెల్లిమర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బంది గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బుగత అశోక్ ఆరోపించారు. స్థానిక సామాజిక ఆసుపత్రి వద్ద బుధవారం నల్లరిబ్బన్‌లు ధరించి సిబ్బంది విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్‌లు గత 12 రోజులుగా జీతాల కోసం దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా వారి ఆకలి గోడు జిల్లా వైద్యాధికారులకు వినపడలేదా అని ప్రశ్నించారు. ఆరు మాసాలుగా జీతాలు లేక ఆకలితో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా ఒక గంట నల్ల రిబ్బన్‌లుధరించి నిరసన తెలిపి మళ్లీ విదులు నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. అయినప్పటికి వారిని అధికారులు వేధింపులకు గురిచేయడం భావ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని వారి సమస్యలను పరిష్కరించాలని అశోక్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సెప్టెంబర్ 5 తర్వాత కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని నిరవధిక దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## పవన్ పుట్టిన రోజున క్లీన్ ఆంధ్రాకు నడుం బిగిద్దాం



శృంగవరపుకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సెప్టెంబర్ 2వ తేదీన ఉపముఖ్యమంత్రి పంచా యతీరాజ్, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రకు నడుం బిగిద్దామని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఆ మేరకు పౌరసరఫరాశాఖ మంత్రి పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి నాగబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సూచనలు చేశారని ఆయన తెలిపారు. ముందుగా ఆగస్టు 30,31 సెప్టెంబర్ 1, మొత్తం మూడు రోజులు పాటు ఎస్.కోట నియోజకవర్గంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, అంగన్వాడీ సచివాలయాలు, దేవాలయాలు, వద్ద అలాగే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం, శానిటేషన్ తదితర కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. నియోజక వర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదు



కురుపాం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కురుపాంలో శ్రీకారం చుట్టారు. బుధవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి గొడు బాలంకి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ఊయక ఆనందరావు, గొర్లె ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌడుబాలంకి, ఈయక ఆనందరావు ప్రసంగించారు. ఈ సమావేశంలో నడుకూరు దూళ్ళికేశ్వరరావు, నేషనల కౌన్సిల్ సభ్యుడు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షుడు కొత్తకోట సతీష్, సీనియర్ సభ్యుడు నారాయణపురం శ్రీనివాసరావు, నిమ్మక ఆకాష్ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

### ఏనుగల దాడిలో మృతి చెందిన కుటుంబాన్ని

## అన్నివిధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి



కురుపాం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ఏనుగుదాడిలో మృతి చెందిన కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటానని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం నియోజక వర్గం, కొమరాడ మండలంలోని వన్నం పంచాయతీలో ఇటీవల ఏనుగులు దాడిలో మృతి చెందిన వాన శివున్నాయుడు బాధిత కుటుంబానికి పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటానని కురుపాం ఎమ్మెల్యే అన్నారు. అటవీశాఖ అధికారులతో చర్చించి వెంటనే కుటుంబానికి ఆదుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేరష్‌చంద్రదేవ్, కొమరాడ మండల కన్వీనర్ శేఖర్‌పాత్రుడు, వన్నాం సర్పంచ్ లక్ష్మి వెంకటనాయుడు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం



బలిజిపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్ వైద్యాధికారిణి డాక్టర్ క్రాంతి కిరణ్మయి అధ్యక్షత వహించారు. కమిటీ చైర్‌పర్సన్ ఎంపిపి జి.నాగమణి, జడ్పీటీసీ ఎ.రవి కుమార్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముందుగా యుడిసి డి.రాజశేఖర్ ఆసుపత్రి జమ ఖర్చులపై నివేదిక ఇచ్చారు. కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ మాధురి, ఎంపిడివో కె.విజయలక్ష్మి, డిప్యూటీ తహాశీల్దార్ రత్నకుమారి, ఎంపిహెచ్ఈఓ కె.కర్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరువైపులా చెట్లు తొలగించిన యువకులు



పాచిపెంట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని కేసలి గ్రామ స్మశాన వాటికకు వెళ్ళే మార్గం సుమారు కిలోమీటరు వేగావతి నది వరకు ఇరువైపులా ఉన్న చుట్టూ పొదలను పూర్తిగా కటింగ్ చేసి రహదారిని చదును చేశారు. గ్రామం నుంచి స్మశానం వరకు ఉండే రహదారిని ఎత్త పల్లాలను బ్లేడు ట్రాక్టర్‌తో చదును చేయించారు. గ్రామంలో ఎవరు చని పోయిన స్మశానానికి వెళ్ళి రహదారిలో ఇరువైపులా ఉన్న డొంకల రహదారికి అడ్డంగా ఉండటం వల్ల స్మశానానికి వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా ఆ గ్రామానికి చెందిన ఆకులు పెద్ద శ్రీను, చిన్నశ్రీను, పి.బాస్కరరావు, వై.ప్రబాకరరావు, పలువురు యువకులు స్పందించి రహదారిని బాగు చేయించారు.

## 30న హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ



పార్వతీపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

హెచ్ఐవిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రెడ్ రన్ ర్యాలీని ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి నియంత్రణాధికారి డాక్టర ఎం.వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒకప్రకటనలో విడుదల చేశారు. ఈ ర్యాలీ యూత్ ఫెస్ట్ ఆధ్వర్యంలో 30వ తేదీ ఉదయం 6 గంటలకు ఆర్సిఎం సెయింట్ ఫీటర్స్ స్కూల్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు మారథాన్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవిపై ప్రజల్లో ఉన్న అనుమానాలను అపోహలను నివృత్తి చేయడానికి కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్సి వలంటీర్లు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.శ్యామ్ ప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు సోంపురంలో గ్రామ సందర్శన

రామభద్రపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని సోంపురం గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిపి తెలిపారు. ఈ మేరకు మండల నోడల్ అధికారి, మండల స్థాయి అధికారులచే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## చదరంగం పోటీల్లో రామకృష్ణకు బహుమతి



నెల్లిమర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త :

గాజువాకలో గత మూడు రోజుల పాటు జరిగిన విద్యుత్ శాఖ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ చదరంగం పోటీల్లో ఓపెన్ సింగిల్స్ విభాగంలో నెల్లిమర్ల డిఇఇ ఎ.రామకృష్ణ చాంపియన్ షిప్ గెలుచుకున్నారు. అలాగే హైదరాబాద్‌లో అక్టోబర్‌లో జరుగునున్న అఖిల భారత పోటీలకు రామకృష్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణను జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ ముచ్చల లక్ష్మణరావు, అధికారులు పి.హరి,జి.శ్రీనివాసన్, వి.మోహన్‌బాబు, సహోద్యోగులు అభినందించారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోళ్ల దంపతుల షష్టిపూర్తి వేడుకలు



లక్కవరపుకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల బుచ్చి రాంప్రసాద్‌ల షష్టి పూర్తి వేడుక తిరుమలలో కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కూతుళ్లు కొడుకులు మనమవళ్లు మనవారాళ్లు తదితర కుటంబీకులతో అందరూ పాల్గొని రాంప్రసాద్ లలితకుమారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధికారులు కోళ్ళ దంపతులకు షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్.కోటలో ఈదురుగాలులతో కుడిన భారీ వర్షం

లక్కవరపుకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలంలోని బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో అక్కడక్కడ చెట్లు కొమ్మలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలిగింది. అనేక గ్రామాల అర్థరాత్రి వరకు అంధకారంలో ఉన్నాయి. సిబ్బంది విద్యుత్‌ను పునరుద్ధరించే ప్రయత్నాలు చేస్తున్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయానికి శంకుస్థాపన



కొత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :

కొత్తూరు మండలం నేరడి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హాజరయ్యారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణానికి రూ.20వేలు కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా ఆలయాలు నిర్మించాలన్న సంకల్పం ప్రజలకు ఉంటే వారి గొప్ప సంకల్పానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతల గాంధీ, గరుకు యతిరాజు, తొంపల తిరుపతిరావు, ప్రభాకరరావు, మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు, గవర తిరుపతిరావు, గ్రామస్తులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వీరఘట్టం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.వెంకటరమణ బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ ప్రజా వేదికకు మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

## నేత్రదానంపై మరో ఇద్దరు జీవితాల్లో వెలుగులు



సంతకవిటి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరు కార్నియా అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించ వచ్చునని రొటీరియల్ సప్పటి వసంతరావు ఆప్తాల మిక్ అధికారి అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా వాసుదేవపట్నం సచివా లయం ఆవరణలో నిర్వహించిన నేత్ర శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణాంతరం 6 గంటల్లో నేత్రదానం చేయాలని కోరారు. అనంతరం కస్తూరిభా బాలికల విద్యాలయం ఆవరణలో ప్రిన్సిపాల్ ఏ.ప్రభ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యా యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేత్రదానంపై నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలైన బాలికలకు ప్రభావతి జాగృతి ట్రస్ట్, పొందూరు సౌజన్యంతో వ్యవస్థాపకులు ఎస్.వసంతరావు ఆప్తాల్మిక్ అధికారి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.ఉష చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.శోభారాణి, ఎస్.రాధా, ఎన్.జయలక్ష్మి, జి.కళ్యాణి మరియు సచివాలయ కార్యదర్శి ఎస్.అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన టీం ఆత్మీయ కలయిక



వీరఘట్టం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాలుగు మండ లాలకు సంబంధించిన జనసేన టీమ్ బుధవారం ఆత్మీయంగా కలుసుకుని పార్టీ అభివృద్ధిపై చర్చించారు. పార్టీని బూత్‌స్థాయి నుండే బలోపేతం చేయాలని, కేడర్‌కు మేమున్నామంటూ బలమైన సంకేతాలు ఇచ్చి పార్టీని మరింత అభివృద్ధి దిశలో పయనించే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారంతా తీర్మానించుకున్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2వ తేదీన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, వీలైనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం నాయకులు నిబ్రహం, జనసేన పార్టీ నాయకులు, జనసేన జాని, మత్స పుండరీకం తదితర నాయకులు ఉన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా మొక్కలు పంపిణీ



ఆముదాలవలస, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహిళా సంఘ సభ్యులకు స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ కిరణ్ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏపీఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో జరిపించారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, భూమి మీద నివశిస్తున్న సమస్త జీవరాశులన్నింటికీ అవసరమైన ఆక్సిజన్ ఉచితంగా అందించే చెట్లను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఏపీఎం మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, రామప్పడు, హరికృష్ణ, ఉమా, సుభద్ర, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కామేశ్వరరావు, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి వృద్ధురాలు మృతి



ఇచ్ఛాపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలం ముచ్చింద్ర గ్రామానికి చెందిన తాడి జానకమ్మ అనే వృద్ధురాలు బుధవారం సాయంత్రం పిడుగు పడి మృతి చెందింది. వరి పొలంలో నాట్లు వేస్తుండగా 5గంటల సమయంలో ఒక్కసారిగా వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు రావడంతో పిడుగుపాటు సంభవించింది. జానకమ్మపై పిడుగు పడడంతో అపస్మారకస్థితికి చేరుకుంది. అక్కడే ఉన్న కటుంబసభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## లింగాలవలసలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



జలుమూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జలుమూరు వైద్యాధికారి డాక్టర్ చల్ల వంశీకృష్ణ ఆధ్వర్యంలో లింగాలవలస గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వాతావరణంలో మార్పులు కారణంగా సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు చర్యలలో భాగంగా మలేరియా, డెంగ్యూవ్యాధులు ప్రబలకుండా ఫ్రైడే డ్రైడేతోలో భాగంగా నీటి నిల్వలు లేకుండా పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి నీరు ఆహార పదార్థాలను భుజించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, భోజనం ముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో పలువురికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్.వంశీకృష్ణ, చిన్న రాజులు హెచ్‌ఎస్, అమ్ములు ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు సత్యవతి, సంతోషి, మోహిని, హెల్త్ అసిస్టెంట్లు చిన్నారావు, వెంకటరావు, రవి, ఆశాలు జానకి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన గ్రామ దేవత ఉత్సవాలు



సారవకోట, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సారవకోట మండలం బురుజువాడ గ్రామంలో కొలువైన శ్రీనీలమణి దుర్గ అమ్మవారు మరియు చెవిటమ్మ తల్లి గ్రామదేవతల ఉత్స వాలు బుధవారం విజయవంతంగా నిర్వహిం చారు. గ్రామ యువకులు, పెద్దలు ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవార్లకు విశేష పూజలు, నిత్యపూజలు జరిపించారు. అమ్మవార్లకు సామూహిక కుంకుమ పూజలను చేశారు. అలాగే మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బురుజువాడ గ్రామస్తులే కాకుండా జగన్నాధపురం, రైవాడ, జగ్గయ్యపేట, కోనవానిపేట, గొర్రెబంద, సారవకోటకు చెందిన పలువురు ప్రజలు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చ



కంచిలి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

శ్రీకాకుళంలోని జెడ్పీ భవనంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ శాఖపై జరిగిన చర్చలో కంచిలి ఎంపీపీ పైల దేవ దాసురెడ్డి పాల్గొని మండలంలో గల పలు సమస్యలు పట్ల చర్చించడం జరిగింది. కంచిలి మండలంనకు ఎరువుల కొరత ఉందని, ఇప్పటికే చాలా ఆలస్యమైందని, అతి తొందరలో ఎరువుల కొరతను పూర్తి చేసి రైతులకు సహకరించాలని అన్నారు. గత వరి పంట సీజన్‌లో కంచిలి మండలం పరిధిలో పూర్తిగా వర్షపాతం లేనందున పంట నష్టపరిహారం మరియు కరువు నష్టపరిహారం చెల్లించేందుకు వ్యవసాయ శాఖ జేడీ స్వయంగా వచ్చి పరిశీలించి ఈ-క్రాప్ అయిన రైతులకు చెల్లిస్తామని ప్రకటించారు. కానీ ఇంతవరకు రైతులకు అందలేదని, ఎప్పుడు అందిస్తారని అడగడం జరిగింది. దీనిపై జేడీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టామని తొందరలోనే ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు.

## ఫుల్లీ లోడెడ్ ది ఐక్యూ జెడ్9ఎస్

టెక్కలి, ఆగస్టు 28, ప్రభాత వార్త :

ఐక్యూ అధిక-పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీతో సహా పూర్తిగా లోడ్ చేయబడిన ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్‌ను ఇటీవల ప్రారంభించడంతో పరిశ్రమ బెంచ్‌మార్క్‌లను మళ్లీ సెట్ చేసింది. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ 'మెగాటాస్కర్స్ కోసం పూర్తిగా లోడ్ చేయబడింది'. ఇది ఈ స్టోర్, అమెజాన్ లో రేపటి నుంచి అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఐక్యూ జెడ్9ఎస్ 5జీ, 8జీబీ+128జీబీ కోసం రూ. 19,999 (సమర్థవంతమైన ధర - రూ. 17,999) ధరబీ 8జీబీ+256జీబీకి రూ. 21,999 (సమర్థవంతమైన ధర రూ. 19,999), 12జీబీ+256జీబీకి రూ. 23,999 (సమర్థవంతమైన ధర రూ. 21,999), ఆగస్ట్ 29న మొదలుకొని టైటానియం × 2 పీఎం రెండు రంగులలో ఆకుపచ్చ రంగు వేరియంట్లు, ఆకర్షణీయంగా 12 పీఎంకి అందుబాటులో ఉంటుంది.

## కొత్త ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించిన తస్వా

గార, ఆగస్టు 28, ప్రభాత వార్త :

ఆధునిక భారతీయ పురుషుల కోసం వెడ్డింగ్ అకేషన్ వేర్ బ్రాండ్ అయిన తస్వాను ప్రారంభించిన ఏబిఎఫ్‌ఆర్‌ఎల్, సుప్రసిద్ధ కౌటూరియర్ తరుణ్ తహిలియానితో భాగస్వామ్యం చేసుకుని హైదరాబాద్ నగరంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రాంతాలలో ఒకటైన హిమాయత్‌నగర్ నడిబొడ్డున తమ అద్భుతమైన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌కు తలుపులు తెరిచింది. దాదాపు 4,823 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ పురుషుల ఫ్యాషన్‌కు అంతిమ గమ్యస్థానంగా మారనుంది. దీని యొక్క ప్రైమ్ లొకేషన్ అద్భుతమైన డిజైన్‌తో, పండుగ, వివాహ సీజన్‌లో మీ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి తస్వా ఇక్కడ సిద్ధంగా ఉంది.

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి



ఇచ్ఛాపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

అమెరికాలో ఎంఎస్ చదువుతున్న తెలుగు విద్యార్థి బీచ్‌లో మృతి చెందినట్లు కుటుంబీకులకు సమాచారం అందింది. వివరాల్లోకి వెళితే ఇచ్ఛా పురం మండలం మండపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తోన్న పెదిని కవిరాజు రెడ్డి కుమారుడు పెదిని రూపేష్‌రెడ్డి (25) అమెరికాలోని డెలావర్‌లో ఉంటున్నాడు. హారీష్ బర్గ్ యూని వర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ (సాఫ్ట్‌వేర్) చదువుతున్నాడు. పది నెలల క్రితమే అక్కడికి వెళ్లాడు. బుధవారం సాయంత్రం సరదాగా స్నేహితులతో కలిసి జార్జ్ లేక్‌కి బోటు షికారు కోసం వెళ్లాడు. మొత్తం ఆరుగురు స్నేహితులు అందరూ భారతీయులే కాగా ఆంధ్రా తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. అత్యంత ప్రమాదకరమైన ఈ సరస్సులో బోటింగ్ చేస్తూ సరస్సు మధ్యలో రాయిపై ఫోటోలు దిగేందుకు వెళ్లారు. ఫోటోలు తీస్తుండగా రూపేష్‌రెడ్డితో పాటు తెలంగాణకు చెందిన రాజీవ్ అనే మరో స్నేహితుడు సరస్సులో జారిపడ్డాడు. వీరిలో రాజీవ్‌కు ఈత రావడంతో మిగిలిన స్నేహితులు రక్షించగలి గారు. రూపేష్ ఈత రాక సరస్సులో మునిగిపోవడంతో కొద్దిసేపటికి మృతి చెందాడు అమెరికా పోలీసుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అమెరికా రెస్క్యూటీం గాలించి మృతదేహాన్ని గుర్తించారు. రూపేష్ మేనమామ కాతిల హేమసుందర్‌రెడ్డి అక్కడికి సమీపంలోని న్యూజెర్సిలో ఉద్యోగం చేస్తున్నారు. ఒడిశా మాతుబందనకు చెందిన కవిరాజురెడ్డి స్థానిక పంజావీధిలో నివాసం ఉంటున్నారు. మృతుడు తల్లి పెదిని దనవతి గాయనిగా సుపరిచితురాలు. రూపేష్ చెల్లి రూపిక కూడా కిజికిస్తాన్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో డాక్టర్ వృత్తి కొనసాగిస్తున్నారు. ఏకైక కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరు విలపిస్తుండడంతో వీరిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. మృతదేహం ఇచ్ఛాపురం చేరుకునేందుకు రెండు రోజుల సమయం పడుతుందని చెప్పారు.

## విద్యార్థి దశలో కంటి పరీక్షలు తప్పనిసరి

### నౌపడ వైద్యాధికారిణి పరిమళ



సంతబొమ్మాళి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

జాతీయ అంధత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఓ.పరిమళ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏడాదికోసారి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్న విద్యార్థులలో మెరుగైన చూపునకు అవసర మైన కంటి అద్దాలు సూచించినట్లయితే తప్పనిసరిగా ప్రతినిత్యం ధరించాలన్నారు. పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దృష్టి లోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి సరిచేయడం వల్ల శాశ్వత అంధత్వానికి గురి కాకుండా కంటి చూపును కాపాడుకోవచ్చని, మెరుగైన కంటి చూపు కొరకు సరైన వెలుతురు, గాలిలో చదువుకుంటూ సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్‌కెదాస్ 320 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 44 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఉచిత కళ్లాద్దాల కొరకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం.భానుప్రకాష్, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.గోవిందరావు ఆరోగ్యపర్యవేక్షకులు ఆర్.సూర్యకళ, ఆరోగ్య కార్యకర్తలు కె.వెంకటరావు, ఎం.లక్ష్మీ కాంతం, ఆశా కార్యకర్తలు డి.ధనలక్ష్మి, ఎన్.లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోండ్రు



సంతకవిటి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సంతకవిటి మండలం మండవకురిటి పంచాయతీలో రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ బుధవారం నూతన గ్రామ సచివాలయంను ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా గ్రంథాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో 50వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయ న్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటున్న ప్రస్తుత తరుణంలో నిరుపేదలకు అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు చైర్మన్ కొల్లా అప్పలనాయుడు, మండల అధ్యక్షుడు గట్టి భాను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఉన్న జిల్లాలో

## హత్యల సంస్కృతిని ప్రోత్సహించడం సరికాదు

- ప్రతిపక్షపార్టీ క్రియాశీలక సభ్యులకు వేధించడమే కూటమి అజెండా
- ఇటువంటి విష బీజాలను ఆదిలోనే తిప్పికొట్టాలి
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపు



ఆముదాలవలస, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ప్రశాంతంగా ఉండే శ్రీకాకుళం జిల్లాలో హత్యల సంస్కృతిని ప్రోత్సహించడం ఏ ఒక్కరికి మంచిది కాదని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఇటీవల ఎచ్చెర్ల నియోజకవర్గం అదే మండలం ఫరిదుపేట గ్రామానికి చెందిన వైసీపీ క్రియాశీలక కార్యకర్త కూన ప్రసాద్ హత్యకు గురైన విషయం విధితమే. బుధవారం ప్రసాద్ కుటుంబ సభ్యులను తమ్మినేని పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హత్య రాజకీయాలు రాజ్యమేలుతున్నాయన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని ప్రతిపక్షం గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రశాంతమైన శ్రీకాకుళం జిల్లాలో ఇటువంటి భయానక సంఘటనలను మునుపెన్నడు చూడలేదన్నారు. ఘటన జరిగి రోజులు గడుస్తున్నా నిందితులను పట్టుకోక పోవడం ఘోరమన్నారు. హత్యకు ప్రధాన కారణమైన నిందితులను వీలున్నంత వేగంగా పట్టుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టం ముందు దోషులను నిలబెట్టాలని తమ్మినేని కోరారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ అన్ని విషయాల్లోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు పార్టీ నాయకులు అనకాపల్లి రామకృష్ణ, సత్తారు గోపి మొదలవలస సతీష్, మొదలవలస కృష్ణ,సీపాన దిలీప్, మొదలవలస ఫాల్గుణరావు, పొట్నూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం చేసిన పోలీసులు



రాజాం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

రాజాంర రూరల్ స్టేషన్ పరిధిలో గల రేగిడి, సంతకవిటి, వంగర మండలాల్లో భారీ ఎత్తున అక్ర మంగా పట్టుబడిన మద్యం సీసాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.వి.జి.రాజు మాట్లాడుతూ మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 50 బీరు సీసాలు, 30 లీటర్ల నాటుసారా, 5లక్షల రూపాయల విలువ చేసే మద్యం సీసాలను ధ్వంసం చేశారు. రేగిడి ఆముదాలవలస స్టేషన్‌పరిధిలో 49 కేసుల్లో పట్టుబడ్డ 900 మద్యం సీసాలు, వంగర స్టేషన్ పరిధిలో 29 కేసుల్లో పట్టుబడ్డ 700 మద్యం సీసాలు, అలాగే సంతకవిటి పోలీస్‌స్టేషన్‌పరిధిలో 52 కేసుల్లో పట్టుబడిన 734 మద్యం సీసాలను ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం కావాలి




కోటబొమ్మాళి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రతి విద్యార్థి భాగ స్వాములు కావాలని వంశధార విద్యాసంస్థల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు పిలుపు నిచ్చారు. బుధవారం కోటబొమ్మాళి వంశధార డిగ్రీ కళాశాల విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కోసం కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ అంటే మరణం, డ్రగ్స్ ఆర్ లైక్ నైవ్స్, ఇట్ కిల్స్ యువర్ ఎంటైర్ లైవ్స్ అని నినదించారు. ఈ సందర్భంగా అనిరుద్రుడు మాట్లాడుతూ నేతి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకుండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములు అవుదామంటూ ఆయన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల నుంచి రహదారిలో విద్యార్థులు పలు పోస్టర్లుతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వరరావు, ఏఓ కొర్రాయి శ్రీనివాసరావు, అధ్యాపకులు కోట సింహాచలం, వెంకటరమణ, నగేష్, ఆనందరావు, ధరణి, ధనలక్ష్మి, పీడీ ఈశ్వరరావు, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ధృవపత్రాలతో రుజువు చేసుకుంటే పింఛన్లు కొనసాగిస్తాం

### - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్



కోటబొమ్మాళి, ఆగస్టు 28 ప్రభాతవార్త :

మండలం దంత గ్రామంలో 72 మంది వికలాంగులు పింఛను పొందుతున్నట్లు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలకు సంబంధించిన ప్రజావేదికలో సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ జిల్లా సదరన్ వైద్య బృందంతో బుధవారం దంత గ్రామానికి వెళ్లి సచివాలయంలో పరిశీలన చేయగా 320 పింఛనులకు గాను, 72 వికలాంగ పింఛన్లు ఉన్నట్లు సంబంధిత జాబితాలో ఉందన్నారు. అయితే బుధ వారం నిర్వహించిన దర్యాప్తులో కేవలం 22 మంది లబ్ధిదారులు మాత్రమే హాజరు కాగా మిగిలిన వారు హాజరు కాలేదు. హాజరు కానివారు జిల్లా మెడికల్ బోర్డుకు లబ్ధిదారుల వద్ద ఉన్న మెడికల్ సర్టిఫికేట్లుతో హాజరు కావాలని లేదంటే ఆయా పింఛన్లు రద్దు చేస్తామని పీడీ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. దర్యాప్తులో కేవలం 12 మంది అర్హత కలిగిన వికలాంగులు ఉన్నారని తెలుస్తోందన్నారు. ఉన్న 60 పింఛన్లు తప్పుడు ధృవపత్రాలతో కూడినదిగా తెలుస్తోందని అందులో 9 పింఛన్లు మత్స్యకార పింఛన్లుగా నమోదు కాబడ్డాయని అన్నారు. అసలు ఆ గ్రామంలో మత్స్యకారులే లేనట్లు గ్రామస్తులు తెలిపారన్నారు. మొత్తం మీద సంబంధిత ధృవపత్రాలతో తమ వద్ద రుజువు చేసుకుంటే ఆయా పింఛన్లును కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిసిహెచ్ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ డిజేబుల్ వెల్ఫేర్ కవిత, స్థానిక ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో స్వల్పంగా కంపించిన భూమి

ఇచ్ఛాపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురంలో భూమి స్వల్పంగా కంపించింది. బుధవారం వేకువజామున 3.42 సెకన్ల సమయంలో రెండు సెకన్ల పాటు 4.2 సెకన్ల సమయంలో ఒక సెకను పాటు భూమి కంపించింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రత్తకన్న, గొల్లవీధి, తోటూరు, లాలాపేట, తదితర ప్రాంతాల్లో భూమి కంపించినట్లు గుర్తించామని స్థానికులు చెబుతున్నారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రెండేళ్ల క్రితం ఇలాగే వరుసగా వారం రోజుల పాటు ఒకే సమయంలో భూమి కంపించడం సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురౌతున్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి



కొత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తూరులో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న అధ్యక్షతన విద్యుత్ అమరవీరుల సంస్కరణ సభ జరిగింది. బషీర్‌బాగ్ కాల్పుల్లో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల స్వామి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లుకు మీటర్లు పెట్టాలని గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. అదానీ మరియు షిరిడీసాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టిందన్నారు. దేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లును వ్యతిరేకించిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తుందన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వాదేశాలకు లొంగిపోయిందని ఎద్దేవా చేశారు. గతంలో వ్యతిరేకించిన మీటర్లనే కొనసాగించడం వాగ్దాన భంగమే అవుతుందన్నారు. నివాస గృహాలకు స్మార్ట్, ఆదాని, షిర్డీసాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, బిగించిన మీటర్లును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిమ్మక కృష్ణ, పవన్, రామారావు, జనార్ధనరావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత పశు గణన విజయవంతంగా నిర్వహించాలి



పాతపట్నం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

సెప్టెంబర్ 1వ తేదీ నుంచి జరగనున్న 21వ అఖిల భారత పశు గణన విజయవంతంగా నిర్వహించాలని పాత పట్నం మండల ఎంపీడీఓ జయంతి ప్రసాద్ పశు సంవర్ధక ఎన్యుమరేటర్లను కోరారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అక్టోబర్, డిసెంబర్ 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేసి పశుగణన విజయవంతంగా ముగించాలని కోరారు. ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యుమరేటర్ ప్రతి ఒక్క ఇంటిని ఖచ్చితంగా కవర్ చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పశు గణన యాప్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని చెప్పారు. పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట, హిరమండలం మండలాలకు సంబంధించిన ఎన్యుమరేటర్లుకు శిక్షణను కొరస వాడ పశువైద్యాధికారి డాక్టర్ పి.అనిల్ ఇచ్చారు. శిక్షణకు ముందు సూపర్‌వైజర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ బి.శ్రీవాణి, మౌనిక, రాజశేఖర్ మరియు నాలుగు మండలాలకు సంబంధించిన ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం టౌన్ ఎస్ఐగా చిన్నంనాయుడు



ఇచ్ఛాపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురం టౌన్ ఎస్సైగా ఈర్ల చిన్నంనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన పార్వతీపురం మన్యం జిల్లా చిన్న మేరంగిలో ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. 2013 గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు సంబరాల సమయంలో రూరల్ ఎస్సైగా ఇక్కడ పని చేశారు. ఇక్కడ పని చేసిన ఎస్సై వెన్ను సత్యనారాయణ పొందూరునకు బదిలీపై వెళ్లారు. ఎస్సైని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్, 17వ వార్డు తెలుగుదేశం ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్‌లు కలిసి అభినందించారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి



రణస్థలం, ఆగస్టు 28, ప్రభాతవార్త :

ఇమండలం పైడిబీమవరం గ్రామంలో ఉన్న మృతుడి గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన, ఇందులో మృతుడు సక్లిన్ ముస్తాక్ (26) కులాల వారీగా ముస్లిం, గర్ కమలాపూర్ గ్రామం, పుర్బానామిడ్నాపూర్ జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం. ఆరు నెలల నుంచి పైడిబీమవరం గ్రామంలోని ఆరోయాక్టివ్ ఫార్మా కంపెనీలో శ్రీ వెంక టేశ్వర ఇంజినీరింగ్ సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ఎస్‌కే మహియుద్దీన్ ఆధ్వర్యంలో అమిత్ కుమార్ జానా ఆధ్వర్యంలో రణస్థలం మండలం పైడిబీమవరం గ్రామంలోని ఆరోయాక్టివ్ ఫార్మా కంపెనీలో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. మృతుడికి వివాహమై ఒక కుమార్తె ఉంది. మృతులు, మరో ఆరుగురు పైడిబీమవరం గ్రామంలో ఒకే గదిలో నివసిస్తున్నారు. మృతుడు విధులకు సక్రమంగా వెళ్లకపోవడంతో వారంలో రెండు, మూడు రోజులు గైర్హాజరయ్యాడు. ఈరోజు అనగా 28-08-2024న, ఆరుగురు సభ్యులతో కూడిన అతని రూమ్‌మేట్‌లు వారి విధులకు వెళ్లారు. మరణించిన వ్యక్తి తన విధులకు హాజరు కాలేదు. మృతుడు తన సూపర్‌వైజర్‌కు ఫోన్ చేసి, ఈరోజు తన ప్రేమికుడి వివాహం తన గ్రామంలో మరొకరితో జరిగిందని చెప్పాడు. దానిపై అతని సూపర్‌వైజర్ నీకు పెళ్లయిందని చెప్పాడు.సుమారు 11:30 గంటలకు మరణించిన గది పక్కన నివాసం ఉంటున్న సుబోయిజిత్ మైథి మరణించిన గదిని చూడగా, ఒక తలుపు "గెడ"తో మూసివేయబడి, మరొక తలుపు తెరిచినట్లు గుర్తించబడింది, అదే చూసి మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బెడ్ షీట్‌తో సీలింగ్ ఫ్యాన్ హుక్‌కి వేలాడదీయడం ద్వారాతో బకెట్ ఉపయోగిస్తారు.ప్రేమ విఫలం కావడం వల్లే మృతి చెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. జెఆర్ పురం ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

29-8pg10exHMNWJQE.qxd:29-8pg10exHMNWJQE.qxd 1/1/02 5:51 AM Page 1



ఆట



# ఫస్ట్ రౌండ్‌లోనే నిష్క్రమించిన సుమిత్

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నంబర్ వన్ సుమిత్ నాల్ పురుషుల సింగిల్స్‌లో తొలి రౌండ్‌ను దాట లేకోయాడు. ప్రపంచ 40వ ర్యాంకర్ నెదర్లాండ్స్‌కు చెందిన టాలన్ గ్రీక్‌స్పూర్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 73 ర్యాంకర్ సుమిత్ 1-6, 3-6, 6-7 (6/8)తో ఓడిపోయాడు.

2 గంటల 20 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ రెండు ఏఎస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన సర్వీస్‌ను ఆరుసార్లు కోల్పోయిన సుమిత్ ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశాడు.

తొలి రౌండ్‌లో ఓడిన సుమిత్‌కు 1,00,000 డాలర్లు (భారత్ కరెన్సీలో 83.90 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. యూఎస్ ఓపెన్‌లో ఆడటం ద్వారా సుమిత్ తన కెరీర్‌లో ఒకే ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో పాల్గొన్నట్లయింది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌లో ఓడిపోయిన సుమిత్ ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

# ఆటగాళ్లపై కనక వర్షం

## భారీ కొనుగోళ్లకు ఫ్రాంచైజీలు రెడీ

## ఐపిఎల్-2025 మెగా వేలానికి కసరత్తు

## అత్యంత ఖరీదైన ఆటగాడిగా మిచెల్ స్టార్క్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఇక ఆటగాళ్ల రిటైన్, కొనుగోళ్ల వంటి అంశాలపై ఫ్రాంఛైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ కారణంగా ఆటగాళ్లకు భారీ వేలం జరగబోతోంది. కొంత మంది పేరెన్నికగన్న ఆటగాళ్లపై పెద్ద ఎత్తున డబ్బుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. గతంలో కంటే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఈ సారి గట్టి పోటీ నెలకొని ఎక్కువ బిడ్లు వచ్చే అవకాశం ఉందని అంచనా. దీంతో ఆటగాళ్లకు గతంలో కంటే భారీ స్థాయిలో కొనుగోళ్లు జరగనున్నాయనే ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకూ అత్యధిక ధరలకు అమ్ముడైన ఆటగాళ్లను చూస్తే ఐపీఎల్ రికార్డులోనే అత్యంత ఖరీదైనదిగా 2024 ఐపీఎల్ సీజను నమోదైంది. ఈ అత్యంత ఖరీదైన వేలంతో గత రికార్డులు అన్నీ బద్దలయ్యాయి. ఆస్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా రికార్డుల కెక్కాడు. ఆ వేలంలో 24.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి స్టార్క్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ తమ జట్టులో చేర్చుకుంది. ఇక ఇదే సీజనులో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్‌పై సైతం డబ్బుల వర్షం కురిసింది ఈ ఆటగాడిని కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంచైజీలు పోటీ పడ్డాయి. కానీ చివర్లో సన్ రైజర్స్ హైదరాబాద్ 20.5 కోట్ల రూపాయలు పెట్టి పాట్ కమిన్స్‌ను వేలంలో కొనుగోలు చేసింది. గత ఐపీఎల్ సీజన్‌లో కమిన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అలాగే ఐపీఎల్-2023 సీజనుకు సంబంధించి జరిగిన వేలంలో కూడా భారీగా ఆటగాళ్ల కొనుగోలు జరిగింది. ఆ ఏడాది



అత్యంత ఖరీదైన వేలం ఇంగ్లండ్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్‌పై జరిగింది. ఈ ఆల్ రౌండర్‌ను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ 18.5 కోట్ల రూపాయలకు పాడుకుని తమ జట్టులోకి తీసుకుంది. ఐపీఎల్-2024లో దావన్ గాయపడిన తర్వాత, సామ్ కుర్రాన్ పంజాబ్ కింగ్స్‌కు కెప్టెగా కూడా కనిపించాడు. ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఐపీఎల్-2023 ఒసం రెండవ అత్యంత ఖరీదైన బిడ్‌ను కలిగి ఉన్నాడు అతడిని 17.5 కోట్ల రూపాయలకు కామెరాన్‌ను ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో గ్రీన్ కోసం ప్రత్యేకంగా ఏమీ లేదు. ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన జట్టులోకి కామెరాన్‌ను చేర్చుకుంది. ఐపీఎల్-2024లో గ్రీన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం ఆడాడు. కాగా 2023 సంవత్సరంలో ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ బైన్ స్టోక్స్‌పై చాలా ఖరీదైన బిడ్ జరిగింది. చెన్నై సూపర్ కింగ్స్ 2023 ఐపీఎల్ మెగా వేలంలో బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అయితే స్టోక్స్ గాయం కారణంగా ఐపీఎల్-2024లో ఆడలేకపోయాడు. ఈ సారి చెన్నై సూపర్ కింగ్స్ అతడిని విడుదల చేసే అవకాశం ఉంది.

# అంతర్జాతీయ చెస్ టోర్నమెంటు: భారత్ ఖాతలో ఏడో డ్రా



**ఢిల్లీ:** సింక్ ఫీల్డ్ కప్ అంతర్జాతీయ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో ఏడో డ్రా నమోదైంది. సెయింట్ లూయిస్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద వరుసగా ఏడో డ్రా నమోదు చేశారు. టాప్ సీడ్, నప్రపంచ మూడో ర్యాంకర్, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో జరిగిన గేమ్‌ను గుకేశ్ 60 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. అలాగే రష్యాకు చెందిన ఇయాన్ నిపోమ్‌నిషితో జరిగిన మరో గేమ్‌ను ప్రజ్ఞానంద 19 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా ఐదు పాయింట్లతో ఒంటరిగా అగ్రస్థానంలో ఉన్నాడు. నాలుగు పాయింట్లతో కరువానా రెండో స్థానంలో నిలిచాడు.

ఇక 3.5 పాయింట్లతో గుకేశ్, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి లాచెర్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్, అమెరికాకు చెందిన వెస్లీ సో, ప్రజ్ఞానంద మూడో స్థానంలో ఉన్నారు.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీకై భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టు ఇప్పుడు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. సెప్టెంబరు 8వ తేదీ నుండి 17వ తేఈ వరకూ చైనాలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ హాకీ జట్టును ఖరారు చేస్తు భారత్ హాకీ సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ టోర్నమెంట్ కోసం బుధవారం 18 మంది సభ్యులతో భారత్ జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌లో పలువురు యువ, కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పించగా, కీలక ప్లేయర్లు అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్దిక్ సింగ్‌కు విశ్రాంతినిచ్చారు.

పారిస్ ఒలింపిక్స్‌లో స్టార్ గోల్ కీపర్ గా వ్యవహరించిన శ్రేజేశ్ ఆటకు వీడ్కోలు పలకడంతో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాను గోల్ కీపర్లుగా తీసుకున్నారు. మొత్తం మీద పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన వారిలో 10 మందిని ఆసియా టోర్నీకి ఎంపిక చేశారు. భారత్‌లో క్రిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరా (గోల్ కీపర్స్), జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రతీ సింగ్ (కెప్టెన్), జుగ్‌రాజ్ సింగ్, సంజయ్, సుమిత్ (డిఫెండర్స్) రాజ్ కుమార్ పాల్, నీలకంఠ శర్మ, వివేక్ సాగ్ ప్రసాద్ (వైస్ కెప్టెన్). మహ్మద్ రహీల్ మౌసీన్ (మిడ్ ఫీల్డర్స్), అభిషేక్, సుఖ్‌జిత్ సింగ్, అరైజీత్ సింగ్ హుందాల్, ఉత్తమ్ సింగ్, గురోజత్ సింగ్ (ఫార్వర్డ్స్) ఉన్నారు. కాగా ఆతిథ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్ ఈ టోర్నీలో పోటీ పడనున్నాయి. సెప్టెంబరు 8వ తేదీన భారత్ తన తొలి మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది.

# టి 20 సిరీస్ విజేత విండీస్



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ విజేతగా వెస్టిండీస్ నిలిచింది. దక్షిణాఫ్రికాను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. నామమాత్రపు మూడో టీ20లో వెస్టిండీస్ డక్‌వర్త్ లూయిస్ పద్దతిన 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదుకావడంతో మ్యాచ్‌ను అక్కడితో నిలపివేశారు. అనంతరం వర్షం తగ్గుముఖం పట్టాక డక్‌వర్త్ లూయిస్ పద్దతిన విండీస్ లక్ష్యాన్ని 13 ఓవర్లలో 116 పరుగులుగా నిర్ధారించారు. దీంతో 116 పరుగుల లక్ష్యాన్ని విండీస్ కేవలం 9.2 ఓవర్లలో 2 వికెట్లను మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా రికెట్లన్ 27 పరుగులు, మార్క్రమ్ 20పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 40 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దీంతో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెపర్డ్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, 2 వికెట్లు తీసి రాణించాడు. అకీల్ హోసేన్, మాథ్యూ ఫోర్డ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ దుబారాగా బంతులు వృదా చేశాడు. హెండ్రిక్స్ 20 బంతులు ఎదుర్కొని కేవలం 9 పరుగులు మాత్రమే చేశాడు. ఆఖర్లో స్టబ్స్ వేగంగా పరుగులు చేడంతో దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్కును దాటగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ తన కోటా రెండు ఓవర్లలో ఓ మెయిడిన్ వేశాడు. కాగా 109 పరుగుల ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ నికోలస్ పూరన్ 13 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అలాగే షాయ్ హోప్ 24 బంతుల్లో 42 పరుగులు, ఒక ఫోరు, 4సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగిపోయాడు. మరోబ్యాటర్ షిమ్రోన్ హైట్‌మైర్ 17 బంతుల్లో 31 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో విండీస్ సునాయాసంగా విజయతీరాలకు చేరింది.

## లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా జహీర్ ఖాన్



**ఢిల్లీ:** భారత్ మాజీ ఫాస్ట్ బౌలర్ జహీర్ ఖాన్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) అడుగు పెట్టాడు. అతడిని మెంటార్‌గా లక్నోసూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ నియమించుకుంది. ఈ మేరకు లక్నో సూపర్ జెయింట్స్ బుధవారం అధికారికంగా వెల్లడించింది. 2025 ఐపీఎల్ సీజన్ నుండి జహీర్ ఖాన్ ఈకొత్త బాధ్యతలు స్వీకరించనున్నాడు ఎంతో అనుభవం ఉన్న జహీర్ రాక జట్టులో కొత్త ఉత్సాహానికి ఇస్తుందని ఆ ఫ్రాంచైజీ ధీమా వ్యక్తం చేస్తోంది. భారత్ క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా పేరు సంపాదించిన జహీర్‌కు ఐపీఎల్‌లో ఆడిన అనుభవం ఉంది. ముంబాయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజెర్స్ బెంగుళూరు, ఢిల్లీ డేర్ డేవిల్స్ తరపున ఆడాడే. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టిన ట్రాక్ రికార్డు ఉంది. 2017లో అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి వైదొలగిన జహీర్ ఖాన్ 2018 నుండి 2022 వరకూ ముంబాయి ఇండియన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశాడు.

# పదోరోజూ స్వల్పలాభాలతోనే సరి!

## సెన్సెక్స్, నిఫ్టీలకు పరిమిత లాభాలే..




**ముంబయి,ఆగస్టు 28:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 25,050 స్థాయివద్దట్రేడింగ్‌నిలిపివేసింది. ఐటి ఫార్మా రంగ షేర్లు ముందుకు వెళితే మీడియా, పిఎస్‌యుబ్యాంక్, ఎఫ్‌ఎంసిజి స్టాక్స్ క్షీణించాయి. ముగింపు డేటా ప్రకారం చూస్తే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్73.80 పాయింట్లు పెరిగి 81,785.56వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 34.60 పాయింట్లుపెరిగి 25,052.35 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్టానికి ఇంట్రాడే ట్రేడింగ్‌లో నమోదయింది. 25,129.60 పాయింట్లకు చేరింది. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.04 శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 0.12శాతం పెరిగాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు ఆల్‌టైమ్ గరిష్టం నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇక ట్రేడింగ్‌పరంగా బిఎస్‌ఇలో 1825 కంపెనీలషేర్లు పెరిగాయి. 2138 షేర్ల క్షీణిస్తే 93 షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. కొత్త లిస్టింగ్‌లపరంగాచూసేనత ఓరియంట్ టెక్నాలజీస్ 304.45వద్ద ముగిసింది. ఇక ఐపిఒలపరంగా ఇకోస్ ఇండియా సంస్థకు రెట్టింపు బిడ్లు దాఖలయ్యాయి. 1,26 లక్షలకుగాను 2,94,04,716 బిడ్లు దాఖలయ్యాయి. ప్రీమియర్ ఎనర్జీస్‌కు కూడా 4,46,40,825 షేర్లకుగాను 29,589,22,662 బిడ్లు వచ్చాయి. బిడ్లు ఆశాజనకంగా దాఖలు కావడంతోకంపెనీకి భవిష్యత్తు ఉందని ట్రేడర్ల అంచనా. ఇక నిఫ్టీలో ఐటి సూచీ 1.64శాతం, ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ 6.51శాతం, ఎల్అండ్ టి టెక్నాజీ 3.45ఇప్రో 3.32 కాఫరజ్ట్ 2.73, ఎంఫసిస్ 1.92,ఇన్ఫోసిస్ 1.91శాతం, పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 1.65శాతం, హెచ్‌సిఎల్ టెక్ 0.37శాతం, టిసిఎస్ 0.09శాతం, టెక్‌మహీంద్రలు 0.08శాతంపెరిగాయి. గ్లోబల్ మార్కెట్లపరంగాచూస్తేయూరోపియన్ మార్కెట్లు ఆశాజనకంగా పరుగులుతీసాయి. ఆసియా మార్కెట్లలో మాత్రం మిశ్రమ ఫలితాలే కనిపించాయి. ఆస్ట్రేలియా వినియోగరంగ ధరలసూచీ 3.5శాతంపెరిగింది. ఇక వాల్‌స్ట్రీట్ మేజర్ సూచీలు సరికొత్త గరిష్టాలను నమోదుచేసాయి.నాస్‌డాక్ కాంపోజిట్ సూచీ కొంతమేర తగ్గింది. ఎన్‌విడియాస్ లాభాలప్రకటనతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అంతేకాకుండా ఫెడ్ రిజర్వు తక్కువ వడ్డీరేట్లుప్రకటిస్తుందన్న అంచనాలున్నాయి. టెక్నాలజీ స్టాక్స్‌నుంచి ఆర్థికంగా ప్రభావితంచేసే రంగాలవైపు ఇన్వెస్టర్లు చూపు మళ్లించారు. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.02శాతం, ఎస్‌అండ్‌పి 500 సూచీ 0.16శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.17శాతంచొప్పున పెరిగాయి.

# 190 బిలియన్ డాలర్లకు భారత్ ఫిన్‌టెక్స్ రాబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్‌లోని ఫిన్‌టెక్ కంపెనీల రాబడులు 2030 నాటికి 190 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని, మొత్తంగా అన్ని బ్యాంకింగ్ లావాదేవీల రాబడులు 20శాతం వరకూ పెరుగుతాయని అంచనాలున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్ నిర్వహించిన అధ్యయన నివేదికలో ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత్ మూడో ర్యాంకులో నిలిచింది. ఫిన్‌టెక్స్, ఫిన్‌టెక్ యూనికార్న్ కంపెనీలపరంగా కూడా భారత్ వృద్ధిలో ఉంది. భారతీయ ఫిన్‌టెక్ కంపెనీలు 50శాతం రాబడుల్లో వృద్ధిరేటుతో ఉన్నాయని తెలిపింది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా 1.0 ఆధార్,యుపిఐ వంటివి ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌కు భారత్‌లో నాందిపలికాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే గ్లోబల్ ఫిన్‌టెక్ రంగం 1.5 లక్షలకోట్లకు రానున్న ఐదేళ్లలో నమోదుచేస్తుందని ఆసియా పసిఫిక్, ఉత్తర అమెరికా ప్రాంతాల్లో మంచి వృద్ధితో ఉంటాయని తేలింది. మూడురెట్లు రాబడులు పెంచుకోగలవని కూడా బోస్టన్‌గ్రూప్ అంచనావేసింది. ఇపుడు భారత ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా విస్తరించే లక్ష్యంతో ఉన్నట్లు బోస్టన్‌గ్రూప్ చెపుతోంది. 25శాతం భారత్ ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లనుంచి తమ రాబడుల్లో 25శాతం ఆర్జిస్తున్నాయి.

## పసిడి మార్కెట్‌కు అజ ఏకాదశి డిమాండ్

### పదిగ్రాముల బంగారం 73,250

### కిలో వెండి రూ.85,000

**బెంగళూరు, ఆగస్టు 28:** పసిడిధరలు ఈ నెలలోనే అత్యంత గరిష్టస్థాయిని నమోదు చేసాయి. 22కేరట్లు, 24 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ధరలు అజ ఏకాదశి సందర్భంగా గణనీయంగాపెరిగాయి. 24 క్యారెట్ల బంగారం బెంగళూరులో 100 గ్రాములకు 2200 పెరిగి 7,32, 500గా చేరింది. పదిగ్రాములకు 220 పెరిగింది. ఎనిమిది గ్రాములకు 176 పెరిగి 58,600వద్ద ముగిసింది. ఒక గ్రాముపరిగణనలోనికి తీసుకుంటే ఏకంగా 22 రూపాయలు పెరిగింది. ఇక 22 కేరట్ల బంగారం వందగ్రాములకు 2100 పెరిగి 6,71,500గా నిలిచింది. పదిగ్రాములు 210 పెరిగి 67,150వద్ద ముగిసింది. ఎనిమిది గ్రాములకు 168 రూపాయలు పెరిగి 53,720గా నడిచింది. ఇపుడు ఒకగ్రాము బంగారం 21 రూపాయలుపెరిగి 6715గా నడిచిందని బులియన్‌ట్రేడర్లు చెపుతున్నారు. 18 క్యారెట్ల బంగారంపరిధిలో వందగ్రాములకు 1700 పెరిగి 5.49,400గా ఉంది. పదిగ్రాములు 170 రూపాయలుపెరిగి 54,940 కాగా ఎనిమిది గ్రాములు 136 పెరిగి 43,952గా ఉంది. ఒకగ్రాము బంగారం అయితే 17 రూపాయలుపెరిగి 5494గా నడిచింది. అలాగే కిలోకు వెయ్యిరూపాయలుపెరిగి 85 వేలుగా నమోదయింది. అజ ఏకాదశి సందర్భంగానే ఈ కొనుగోళ్లకు డిమాండ్ ఏర్పడింది.




## అపోలో మైక్రో షేర్లు 1.86% జూమ్

**ముంబయి, ఆగస్టు 28:** ఏరోస్పేస్ డిఫెన్స్ రంగంలో కొనసాగుతున్న స్మాల్‌క్యాప్ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ షేర్లు 1.86రెట్లుపెరిగాయి. ఒక్కో షేరు 106.90 రూపాయలుచొప్పున ట్రేడ్ అయింది. కంపెనీకి భారత్ డైనమిక్స్‌నుంచి కొత్త ఆర్డరు లభించడమే ఇందుక ఉకారణం. ఆర్డర్ విలువ 10.90కోట్లుగా ఉంది. అపోలో మైక్రోసిస్టమ్స్ షేర్లు గతనెలలో 11.60శాతం క్షీణించాయి. గడచిన రెండేళ్లలో కూడా 661శాతం లాభాల్లోనే ముగిసాయి. కంపెనీ మార్కెట్ విలువలు 3276.37 కోట్లుగా ఉంది. డిఆర్‌డిఒ సౌజన్యంతో కొత్త టెక్నాలజీని వృద్ధిచేసామని,ఇందుకోసం బిడిఎల్‌నుంచే కొత్త ఆర్డరు వచ్చిందని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఇప్పటివరకూ తేలికపాటి టార్పెడోలకోసం కొత్త టెక్నాలజీని భారత్ డైనమిక్స్ సాయంతో అమలుచేసినట్లు తెలిపింది. 1985లో స్థాపించిన కంపెనీ డిజైన్ అభివృద్ధి, అసెంబ్లింగ్ రంగాల్లో మంచి అనుభవాన్ని సాధించింది. కస్టమ్స్ బిల్ట్ ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్‌లో చురుగ్గా పనిచేస్తోంది. ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ స్పేస్ రంగాలు ప్రైమరీ కస్టమర్లు కాగా రైల్వేలు, ఆటోమోటివ్, హోంల్యాండ్ సెక్యూరిటీ మార్కెట్లకు సేవలందిస్తోంది.

## రిలయన్స్ హాట్‌స్టార్ డీల్ ఒకే!

### రూ.70,350 కోట్ల డీల్‌ను ఖరారు చేసిన సిసిఐ

**న్యూఢిల్లీ,ఆగస్టు 28:** రిలయన్స్ ఇండస్ట్రీస్, డిస్నీ భారత మీడియా ఆస్తులు కొనుగోలుకు జరిగిన డీల్‌ను కాంపిటీషన్‌కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదించింది. మొత్తం 70,350 కోట్ల డీల్ పూర్తిచేసుకోవచ్చని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనితో దేశంలోని వినోదరంగంలో భారీ మార్పులు, సవరణలు వస్తాయన్న అంచనాలుపెరిగాయి. రిలయన్స్ 47వ వార్షిక సమావేశానికి ఒకరోజు ముందే ఈ డీల్ ఖరారుకావడం విశేషం. రిలయన్స్, వయాకామ్ 18 మీడియా, డిజిటల్ 18 మీడియా, స్టార్ ఇండియా, స్టార్ టెలివిజన్‌సంస్థల విలీనానికి స్పష్టత ఏర్పడుతుంది. ఈ భారీ విలీనంతో భారత్‌లోనే అతిపెద్ద డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుంది. ఈజాయింట్ వెంచర్ మొత్తం 70,350 కోట్లుగా ఉంది. అంటే 8.5 బిలియన్ డాలర్లు. రిలయన్స్ ఈ కంపెనీలో అదనంగా 11,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. దీనివల్ల కంపెనీ విస్తరణ అవకాశాలు కూడా పెరుగుతాయని చెపుతోంది. ఈ భారీ విలీనంతో ఇపుడు అంతర్జాతీయ సంస్థలయిన సోని, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ వంటి సంస్థలకు గట్టిపోటీ ఇస్తుందని నిపుణుల అంచనా. ఈ కొత్త కంపెనీకి నీతా అంబాని ఛైర్‌పర్సన్‌గా ఉంటారని, వాల్ట్‌డిస్నీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన ఉదయ్‌శంకర్ కొత్త వెంచర్‌లో వైస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని వినిపిస్తోంది. కొత్తకంపెనీలో పదిమంది సభ్యులుంటారు. రిలయన్స్ ఐదుగురు, డిస్నీ ముగ్గురు, ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు ఉంటారు. జాయింట్ వెంచర్‌ను రిలయన్స్ కంట్రోల్‌లోనే ఉంటుంది. 16.34శాతం రిలయన్స్, 46.82శాతం వయాకామ్18, 36.84శాతం డిస్నీ కంపెనీలకు వాటాలుంటాయి. కొత్తజాయింట్ వెంచర్‌లో సుమారు 120కిపైగా టివిఛానళ్లు, రెండు స్ట్రీమింగ్‌సర్వీసెస్ ఉంటాయి. అయితే సిసిఐ ప్రకటన రిల్ షేర్లపై పెద్దగా ప్రభావంచూపించలేదు. బుధవారం 2999వద్ద షేర్లుముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.